# పల్లె వెలుగు

తెలుగు
జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499
GST No:-37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 216 | శనివారం 02-08 -2025 | పేజీలు : 12 | వెల-3






కొత్తగా 1.09 లక్షల స్పౌజ్ పింఛన్లకు రూ.520 కోట్లు
త్వరలో కడప స్టీల్‌ప్లాంట్ పనులు చేపడతాం...2029 నాటికి ఉత్పత్తి ప్రారంభిస్తాం
ఘరానా మోసగాడు జగన్
మహిళను బూతులు తిడితే మందలించాల్సింది పోయి ఇంకా తిట్టమని ప్రోత్సహిస్తున్నాడు
చెడగొట్టడానికి, పడగొట్టడానికే వైసీపీ ఉంది
సొంత టీవీ, పత్రికలో తప్పుడు ప్రచారాలు
-జమ్మలమడుగు ప్రజావేదికలో ముఖ్యమంత్రి చంద్రబాబు
పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేసిన సీఎం
ప్రజావేదికకు ఆటోలో వెళ్లిన చంద్రబాబు










# మగ్గాలున్న చేనేతలకు
# ఉచిత విద్యుత్

**జమ్మలమడుగు, చీఫ్ బ్యూరో ఆగస్ట్ 1పల్లె వెలుగు**

చేనేతలకు చేయూతనిచ్చేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. మగ్గాలున్న చేనేతలకు ఉచిత విద్యుత్ పథకం అమలు నిర?యాన్ని వెల్లడించారు. శుక్రవారం కడప జిల్లా జమ్మలమడుగులో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో సీఎం ఈ ప్రకటన చేశారు. పవర్ లూమ్స్ ఉన్నవారికి 500 యూనిట్లు, హ్యాండ్ లూమ్ ఉన్నవారికి 200 యూనిట్ల మేర విద్యుత్‌ను ఉచితంగా అందిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఈనెల 7వ తేదీన అంతర్జాతీయ చేనేత దినోత్సవం రోజు నుంచి ఈ పథకం అమల్లోకి రానున్నట్లు తెలిపారు. ఈ సందరరేగా ముఖ్యమంత్రి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించడంతో పాటు పెట్టుబడుల కోసం ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను తన సింగపూర్ పర్యటన విశేషాలను చెప్పారు. ఇదే సమయంలో వైసీపీ విధానాలను ఎండగట్టారు. చంద్రబాబు మాట్లాడుతూ... “రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చేందుకు, రాష్ట్ర బ్రాండ్ పెంచేందుకు సింగపూర్ వెళ్లొచ్చాను. నేను ఎక్కడ ఉన్నా ఒకటో తేదీన పేదల సేవలో పాల్గొనేలా చూసుకుంటున్నాను. అవసరమైతే నా కార్యక్రమాలు వాయిదా వేసుకుంటాను. ప్రతినెలా ఒకటో తేదీన పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఏదో మొక్కుబడిగా కాకుండా ఒక బాధ్యతగా చేస్తున్నాం. రాష్ట్రంలో 64 లక్షల మందికి రూ.33 వేలకోట్లు వెచ్చిస్తున్నాం. దేశవ్యాప్తంగా పెన్షన్ల కోసం ఇంతపెద్ద మొత్తంలో ఖర్చు చేసేది ఏపీనే. మన రాష్ట్రం తర్వాత తెలంగాణ రూ. 8,170 కోట్లు, కేరళ రూ. 7,295 కోట్లు, హర్యానా రూ.7,194 కోట్లు, వెస్ట్ బెంగాల్, 5,460 కోట్లు, రాజస్థాన్, రూ.5,160 కోట్లు పింఛన్ల కోసం ఖర్చు చేస్తున్నారు. 1,08,499 మందికి కొత్తగా వితంతు పెన్షన్లు ఇచ్చేందుకు రూ.43.40 కోట్లు విడుదల చేశాం. రెండు నెలల పాటు పింఛన్లు తీసుకోకపోయినా మూడు నెలలో కలిపి ఒకేసారి ఇస్తున్నాం. ఆస్పత్రుల్లో ఉన్న 14,703 మందికి, వ ృద్ధాశ్రమాల్లో ఉన్న 20,587 మందికి, ఒక సచివాలయ పరిధి నుంచి మరో సచివాలయ పరిధికి వెళ్లిన 31,496 మందికి, హాస్టళ్లలో ఉంటున్న దివ్యాంగ విద్యార్థులకు 3,683 మందికి ఇస్తున్నాం.

-మిగతా2లో

## పర్యాటకంగా గండికోట అభివృద్ధికి మాస్టర్ ప్లాన్



**కడపజిల్లా/గండికోట,చీఫ్ బ్యూరో ఆగస్టు 1: పల్లె వెలుగు**

డిసెంబరు 26,27 తేదీల్లో గండికోట ఉత్సవాలు
సాస్కి పథకం కింద గండికోట పర్యాటక ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన సీఎం
రాష్ట్రవ్యాప్తంగా వేర్వేరు పర్యాటక ప్రాజెక్టులకు రూ.500 కోట్ల విలువైన ఒప్పందాలు
గండికోటలో ఏపీ టూరిజం ఇన్వెస్టర్స్ మీట్ కు హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు

2లో





## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చేరిన కాళేశ్వరం కమిషన్ నివేదిక

కాళేశ్వరం ప్రాజెక్టుపై న్యాయ విచారణ చేపట్టిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్
గురువారం నివేదికను నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శికి అందజేత
ఈరోజు ముఖ్యమంత్రికి అందజేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



## రైతు సంక్షేమమే టీడీపీ ఎజెండా



అన్నదాత బాగుంటేనే రాష్ట్రం సుభిక్షం: సీఎం
ప్రతి రైతు కళ్లలో ఆనందమే లక్ష్యం
ఇదే తెలుగుదేశం పార్టీ సిద్ధాంతం
నేడు ‘అన్నదాత సుఖీభవ’ నిధులు జమ
తొలి విడతగా రూ.7 వేలు ఇస్తున్నాం
ఇందులో కేంద్రం వాటా రూ.2 వేలు
46.85 లక్షల మంది రైతులకు లబ్ధి
వైసీపీ 7,500 ఇస్తే మనం 20 వేలిస్తున్నాం
చేస్తున్న మంచిని జనంలోకి తీసుకెళ్లండి
టెలికాన్ఫరెన్స్‌లో శ్రేణులకు బాబు పిలుపు

2లో

‘రైతు సంక్షేమం కోసం పనిచేసే పార్టీ టీడీపీ. మన జెండాలోనే నాగలి గుర్తు ఉంది. అన్నదాత బాగుంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది. ఇదే మన పార్టీ సిద్ధాంతం. ప్రతి రైతులో మన ప్రభుత్వం ఉందనే భరోసాను కలిగించాలి’ అని ముఖ్యమంత్రి చంద్రబాబు టీడీపీ నేతలకు దిశానిర్దేశం చేశారు. శుక్రవారం ఉండవల్లి నివాసం నుంచి ఆ పార్టీ ప్రజాప్రతినిధులు, నేతలతో ఆయన టెలికానారేన్స్ నిర్వహించారు. అన్నదాత సుఖీభవ, సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాలపై చర్చించారు. సింగపూర్ పర్యటన విశేషాలను నేతలకు వివరించారు. ఎన్నికల హామీలన్నీ ఒక్కొటొక్కటిగా

# మగ్గాలున్న చేనేతలకు ఉచిత విద్యుత్





ఇవి కాకుండా ఈ నెల నుంచి కొత్తగా 1.09 లక్షల మందికి స్పౌజ్ ఫించన్లు అందిస్తున్నాం. దీనికోసం రూ.520 కోట్లు ఖర్చు పెడుతున్నాం' అని సీఎం వివరించారు.

**చెడగొట్టడం తేలిక..నిలబెట్టడమే కష్టం** 'దేన్నైనా చెడగొట్టడం, పడగొట్టడం చాలా తేలిక...నిలబెట్టడమే చాలా కష్టం. విధ్వంసం చేయడం నిమిషం పని. గత ఐదేళ్లు అదే జరిగింది. కేంద్రం ప్రాయోజిత పథకాలు నిలిపేశారు. రూ.10 లక్షల కోట్ల అప్పులు చేశారు. మే నెలలో జరిగిన మహానాడు వేదికగా కడప స్టీల్ ప్లాంట్ పనులు మొదలు పెడతామని చెప్పాం. స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు జిందాల్ సంస్థ ముందుకొచ్చింది. రూ.4,500 కోట్లతో తొలి దశ, రూ.11,850 కోట్లతో రెండో దశ పనులు చేపడుతుంది. 2029 కల్లా ఉత్పత్తి ప్రారంభిస్తుంది. ఈ ప్రాజెక్టు వస్తే జమ్మలమడుగుతో పాటు పరిసర ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయి. గండికోటను పర్యాటకంగా అభివృద్ధి చేసేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాం. సాస్కి పథకం కింద రూ.80 కోట్లతో కేంద్ర పర్యాటకశాఖ పనులు చేపడుతోంది. అందమైన లోయలున్న గండికోటను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతాం. 100 అడుగుల ఎత్తులో శ్రీకృష? దేవరాయల విగ్రహం ఏర్పాటు చేస్తాం. ఓవైపు గండికోట, మరోవైపు ఒంటిమిట్ట మధ్యలో కడప దుర్గా...ఈ మూడింటిని అనుసంధానం చేస్తే పర్యాటకంగా సీమ అభివృద్ధి చెందుతుంది' అని సీఎం వివరించారు.

**నాలుగు ఉమ్మడి జిల్లాలకు సాగునీరు** 'రాయలసీమను రతనాల సీమగా మారుస్తామని చెప్పిన మాటను నిలబెట్టుకుంటున్నాం. నాడు హంద్రీనీవా, గాలేరి నగరి, తెలుగుగంగ ప్రాజెక్టులకు ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారు. తెలుగుగంగ ద్వారా సీమకు నీళ్లిచ్చాకే చెన్నైకి వెళతాయని చెప్పిన మహనీయుడు ఎన్టీఆర్. హంద్రీనీవా పనులు శరవేగంగా పూర్తి చేస్తున్నాం. నాలుగు ఉమ్మడి జిల్లాల్లో 6 లక్షల ఎకరాలకు సాగునీరు, 33 లక్షల మందికి తాగునీరు అందించే ఈ ప్రాజెక్టుకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చాం. హంద్రీనీవా ప్రాజెక్టుకు ఒక్క ఏడాదిలోనే రూ.3,890 కోట్లు ఖర్చు చేశాం. జూలైలోనే మల్యాల ఎత్తిపోతల నుంచి సీమ జిల్లాలకు నీరు విడుదల చేశాం. ఫేజ్ 2 పనులు త్వరలో పూర్తిచేసి కడప జిల్లాలో 37,500 ఎకరాలకు సాగునీరు అందిస్తాం. గండికోట ప్రాజెక్టు ఎన్టీఆర్ ప్రారంభిస్తే నేను పూర్తి చేశాను.' అని ముఖ్యమంత్రి అన్నారు.

**జగన్ ఘరానా మోసగాడు** 'వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఘరానా మోసగాడు. సొంత పత్రిక, టీవీని అడ్డంపెట్టుకుని తప్పుడు ప్రచారాలతో ప్రజల్ని మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాడు. సాక్షి మీడియాను అనుసరిస్తే కుక్కతోక పట్టుకుని గోదారి ఈదినట్టే. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి వ్యక్తిత్వాన్ని కించపరిచేలా మాట్లాడిన మందలించాల్సిందిపోయి...ఇంకా నోటికొచ్చినట్టు మాట్లాడాలని ప్రోత్సహించడాన్ని ఏమనాలి.? పార్టీ అధినేతగా ఉన్న వ్యక్తి తన పార్టీకి చెందిన నేతలు, కార్యకర్తలను క్రమశిక్షణలో ఉంచాలి. వైసీపీ వాళ్లు దుష్ప్రచారం చేస్తుంటారు. ఆనాడు వివేకానందరెడ్డికి గుండెపోటు అని సాక్షిలో వేశారు. తర్వాత గొడ్డలిపోటు అని తేలింది. నా చేతిలో కత్తిపెట్టి నేను చంపించానని రాశారు. బంగారుపాళ్యం పర్యటన దృశ్యాలను నెల్లూరు పర్యటన దృశ్యాలతో కలిపి భారీగా జనం వచ్చినట్లు చూపించారు. జిమ్మిక్కులతో ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారు. ప్రజలను మభ్య పెట్టి, మోసం చేసి అసౌర్యం కలిగిస్తామంటే చూస్తూ ఊరుకోం' అని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.

**సీమ పారిశ్రామికాభివృద్ధికి రోడ్ మ్యాప్** 'పారిశ్రామికంగా సీమ అభివృద్ధి కోసం పూర్తిస్థాయి రోడ్ మ్యాప్ తయారుచేశాం. సాగుకు ప్రాధాన్యం ఇస్తూనే పరిశ్రమల రంగాన్ని బలోపేతం చేస్తున్నాం. ఆటోమొబైల్, స్పేస్, డిఫెన్స్, ఏరోస్పేస్, డ్రోన్ సిటీ, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులను ఈ ప్రాంతంలో నెలకొల్పేలా అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. ఓర్వకల్లు–లేపాక్షి మధ్య ఎలక్ట్రానిక్, డిఫెన్స్, ఏరో స్పేస్ పరిశ్రమలను తెస్తాం. కొప్పర్తి, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ నోడ్‌ల కోసం రూ.5,000 కోట్లు ఖర్చు చేస్తున్నాం. కర్నూలు, ఓర్వకల్లులో డ్రోన్ సిటీ వస్తే దేశానికి కావాల్సిన డ్రోన్స్ అన్నీ ఇక్కడే తయారవుతాయి. ఆర్ అండ్ బీ రోడ్లన్నీ బాగుచేస్తాం. కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్ మాత్రమే కాకుండా రూ.43,604 కోట్ల పెట్టుబడులు వస్తున్నాయి. గ్రీన్ ఎనర్జీలో రూ.44 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం కోసం 2014-19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వం రూ.12,441 కోట్లకు పైగా ఖర్చు చేయగా గత ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం రూ.2 వేల కోట్లు మాత్రమే ఖర్చు పెట్టింది. అవుకు, జీడిపల్లి, మారాల, చెర్లోపల్లి, గండికోట, బ్రహ్మంసాగర్, మైలవరం ప్రాజెక్టులు పూర్తి చేసింది టీడీపీనే. సముద్రంలోకి పోయే నీటిని మనం వాడుకుంటే ఏపీ, తెలంగాణలో కరువు ఉండదు. అదృష్టవశాత్తు రాష్ట్రంలో రిజర్వాయర్లు ఉన్నాయి. వాటిలో నీరు నిల్వ పెట్టుకుంటే సాగుకు ఇబ్బంది ఉండదు. సీమను హార్టికల్చర్ హబ్ గా తయారుచేసే కార్యక్రమానికి టీడీపీనే శ్రీకారం చుట్టింది. దీని వల్ల రైతుల ఆదాయం పెరుగుతోంది' అని సీఎం తెలిపారు.

**రేపే అన్నదాత సుఖీభవ** '2024 ఎన్నికల్లో ప్రజలు అదుతే విజయం అందించారు. సుపరిపాలనలో తొలిఅడుగు వేశాం. కేంద్ర సాయంతో కలిపి ఒక్కో రైతుకు ఏడాదికి రూ.20 వేలు ఇస్తామని చెప్పాం. చెప్పినట్టే రేపు అన్నదాత సుఖీభవ కింద రైతులందరికీ డబ్బు జమ చేస్తాం. కేంద్రం ఇచ్చే రూ.2 వేలతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం తరపున ఒక్కో రైతుకు రూ.5 వేలు చొప్పున బ్యాంకు ఖాతాలో జమ చేస్తాం. గత ప్రభుత్వం రూ.12,500 ఇస్తామని రూ.7,500 ఇచ్చింది. మన ప్రభుత్వం దాన్ని రూ. 14,000 వేలకు పెంచింది. ఏది రైతు ప్రభుత్వమో, ఏది రైతు వ్యతిరేక ప్రభుత్వమో ప్రజలే నిర?యించుకోవాలి. అలాగే 90 శాతం సబ్సీడీతో డ్రిప్ ఇరిగేషన్ ఇస్తే గత ఐదేళ్లలో దాన్ని నిలిపేశారు. ఈనెల 15వ తేదీ నుంచి ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం' అని సీఎం ప్రకటించారు. జమ్మలమడుగు నియోజకవర్గంలో 12 చెరువులకు లిఫ్ట్ ఇరిగేషన్ కోసం రూ.30 కోట్లు విడుదల చేస్తాం. జమ్మలమడుగు, ఎర్రగుంట్ల మున్సిపాలిటీల అభివృద్ధికి రూ.30 కోట్లు మంజూరు చేస్తాం. గండికోట రిజర్వాయర్ ముంపు బాధితులను ఆదుకుంటాం' అని భరోసా ఇచ్చారు.

**లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లిన సీఎం** జమ్మలమడుగు మండలం, గూడెంచెరువు గ్రామంలో పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన సీఎం ప్రజావేదిక కార్యక్రమానికి హాజరయ్యే ముందు పలువురు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారి స్థితిగతులను తెలుసుకున్నారు. ఉల్సాల అలివేలమ్మ అనే లబ్ధిదారు ఇంటికెళ్లి వితంతు పెన్షన్ అందించారు. కాసేపు వారితో ముచ్చటించారు. అలివేలమ్మ ఇంట్లో ఉన్న చేనేత మగ్గాన్ని పరిశీలించారు. ఆమెకు పింఛను అందజేసి ఇంటినుంచి బయటకు వస్తున్న సమయంలో పక్షవాతంతో బాధపడుతున్న వెలిగండ్ల మునీంద్ర తనకు పింఛను మంజూరు చేయాలని అభ్యర్థించారు. అతని పరిస్థితిని చూసిన సీఎం చంద్రబాబు తక్షణమే మునీంద్రకు పింఛను మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. అనంతరం అక్కడి నుంచి ఆటోడ్రైవర్ జగదీష్ ఆటోలో ప్రజావేదికకు చేరుకున్నారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చేరిన కాళేశ్వరం కమిషన్ నివేదిక

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాళేశ్వరం కమిషన్ నివేదిక అందింది. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ నివేదికను ముఖ్యమంత్రికి అందజేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ న్యాయ విచారణ చేపట్టారు. దీనికి సంబంధించిన నివేదికను గురువారం నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు అందజేశారు. ఈ రోజు ఆ నివేదిక ముఖ్యమంత్రికి చేరింది. కాళేశ్వరం బ్యారేజీల నిర్మాణంలో అనేక వైఫల్యాలు ఉన్నాయని, దీనికి కింది స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు పలువురు బాధ్యులని నివేదికలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. వ్యవస్థాగత విధానాలకు విరుద్ధంగా వ్యక్తుల ఇష్టానుసారం పనులు జరిగాయని, ఉన్నతస్థాయి ఒత్తిడులకు తలొగ్గి నిబంధనలకు వ్యతిరేకంగా నిర?యాలు తీసుకున్నారని, ఆర్థిక అవకతవకలు చోటుచేసుకున్నాయని నివేదికలో పేర్కొన్నట్లు సమాచారం.

# రైతు సంక్షేమమే టీడీపీ ఎజెండా

నిత్యం జనంలో ఉండాలి.. కష్టాలున్నా సంక్షేమం అమలు చేస్తున్నాం. మన ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను జనంలోకి తీసుకెళ్లి అర్థమయ్యేలా వివరించాల్సింది పార్టీ యంత్రాంగమే. నిత్యం వారిలో ఉండాలి.. వారి కోసమే పనిచేయాలి. మరింత మంది మన పాలనను మెచ్చాలి. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా కోటి కుటుంబాలను మన పార్టీ నాయకులు కలవడం ఓ రికార్డు. ఎమ్మెల్యేలతో ముఖాముఖి సమీక్షలు నిర్వహిస్తున్నాం. ఏమైనా లోపాలుంటే సరిచేసుకోవాలని సూచిస్తున్నాం.

**రైతుల కోసమే టీడీపీ..** తెలుగుదేశం తొలి నుంచీ రైతుల పక్షపాతి. ఎన్టీఆర్ రైతులకు రూ.50కే విద్యుత్తుసరఫరా చేశారు. రాయలసీమలో 90 శాతం ప్రాజెక్టులు టీడీపీ హయాంలోనే చేపట్టాం. మనం చేపట్టిన ప్రాజెక్టులను వైసీపీ ప్రభుత్వం నిలిపివేసింది. పథకాలను రద్దు చేసింది. ఆ ప్రభుత్వం రైతు భరోసా కింద ఏడాదికి రూ.12,500 ఇస్తామని రూ.7,500 మాత్రమే ఇచ్చింది. మనం రూ.20 వేలు ఇస్తున్నాం. వైసీపీ ప్రభుత్వం రైతులకు రూ.1,674 కోట్లు బకాయిపెడితే మనం వచ్చాక చెల్లించాం. 90 శాతం సబ్సిడీతో డ్రిప్ ఇస్తున్నాం. అగ్రిటెక్ ద్వారా రైతులకు పరికరాలు అందజేస్తున్నాం. ప్రతి రైతు కళ్లలో ఆనందం చూడడమే ఈ ప్రభుత్వ లక్ష్యం.

# నేటి మొక్కలే రేపటి వృక్షాలు

## శ్రీ జి టి ఆర్ ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాటిన మొక్కలు: కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు:



శిరివెళ్ళ:–పల్లె వెలుగు సిరివెళ్లమండల పరిధిలోని శ్రీ జి. టి. ఆర్. ఎం. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ప్రిన్సిపల్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో సుమారుగా 50 మొక్కలు నాటారు. ఈ సందర్బేగా ఆయన మాట్లాడుతూ నేటి మొక్కలే రేపటి వృక్షాలని అన్నారుఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు మరియు అధ్యాపక అధ్యాపకేత సిబ్బంది, లెక్చరర్స్ అంజయ్య చౌదరి బాలచంద్రుడు గోవిందస్వామి నాయక్ బాలరాజు చంద్రశేఖర్ రెడ్డి, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటకంగా గండికోట అభివృద్ధికి మాస్టర్ ప్లాన్



పర్యాటకంగా గండికోట అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. శుక్రవారం గండికోట వద్ద ఆంధ్రప్రదేశ్ టూరిజం ఇన్వెస్టర్స్ మీట్ కు హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గండికోట ప్రాంతాన్ని యాంకర్ హబ్ గా అభివృద్ధి చేస్తున్నట్టు వివరించారు. ప్రకృతి వరప్రసాదంగా ఏర్పడిన గండికోట ప్రాంతం భారత్ గ్రాండ్ కాన్యన్ గా పేరొందిందని అన్నారు. దీంతో పాటు 13 శతాబ్దంలో కాకతీయులు నిర్మించి, ఆ తర్వాత విజయనగర రాజులు పాలించిన ఈ ప్రాంతం చారిత్రక సంపదకు ప్రతిరూపంగా ఉందని స్పష్టం చేశారు. గండికోట ప్రాంతాన్ని సాస్కీ కింద రూ.78 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేసేందుకు ఈ ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. అదుతేమైన పర్యాటక కేంద్రంగా గండికోటను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రణాళికలు చేసిందని ముఖ్యమంత్రి తెలిపారు. అలాగే పర్యాటకులు బస చేసేలా స్టార్ హెూటళ్ల నిర్మాణం చేపడతామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ పర్యాటక ప్రాంతాల్లో 50 వేల హెూటల్ గదుల నిర్మాణం చేసేలా కార్యాచరణ చేపట్టామని ముఖ్యమంత్రి వెల్లడించారు. టూరిస్టులను ఆకర్షించేలా గండికోట వద్ద వ్యూపాయింట్ తో పాటు, ఎకో ఫ్రెండ్లీ టెంట్ సిటీ, బోటింగ్ తో పాటు కోట వద్ద లైటింగ్ తదితర మౌలిక సదుపాయాలను కల్పిస్తామన్నారు. ఈ ప్రాజెక్టు సందర్శించిన వారికి మంచి అనుభూతి కలిగేలా రోప్ వే, గ్లాస్ బాటమ్ వాక్ వే, లైట్ అండ్ సౌండ్ షోలను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. ఈ ఏడాది చివరి కల్లా టెంట్ సిటీని కూడా ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. గ్రాండ్ కాన్యన్ ను ఆకాశం నుంచి వీక్షించేందుకు హెలిరైడ్స్ కూడా సెప్టెంబరు నుంచి మొదలు అవుతాయన్నారు. హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై తదితర ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులకు కారావాన్ టూరిజం సర్వీసులు కూడా అందుబాటులోకి వస్తాయన్నారు.

**రూ.500 కోట్ల విలువైన పర్యాటక ప్రాజెక్టులకు ఒప్పందాలు** రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో పర్యాటక ప్రాజెక్టులను ఏర్పాటు చేసేందుకు ఉద్దేశించిన ఒప్పందాలు ముఖ్యమంత్రి సమక్షంలో జరిగాయి. ఈజ్ మై ట్రిప్, హిల్టన్ హెూటల్స్ సహా వివిధ సంస్థలు ఏపీ టూరిజం కార్పోరేషన్ తో రూ.500 కోట్ల విలువైన ఒప్పందాలు చేసుకున్నాయి. గండికోటతో పాటు శ్రీశైలం, మంత్రాలయం, తిరుపతి తదితర ప్రాంతాల్లో హెూటళ్ల నిర్మాణం, అడ్వెంచర్ స్పోర్ట్స్, హై రోప్, కయాకింగ్, జెట్ స్కీయింగ్ లాంటి ప్రాజెక్టులను ఏర్పాటు చేసేందుకు వీలుగా ఈ ఒప్పందాలు కుదిరాయి. కేంద్రప్రభుత్వ పథకాలైన సాస్కి, స్వదేశ్ దర్శన్ పథకాల కింద గండికొట, బొర్రా గుహలు, అహెూబిలం, నాగార్జున సాగర్ ప్రాంతాల్లో వివిధ టూరిజం ప్రాజెక్టులను సీఎం వర్చువల్ గా శంకుస్థాపన చేశారు. ఏపీలో అమలు చేస్తున్న టూరిజం పాలసీలో భాగంగా పర్యాటక ప్రాజెక్టులకు పారిశ్రామిక హెూదా కల్పిస్తున్నామని అపారమైన అవకాశాలను వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి పెట్టుబడి దారులకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఎకో టూరిజం, అడ్వెంచర్, క్రూయిజ్, వెల్ నెస్, కారావాన్, గోల్ఫ్, హెరిటేజ్, టెంపుల్ టూరిజం ప్రాజెక్టులకు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని అన్నారు. విశాఖ, అరకు వ్యాలీ, రాజమహేంద్రవరం, అమరావతి, శ్రీశైలం, గండికోటలను 7 యాంకర్ హబ్ లు గా తీర్చిదిద్దుతున్నామని స్పష్టం చేశారు. అలాగే 25 థీమాటిక్ సర్క్యూట్ లను కూడా ప్రకటించామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో హెూమ్ స్టేలను కూడా ప్రోత్సహిస్తామని అన్నారు. రాష్ట్రస్థాయిలో 8 పర్యాటక ఈవెంట్లను నిర్వహించటంతో పాటు జిల్లాల వారీగానూ కార్యక్రమాలు, టూరిజం ఫెస్టివల్స్ నిర్వహిస్తామన్నారు. అంతకుముందు గండికోట గ్రాండ్ కాన్యన్ సందర్శించిన ముఖ్యమంత్రి అక్కడే ఉన్న టూరిస్ట్ గైడ్, పర్యాటకులతో కొద్దిసేపు మాట్లాడారు.

## పోలీసు ఉద్యోగాల్లో మహిళల సత్తా

రాష్ట్రంలో సుదీర్ఘ ప్రక్రియ అనంతరం పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాల తుది ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాల్లో మహిళా అభ్యర్థులు సత్తా చాటారు. మొత్తం 6,100 పోస్టుల్లో 1,063 ఉద్యోగాలను మహిళలు కైవసం చేసుకున్నారు. మంగళగిరిలోని పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో హెూంశాఖ మంత్రి వంగలపూడి అనిత శుక్రవారం కానిస్టేబుల్ పోస్టుల తుది ఫలితాలను విడుదల చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో ఒక్క పోలీసు ఉద్యోగ నియామకం కూడా చేపట్టలేదన్నారు. 2022 చివర్లో నోటిఫికేషన్ ఇచ్చినా.. ప్రభుత్వం దిగిపోయే దాకా పోస్టులను భర్తీ చేయకుండా ఆపేసిందని తెలిపారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం వచ్చాక న్యాయపరమైన చిక్కులు అధిగమించి ఫలితాలు విడుదల చేశామని, అటు యువతకు ఉద్యోగాలు, ఇటు పోలీసు శాఖ బలోపేతం రెండూ జరిగాయని అన్నారు. రాష్ట్రంలో పోలీసుల కొరత ఇంకా ఉందని, రాబోయే రోజుల్లో మళ్లీ నోటిఫికేషన్ జారీ చేస్తామని చెప్పారు. ప్రస్తుతం ఎంపికైన అభ్యర్థులకు సెప్టెంబరులో శిక్షణ ప్రారంభం అవుతుందని, 9 నెలల్లో శిక్షణ పూర్తి చేసుకుని వారు విధుల్లోకి వస్తారని తెలిపారు. ఈ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విశాఖపట్నానికి చెందిన గండి నానాజీ(ప్రథమ), విజయనగరం వాసి రమ్య మాధురి(ద్వితీయ), రాజమహేంద్రవరానికి చెందిన అచ్యుతరావు(తృతీయ)లకు హెూంశాఖ మంత్రి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఎంపికైన అభ్యర్థుల జాబితా కేటగిరీల వారీగా కటాఫ్ వివరాలను ఎస్ఎల్‌పీఆర్‌బీ వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చని చెప్పారు.

**రెచ్చగొట్టే వ్యాఖ్యలపై కేసు తప్పదు** ఐదేళ్ల పాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి.. "మంత్రులు, ఎమ్మెల్యేల ఇళ్లపైకి పంపి హత్య చేయించే కార్యక్రమాలకు శ్రీకారం చుడితే.." అంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడంపై కేసు నమోదు చేస్తామని మంత్రి అనిత తెలిపారు. ఇలాంటి వ్యాఖ్యలను ఉపేక్షించబోమన్నారు. జగన్‌పై కేసు నమోదు చేసి తీరుతామని స్పష్టం చేశారు. వైసీపీ అధ్యక్షుడు ప్రాంతానికి ఒకలా మాట్లాడే రకమని, నగరిలో టీడీపీ ఎమ్మెల్యే వ్యాఖ్యలపై ప్రశ్నిస్తూనే నెల్లూరులో మహిళా ఎమ్మెల్యేపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యేని పరామర్శించడం.. ప్రాంతానికో విధంగా వ్యవహరించడం ఏంటని ప్రశ్నించారు. "జగన్ ఇప్పుడు పరామర్శించాల్సింది.. తల్లి, చెల్లినే." అని వ్యాఖ్యానించారు.

**'వీఆర్' పనిష్మెంట్ కాదు: డీజీపీ**

పోలీసు శాఖలో వేకన్సీ రిజర్వ్(వీఆర్) కూడా శాంక్షన్ పోస్టేనని డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా స్పష్టం చేశారు. శాఖా పరమైన నిర?యాలు పోలీసు శాఖలో అంతర్గత వ్యవహారమని, ఎవరికి ఏ పోస్టింగ్ ఇవ్వాలో తమకు తెలుసని అన్నారు. పోలీసులు వీఆర్‌లో ఉన్నారంటే అది పనిష్మెంట్ కిందికి వస్తాయనుకోవడం సరి కాదన్నారు.

పోలీసులకు శాంతి భద్రతలే ముఖ్యమని, రాజకీయపరమైన వివాదాల్లోకి లాగొద్దని సూచించారు. పోలీసు ఉద్యోగానికి ఎంపికైన అభ్యర్థులకు ట్రైనింగ్ ఇచ్చేందుకు డీటీసీలు, పీటీసీలు ఉన్నాయని తెలిపారు.

# ప్రతి రైతు కుటుంబానికీ 20వేలు

## కనీసం 10 సెంట్లు.. గరిష‘ భూ పరిమితి లేదు

## సొంత భూమి లేని కౌలు రైతులకూ వర్తింపు

## 'అన్నదాత'–పీఎం కిసాన్ మార్గదర్శకాలు జారీ

రైతు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించే అన్నదాత సుఖీభవ– పీఎం కిసాన్ పథకం మార్గదర్శకాలను ప్రభుత్వం శుక్రవారం జారీ చేసింది. శనివారం నుంచి అమలు జరిగే ఈ పథకంలో కనీసం 10 సెంట్ల భూమి కలిగిన రైతులు, అటవీ భూమి సాగు హక్కుదారులు, భూమి లేని కౌలు రైతులకు ఏడాదికి రూ.20 వేలు చొప్పున లబ్ధి చేకూరనున్నది. ఇందులో రూ.6వేలు పీఎం కిసాన్ కింద కేంద్ర ప్రభుత్వం ఇవ్వనున్నది. మిగతా రూ.14వేలు రాష్ట్ర ప్రభుత్వం జమ చేయనున్నది. ఈ పథకానికి అర్హత కలిగి, భూమి లేని కౌలు సాగుదారులందరికీ రాష్ట్ర బడ్జెట్ నుంచి ఏటా రూ.20వేలు చెల్లించనున్నది. ఈ పథకం అర్హతలో భార్య, భర్త, పెళ్లి కాని పిల్లలను ఒక రైతు కుటుంబంగా, పిల్లలకు పెళ్లిళ్లు అయితే ప్రత్యేక కుటుంబంగా పరిగణించనున్నారు. సాగుభూమిపై చట్టబద్ధంగా హక్కున్న వ్యక్తి భూయజమానిగా గుర్తిసారు. ఏమాత్రం భూమి లేకుండా, లేదా ప్రభుత్వం పేదలకు కేటాయించిన భూమితో సహా వ్యవసాయ, ఉద్యాన పంటలకు లేదా పట్టు పురుగుల పెంపకానికి భూమిని వార్షిక కౌలుకు తీసుకున్న వ్యక్తిని కౌలుసాగుదారుగా పరిగణించనున్నారు. ప్రస్తుత, మాజీ.. కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రస్తుత మున్సిపల్ కార్పొరేషన్ మేయర్లు, జడ్పీ చైర్‌పర్సన్లు, రిటైరైన, ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ఉద్యోగులు, మంత్రిత్వ శాఖలు, కార్యాలయాలు, శాఖలు, అనుబంధ విభాగాల్లో పనిచేసే ఉద్యోగులు, స్వయంప్రతిపత్తి కలిగిన సంస్థలు, స్థానిక సంస్థల్లోని రెగ్యులర్ ఉద్యోగులు, రిటైరైన, ప్రస్తుత అధికారులు అనర్హులు. నెలకు రూ.10వేలు పైన ప్రభుత్వ పెన్షన్ తీసుకునే రిటైర్డ్ ఉద్యోగులు, ఆదాయ పన్ను చెల్లింపుదారులు, వైద్యులు, ఇంజనీర్లు, న్యాయవాదులు, చార్టెడ్ అకౌంటెంట్ వంటి వృత్తి నిపుణులు, అండర్ టేకింగ్ ప్రాక్టీస్ చేస్తున్నవారు, గృహాలుగా మార్చిన వ్యవసాయ భూములు కలిగిన వ్యక్తులు, ఆక్వా సాగు, వ్యవసాయేతర వినియోగం కోసం రెవెన్యూ రికార్డుల్లో సవీకరించిన భూములున్న వారిని ఈ పథకం నుంచి మినహాయించారు. అయితే నెలకు రూ.20వేల లోపు జీతం తీసుకునే ఉద్యోగులకు, సిబ్బందికి ఈ నిబంధనల నుంచి మినహాయింపు ఇచ్చారు. ఈ పథకంలో ఉమ్మడి కుటుంబంలో అత్యధిక భూమి కలిగిన వ్యక్తి బ్యాంకు ఖాతాకు ఈ పథకం సొమ్ము జమ కానున్నది. కౌలు రైతుగా లబ్ధి పొందాలంటే వారి కుటుంబ సభ్యులకు సొంత భూమి ఉండకూడదు. గరిష‘ భూ పరిమాణంతో నిమిత్తం లేకుండా ప్రతి భూ యజమాని కుటుంబంలో ఒక సాగుదారుకే ప్రయోజనం లభించనున్నది.



# ల్యాబ్ టెక్నీషియన్ నియామకం

## డిఎం అండ్ హెచ్ ఓ కు కృతజ్ఞతలు

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 1:** బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఎ ట్టకేలకు ల్యాబ్ టెక్నీషియన్ నియామకం జరిగింది. ఆళ్లగడ్డ మండలం పరిధిలోని పెద్దయమ్మనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ టెక్నీషియన్ గా పనిచేస్తున్న మధు నాయక్ ను బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ల్యాబ్ టెక్నీషియన్ నియమిస్తూ జిల్లా ఆరోగ్య వైద్య శాఖ అధికారి వెంకటరమణ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు మధు నాయక్ శనివారం బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులకు హాజరయ్యారు. గత నెల 25వ తేదీన నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ టెక్నీషియన్ గా పనిచేస్తున్న శ్యాంసుందర్ శర్మను డిప్యూటేషన్ పై బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కూడా పనిచేయాలని జిల్లా ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. శర్మ నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులకు హాజరైన రెండు రోజులకే సెలవు పై వెళ్ళిపోయారు. ఈ విషయాన్ని పల్లె వెలుగు విలేఖరి జిల్లా వైద్య శాఖ అధికారి ద ృష్టికి తీసుకొని వెళ్ళిన మేరకు బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ల్యాబ్ టెక్నీషియన్ ను నియమించారు. ల్యాబ్ టెక్నీషియన్ నియమించినందుకు జిల్లా వైద్య శాఖ అధికారి వెంకటరమణకు గ్రామస్తులు క ృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. వేధిస్తున్న సిబ్బంది కొరత బండి ఆత్మకూరు నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది కొరత ఏర్పడుతూ ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రెండు సంవత్సరాలుగా ఫార్మసిస్టు పోస్టు ఖాళీగా ఉంది. రెండు నెలలుగా అటెండర్ పోస్టు కూడా ఖాళీగా ఉంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్ నర్స్ గా పనిచేస్తున్న సుశీలమ్మ సాధారణ బదిలీలలో భాగంగా జూన్ నెలలో నంద్యాలకు బదిలీ అయ్యారు. మరో ఏడాది కాలం నుండి స్టాఫ్ నర్స్ పోస్టుకు కూడా ఖాళీగా ఉంది. తిమ్మాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో స్టాఫ్ నర్స్ గా పనిచేస్తున్న ఉద్యోగిని డిప్యూటేషన్ పై బండి ఆత్మకూరుకు నియమించడం జరిగింది. కేవలం 10 రోజులపాటు డిప్యూటేషన్ పై విధులు నిర్వహించమని సదరు



మహిళా ఉద్యోగికి జిల్లా అధికారులు ఆదేశాలు జారీ చేశారు. రేపు మా పో డిప్యూటేషన్ విధులు అయిపోతుండడంతో ఆమె తిరిగి తిమ్మాపురం ప్రాథమిక ఆరోగ్య కారణానికి వెళ్లే పరిస్థితులు ఉన్నాయి. ఈ విషయంలో జిల్లా వైద్య శాఖ అధికారి చర్యలు తీసుకొని బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నియమించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు

# నంద్యాలలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ చేసిన మంత్రి ఫరూక్ .





## నంద్యాల టిడిపి పార్టీ పరిశీలకులు నరసానాయుడు.

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** నంద్యాల మండలం అయ్యలూరు గ్రామంలో అయ్యలూరు గ్రామ టిడిపి ఇంచార్జి , మాజీ సర్పంచ్ త్రిలింగేశ్వర రెడ్డి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అయ్యలూరు గ్రామంలోని ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ స్వయంక అందజేస్తారు. నంద్యాల రాష్ట్ర పార్టీ పరిశీలకులు, రాష్ట్ర టీడీపీ అధికారప్రతినిధి ఆలం నరసానాయుడు వెంట ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ , నంద్యాల రాష్ట్ర పార్టీ పరిశీలకులు, రాష్ట్ర టీడీపీ అధికారప్రతినిధి ఆలం నరసానాయుడు మాట్లాడుతూ పింఛన్ పంపిణీ చేసినప్పుడు లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం కనిపించిందని అన్నారు . 200 రూపాయలు ఉన్న పెన్షన్ వేయి రూపాయలు చేసిన ఘనత చంద్రబాబు కే దక్కిందని అన్నారు . అదేవిధంగా 1000/- రూపాయలు ఉన్న పెన్షన్ 2000/- చేసిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని అన్నారు. గత ప్రభుత్వంలో 2000 ఉన్న పెన్షన్ ని 3000 పెంచుతూ ఐదు సంవత్సరాలు గడిపిన వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట తప్పారని ఏట 250/-రు పెంచుతూ ప్రజలను నమ్మకద్రోహం చేశారని చెప్పారు . నేడు మా అధినేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు చెప్పిన మాట ప్రకారం 3000/- రు పెన్షన్ ని 4000 పెంచుతూ అదేవిధంగా మూడు నెలల ముందే ప్రతి నెల 1000 రూపాయలు చొప్పున మొత్తం కలిపి 7000 రూపాయలు కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన మొదటి నెలలోనే పంపిణీ చేసామని అన్నారు. అలాగే నంద్యాలలో పింఛన్ పొందుతున్న భర్త చనిపోయిన వారికి ఈరోజు వారి భార్యలకు నూతన పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు . అలాగే నంద్యాలలో అన్ని వార్డులలో , అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు దగ్గరుండి లబ్ధిదారులకు పింఛన్ అందజేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ అధికారులకు , టిడిపి నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు ప్రజలకు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కె .ప్రతాప్ రెడ్డి , శ్రీలం రాయపు రెడ్డి , హుస్సేన్ వలి , మాజీ మండల వైస్ ప్రెసిడెంట్ వీరభద్రుడు , జిలాని , అజీమ్ , ఆసిఫ్ , సర్పంచు ఓబులేసు , వరుణ్ , మాజీ సర్పంచ్ తప్పేట శీను , నంద్యాల మండల టిడిపి కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి , కెసి కెనాల్ చైర్మన్ చాబోలు ఇలియాస్ , మిద్దె హుస్సేన్ , మరియు టిడిపి నేతలు , కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు..

# ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు దాతల సహకారం ఎంతో అవసరం.

## - మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి.

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** విద్య వ్యాపారంగా మారిన ఈ రోజుల్లో నూటికి 95 శాతం నిరుపేద విద్యార్థులు మాత్రమే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్నారని, అలాంటి నిరుపేద విద్యార్థులకు దాతల సహకారం ఎంతో అవసరమని టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. శుక్రవారం నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలోని బైరెడ్డి రాజశేఖరరెడ్డి నగర్ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వి.చెంచు రెడ్డి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన భోజనశాలను మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా బడి పిల్లలకు బైరెడ్డి స్వయనా భోజనం వడ్డించి మాట్లాడతూ దాతల సహకారంతో తల్లితండ్రుల జ్ఞాపకార్థం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల కోసం భోజనశాల ఏర్పాటు చేయడం సంతోష కరమన్నారు. మన రాష్ట్రంలో పేద విద్యార్థుల కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ల ప్రత్యేక శ్రద్ధ వల్ల డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం అమలు చేస్తున్నారని, విద్యార్థుల కోసం ప్రతి ప్రభుత్వ పాఠశాలలో దాతల సహకారంతో ఇలాంటి భోజనశాల ఏర్పాటు చేస్తే పరిశుభ్రమైన వాతావరణంలో విద్యార్థులు భోజనం చేసి ఆరోగ్యవంతంగా ఉంటూ మంచి చదువులు చదువుకునేందుకు దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దాతలు ప్రభాకర్ రెడ్డి, నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ డి. సుధాకర్ రెడ్డి, కౌన్సిలర్ చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.




# అర్హులకు ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్ ఎంతో ఆసరా.



## మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి.

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** దేశంలో ఎక్కడా లేనివిధంగా ఎక్కువ పెంచి అర్హులైన వ ృద్ధులు, ఒంటరి మహిళలు, గీత, నేత కార్మికులకు, డప్పు కళాకారులకు, దివ్యాంగులకు, ధీరకాలిక రోగులకు ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా ప్రతి నెల ఒకటవ తేదీననే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఉమ్మడి ప్రభుత్వం ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్ అందిస్తూ ఆసరా నిలుస్తుందని టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు.నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలోని 24 వ వార్డు బైరెడ్డి నగర్ లో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్లు లబ్ధిదారులకు పంపిణి చేశారు. ఐదేళ్ల వైసీపీ జగన్ ప్రభుత్వం అర్హులైన పెన్షన్ దారులకు దశల వారిగా వెయ్యి రూపాయలు పెంచితే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దివ్యాంగుల కు ఏకంగా రూ. 3 వేలు పెంచి నెలకు రూ. 6 వేల పెన్షన్ ఇస్తున్నారని, ధీర కాళిక రోగులు, 100 శాతం వికలత్వం ఉన్న దివ్యాంగులకు రూ. 10 వేలు, 15 వేల రూపాయల పెన్షన్ అందిస్తూ ఆ భాదిత కుటుంబాలకు టీడీపీ ప్రభుత్వం అండగా ఉంటుందని బైరెడ్డి రాజశేఖరరెడ్డి వివరించారు. అర్హులైన ఒంటరి, వితంతు మహిళలకు, వ ృద్ధులకు నెలకు రూ. 4 వేల పెన్షన్ ప్రతి నెల ఒకటవ తేదీననే ఇస్తూ మేమున్నాం అన్న భరోసా ఉమ్మడి ప్రభుత్వం అందిస్తుందని, మా మంచి ప్రభుత్వంకు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు పెన్షన్ దారులు, వారి కుటుంబ సభ్యులు అండగా ఉండాలనీ బైరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ డి. సుధాకర్ రెడ్డి, దక్షిణ మధ్య రైల్వే జోనల్ వినియోగదారుల కన్సల్టేట్ కమిటీ మెంబర్ నాగేశ్వరావు, బి ఎస్ ఎన్ ఎల్ వినియోగందారుల సలహా కమిటీ సభ్యులు కురువ రమేష్, కౌన్సిలర్ చాంద్ బాషా, నెహ్రూ నగర్ శ్రీనివాసనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఉరకలేస్తున్న ఉత్సాహం



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 1:** ఎన్టీఆర్ భరోసా పథకం కింద ప్రభుత్వం మంజూరు చేస్తున్న పింఛన్ల విషయంలో అందరూ పాల్గొనాలన్న శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు నాయకులు ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొంటున్నారు. తెల్లారింది మొదలు పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న వ ృద్ధుల కంటే ముందుగానే ముస్తాబయిన నాయకులు ఉరకలేస్తున్న ఉత్సాహంతో పోటీలు పడి మరి పింఛన్లను పంపిణీ చేస్తున్నారు. గతంలో వ ృద్ధాప్య పింఛన్లు తీసుకుంటూ మరణించిన వ్యక్తులకు సంబంధించిన మహిళలకు ఏడాది కాలం నాటి నుండి పింఛన్లు మంజూరు కాలేదు. వీరికి సంబంధించి బండి ఆత్మకూరు మండలంలో 97 మందికి పింఛన్లు మంజూరు అయినట్లుగా తెలుస్తోంది. బండి ఆత్మకూరులో స్పవుజ్ కింద 15 మందికి పింఛన్లు మంజూరు అయ్యాయి. తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు బైరెడ్డి లక్ష్మిరెడ్డి, నందిపాటి నరసింహారెడ్డి, మధుసూదన్ రెడ్డి, సిమెంటు సుబ్బయ్య, కొత్తూరయ్య, అమ్జాద్ ఖాన్,జాకీర్ ఖాన్ తో పాటు కార్యదర్శి అక్బర్ వ్యవసాయ శాఖ సహాయ అధికారి సింధు తదితరులు మంజూరైన మహిళలకు పింఛన్లను పంపిణీ చేశారు. బండి ఆత్మకూరు గ్రామం తో పాటు కాకనూరు, ఎర్రగుంట్ల, సంత జూటూరు,పెద్దదే వలాపురం, ఏ కోడూరు, బి కోడూరు, నారాయణపురం,సంత జుటూరు, భోజనం, పరమటూరు , గ్రామాలలో తెలుగుదేశం పార్టీకి చెందిన బూత్ కన్వీనర్లు, క్లస్టర్లు కార్యకర్తలు పాల్గొని ఉత్సాహంగా పింఛన్లను పంపిణీ చేశారు.

## బాలుడి ప్రాణాలు కాపాడిన ఎస్ఐ పోలీసులు



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 1:** బడికి వెళ్ళమని తల్లి మందలించినందుకు ఓ బాలుడు ఆత్మహత్యాయత్నం చేసే ప్రయత్నం చేస్తుండగా ఎస్సై జగన్మోహన్ పోలీసులు బాలుడిని రక్షించారు. బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న కడమల కాలువ గ్రామానికి చెందిన బద్రి అనే బాలుడు ఈర్నపాడు ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్నాడు. బద్రి స్కూలుకు వెళ్లకపోవడంతో స్కూలుకు వెళ్ళమని తల్లి గట్టిగా మందలించింది. తల్లి గట్టిగా మందలించిందన్న ఆక్రోషంతో బద్రి ఆత్మహత్య చేసుకోవాలని సంత జూటూరు పికప్ ఆనకట్టకు చేరుకున్నాడు. ఈ విషయంపై ఎస్ఐ జగన్మోహన్ కు సమాచారం అందడంతో పోలీస్ సిబ్బందితో పికప్ ఆనకట్టకు చేరుకున్నారు. బద్రి ఆ పరిసర ప్రాంతాల్లోనే ఉండటంతో అక్కడ చేపలు పట్టేవారికి పనిచేసే వారికి చెప్పి బద్రి ని పట్టుకోమని చెప్పడంతో వారంతా పట్టుకోవడం జరిగింది. ఈ మేరకు ఎస్ఐ జగన్మోహన్ బద్రిని పట్టుకొని తల్లికి అప్పగించడం జరిగింది. ఎస్ఐ, పోలీసులు సకాలంలో స్పందించడంతో బాలుని గుర్తించి ప్రాణాపాయ స్థితి నుండి కాపాడినందుకు పలువురు అభినందిస్తున్నారు

# ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులు పంపిణి చేసిన బైరెడ్డి.



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** గత వైసీపీ పాలనలో చేసిన ఆర్థిక దోపిడీ వల్ల రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉన్నా పేద రోగులకు ఎలాంటి అసౌకర్యం కలుగవద్దని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీఎం రిలీఫ్ ఫండ్ ను వెంటనే విడుదల చేసి ఆదుకుంటున్నారని టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ద్వారా మంజూరు అయిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బైరెడ్డి రాజశేఖరరెడ్డి శుక్రవారం బాధితులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బైరెడ్డి మాట్లాడుతూ పేద రోగులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ధైర్యం ఇస్తుందన్నారు. నంద్యాల జిల్లాలోని కొలిమిగుండ్ల కు చెందిన దూదేకుల ఉసేనమ్మకు రూ.1,42,136 లక్షలు, క ృష?గిరి మండలం చిట్యాల గ్రామానికి చెందిన లక్కసాగరం జయలక్ష్మికి రూ 20,000 వేలు, అవుకు మండలం చాగలమర్రికి చెందిన జెట్టి యశ్వంత్ రెడ్డికి రూ. 52,065వేలు, నందికొట్కూరు మండలం 10.బొల్లవరం గ్రామానికి చెందిన వి. లక్ష్మీదేవమ్మ రూ.65,000 వేలు, ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన రామసుబ్బారెడ్డికి రూ. 64,167వేల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బాధితులకు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అందజేశారు.

## స్థాయి సంఘ సభ్యులకు నియామక పత్రాలు అందజేత



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు నగరపాలక సంస్థ స్థాయి సంఘం ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన సభ్యులకు కమిషనర్ పి.విశ్వనాథ్ నియామక పత్రాలు అందజేశారు. శు క్రవారం నగరపాలక కార్యాలయంలో మేయర్ బి.వై. రామయ్య, కమిషనర్ చేతుల మీదుగా సభ్యులు డిక్లరేషన్ ఫాంలను అందుకున్నారు. నూతన సభ్యులకు మేయర్, కమిషనర్ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి క ృష?, మేనేజర్ చిన్నరాముడు, కార్పొరేటర్ క్రిష?కాంత్, తదితరులు పాల్గొన్నారు.

**ఎన్నికైన సభ్యులు:** 1. అహమ్మద్ షేక్ - 50వ వార్డు 2. నారాయణ రెడ్డి ఇప్పల - 28వ వార్డు 3. మునెమ్మ కురువ - 43వ వార్డు 4. వెంకటేశ్వర్లు వై. - 34వ వార్డు 5. సాంబశివ రావు చేన్నబోయిన - 39వ వార్డు



# నవంబర్ నెల చివరి నాటికి ఇంటిగ్రేటెడ్ టమోటా ప్రాసెసింగ్ యూనిట్ నిర్మాణపు పనులు పూర్తి కావాలి

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** నవంబర్ నెల చివరి నాటికి ఇంటిగ్రేటెడ్ టమోటా ప్రాసెసింగ్ యూనిట్ నిర్మాణపు పనులను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను, కాంట్రాక్టర్ ను ఆదేశించారు.. శుక్రవారం పత్తికొండ మండలం, దూదేకొండ రెవెన్యూ గ్రామం, కోతిరాళ్ళ గ్రామ పంచాయతీ వద్ద ఇంటిగ్రేటెడ్ టమోటా ప్రాసెసింగ్ యూనిట్ నిర్మాణపు పనులను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, పత్తికొండ ఎమ్మెల్యే కె.ఈ శ్యామ్ కుమార్ పరిశీలించారు.. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ టమోటా ప్రాసెసింగ్ యూనిట్ నిర్మాణపు పనులు బేస్మెంట్ లెవెల్ పూర్తయి, పిల్లర్ స్థాయికి వచ్చాయన్నారు..

ఆగస్టు చివరి నాటికి సివిల్ స్ట్రక్చర్ పనులను పూర్తి చేసి, నవంబర్ లోపు మిషనరీ తో సహా యూనిట్ అందుబాటు లోకి రావాలన్నారు.. టమోటా ప్రాసెసింగ్ యూనిట్ వద్దకు వెళ్లేందుకు ఉపాధి హామీ నిధుల కింద సీసీ రోడ్ నిర్మాణం కూడా చేయించాలని కలెక్టర్ పత్తి కొండ ఆర్డీఓ ను ఆదేశిం చారు.. కార్యక్రమంలో పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, తహసిల్దార్ హుస్సేన్ సాహెబ్, ఎంపిడిఓ కవిత, పాల్గొన్నారు..



# జిల్లాలో 3 వేల 502 మందికి వితంతువు లకు

# కొత్తగా పెన్షన్ లు మంజూరు





## జిల్లాలోని 2,39,491 మందికి రూ.103.97 కోట్ల రూపాయల పెన్షన్లు పంపిణీ

## లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను అందజేసిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, పత్తికొండ ఎమ్మెల్యే కె.ఈ.శ్యామ్ కుమార్

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద జిల్లాలో 3 వేల 502 మందికి వితంతువు లకు కొత్తగా పెన్షన్ లు మంజూరు చేసి, ఇందు కోసం పెన్షన్ మొత్తం రూ.1.40 కోట్లు పంపిణీ చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.. శుక్రవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో భాగంగా పత్తికొండ మండలం దూదేకొండ గ్రామంలో గౌరమ్మ, రామాంజినమ్మ, షేకమ్మ, సంజమ్మ, రంగమ్మ, మద్దిలేటమ్మ లకు వితంతువు పెన్షన్ లను వారి ఇంటి వద్దకే వెళ్లి కలెక్టర్, పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ.శ్యామ్ కుమార్ అందజేశారు... ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు మాసంలో జిల్లాలో అర్హులైన 2 లక్షల 39 వేల 491 మంది పెన్షన్ లబ్దిదారులకు రూ.103.97 కోట్లు పంపిణీ చేయడం జరుగుతోందని పేర్కొన్నారు. ప్రతి నెల 1వ తేదీన సరైన సమయంలో అత్యధిక భాగం పెన్షన్ పంపిణీ మన జిల్లాలోనే జరుగుతుందన్నారు.. భర్త పెన్షన్ తీసుకుంటూ మరణించినట్లయితే వెంటనే వితంతువు పెన్షన్ ఇచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, ఇందులో భాగంగా జిల్లాలో కొత్తగా 3 వేల 502 మందికి వితంతువు లకు పెన్షన్ లు మంజూరు చేసి పంపిణీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో 2583 మందికి, పట్టణ ప్రాంతాల్లో 919 మందికి కొత్తగా వితంతు పెన్షన్ లు మంజూరు అయ్యాయని కలెక్టర్ తెలిపారు.. లబ్ధిదారులకు పెన్షన్ లను పంపిణీ చేస్తూ కలెక్టర్, ఎమ్మెల్యే వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.. అక్కడే ఉన్న కొంతమంది తమకు పెన్షన్ రావడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వారి నుండి దరఖాస్తులు తీసుకొని, తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు.. పాఠశాలల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందించాలి పాఠశాలల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. పత్తికొండ మండలం దూదేకొండ గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్ ను జిల్లా కలెక్టర్, పత్తికొండ ఎమ్మెల్యే తనిఖీ చేశారు..ఈ సందరరేగా కలెక్టర్ విద్యార్థులకు పాఠ్యాంశాల బోధన, మధ్యాహ్న భోజనం, పుస్తకాల పంపిణీ గురించి ఆరా తీశారు.. 6 వ తరగతి విద్యార్థులతో ముచ్చటిస్తూ ప్రతి రోజు మీకు మెనూ ప్రకారంగా భోజనం పెడుతున్నారా? మీరందరూ ప్రతి రోజు ఇక్కడే భోజనం చేస్తున్నారా? భోజనం రుచిగా ఉందా? యూనిఫాం లు, నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్స్, షూస్ ఇచ్చారా? టీచర్లు పాఠాలు ఏ విధంగా చెబుతున్నారు? అని కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు... మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారని, స్కూల్ లోనే భోజనం చేస్తున్నామని, భోజనం బాగుందని, యూనిఫామ్, బుక్స్ ఇచ్చారని, ఉపాధ్యాయులు పాఠాలు బాగా చెప్తున్నారని విద్యార్థులు సమాధానమిచ్చారు. 4 వ తరగతి గది కి వెళ్ళి పిల్లలకు ఇంగ్లీష్ పాఠాలు బోధించారు.. విద్యార్థులు బాగా చదువుకోవాలని సూచించారు. అనంతరం కలెక్టర్ వంట గదిని పరిశీలిస్తూ, భోజనం రుచికరంగా ఉండేలా చేయాలని వంట సిబ్బందిని ఆదేశించారు.. కట్టెల పొయ్యి తో వంట చేయడం చూసి గ్యాస్ స్టవ్ తెప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు...పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులను ఆదేశించారు.. కార్యక్రమంలో పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, డిఆర్డిఎ పిడి రమణారెడ్డి, తహసిల్దార్ హుస్సేన్ సాహెబ్, ఎంపిడిఓ కవిత, తదితరులు పాల్గొన్నారు..

## పింఛన్లతో వితంతువులకు ఆర్థిక భరోసా.



**మహానంది, పల్లె వెలుగు** కూటమి ప్రభుత్వం వితంతువులకు నూతన పింఛన్లు అందజేస్తూ ఆర్థిక భరోసా ఇస్తుందని కూటమి నేతలు తెలిపారు.శుక్రవారం మహానంది మండలంలోని మసీదుపురం, గాజులపల్లె, బుక్కాపురం తదితర గ్రామాల్లో నూతనంగా మంజూరైన వితంతువు పింఛన్లను అధికారులు, నాయకుల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ముందుగా నాయకులు, అధికారుల ఆధ్వర్యంలో నూతన పింఛన్ల లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం పింఛన్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కూటమి నేతలు మాట్లాడుతూ..కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చిందన్నారు. భాగస్వామి మృతి చెందితే పెన్షన్ రాక ఎదురు చూపులు చూసిన వితంతువుల కష్టాలు తీరాయి అన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నేతలు నరాల చంద్రమౌళీశ్వర రెడ్డి, రవి స్వామి, గంగవరపు ఉమా మహేశ్వర్ రెడ్డి, కాకర్ల శివ, మారెడ్డి రామయ్య, ఒంటెద్దు ప్రతాపరెడ్డి, పంచాయతీ కార్యదర్శి సంజీవరావు, వెలోరే అసిస్టెంట్ ప్రదీప్, మైనారిటీ మండల కో ఆప్షన్ నెంబర్ సుభాన్, పాఠశాల చైర్మన్ హుస్సేన్ బాషా,మునాఫ్, ఇరానే, శేఖర్, భూపని వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



# నందవరం టిడిపి నాయకులు అవ్వ తాతలకు పెన్షన్ పంపిణి

### సీఎం నారా చంద్రబాబు నాయుడు కి దక్కిందని

### మండల అధ్యక్షులు కాశీం వలి



**నందవరం పల్లె వెలుగు ఆగస్టు 1** రాష్ట్రంలో ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రకారం, ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆగస్టు 1వ తేదీ న ఇంటింటికి పెన్షన్ పంపిణి చేశారు నందవరం మండలంలో వివిధ గ్రామాల్లో నాగలదిన్నె గ్రామంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పుష్పవతి , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దేశాయ్ మాధవరావు రైస్ మిల్ నారాయణరెడ్డి, ఈరన్న గౌడు, ఆధ్వర్యంలో నందవరం నాగలదిన్నె హాలహర్వి, కనకవీడు, ముగితి పేట ,గ్రామాలకు కొత్త పెన్షన్ లబ్ధిదారులకు ఇంటికి వెళ్లి అందజేశారు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఇంటింటికి వెళ్లి పెన్షన్ అందిస్తున్నామని,వారికీ వివరించి లబ్ధిదారులకు ప్రతి నెల ఇలాగే అందిస్తామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పుల్లయ్య, యు ఆర్ డి సందీప్, వివిధ గ్రామ పంచాయతీ సెక్రెటరీ వీఆర్వోలు వెలోరే ఇంజనీరింగ్ సర్వేయర్లు పెన్షన్ పంపిణీ చేశారు,





# రేపు నగరపాలక సర్వసభ్య సమావేశం



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహిస్తున్నట్లు కమిషనర్ పి.విశ్వనాథ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో సమావేశం జరుగుతుందని, 19 అంశాలపై పాలకవర్గం చర్చించి నిర?యాలు తీసుకుంటుందని పేర్కొన్నారు.

# కర్నూలు జిల్లా ఎస్పీ మర్యాదపూర్వకంగా కలిసిన మహిళా పోలీసుస్టేషన్ డిఎస్పీ.



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ఎమ్మిగనూరు డిఎస్పీ గా పని చేస్తూ సాధారణ బదిలీలలో భాగంగా మహిళా పోలీసు స్టేషన్ కు నూతన డిఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన ఎమ్. ఉపేంద్రబాబు శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా ఎస్పీ మహిళా పోలీసు స్టేషన్ డిఎస్పీకి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఇదివరకు పని చేస్తున్న పూర్వపు డిఎస్పీ కె. శ్రీనివాసాచారి గుంతకల్ రైల్వే కు బదిలీ కావడం జరిగింది. మహిళలు, బాలికల పై జరిగే నేరాల పట్ల ప్రత్యేక దృష్టి సారించి అరికట్టేందుకు కృషి చేస్తామని, శక్తి యాప్, శక్తి వాట్సాప్ గురించి, మహిళా చట్టాలపై కళాశాలల్లో, పాఠశాలలో మహిళల భద్రతే లక్ష్యంగా అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామని ఈ సందరరేగా తెలిపారు.

# ప్రజారోగ్యం కోసం పరుగులు తీస్తున్న సిబ్బంది



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 1:** ప్రజారోగ్యమే లక్ష్యంగా పెట్టుకొని, ప్రజలు వ్యాధుల బారిన పడకుండా వైద్య సిబ్బంది ముందస్తు జాగ్రత్త చర్యలు చేపడుతున్నారు. ప్రతి శుక్రవారం నిర్వహించే ఫ్రైడే డ్రై డే కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వైద్య సిబ్బంది గ్రామాల వైపు పరుగులు తీస్తున్నారు. ప్రజలను జాగృతం చేస్తున్నారు. వ్యాధుల బారిన పడకుండా మేలుకోవాలని ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నారు. జిల్లా మలేరియా అధికారి చంద్రశేఖర రావు ఆదేశాల మేరకు ఆరోగ్య కార్యకర్తలు ఆరోగ్య సిబ్బందితో కలిసి గ్రామాలలో అవగాహన సదస్సులను ఏర్పాటు చేస్తున్నారు. బండి ఆత్మకూరు ఆరోగ్య కార్యకర్త చక్రవర్తి, ఏఎన్ఎం పుష్పావతమ్మ ఆశా కార్యకర్తలతో కలిసి శుక్రవారం బండి ఆత్మకూరు గ్రామంలో పర్యటించారు. ఇంటింటికి తిరిగి పరిసరాల్లో వాడని గచ్చులలో ఉన్న నీటిని తొలగించారు. ఆగి ఉన్న నీటిని నిలువలలో అబేట్ సొల్యూషన్ వేసి క్లీన్ చేయించారు. ప్రధాన కూడళ్ల లో ఆరోగ్య విద్యా పరిసరాల పరిశుభ్రత గురించి ప్రజలకు వివరించారు. వర్షాకాలం కావడంతో నీటిని కాచి తాగాలని పరిశుభ్రత పాటించాలని సూచిస్తున్నారు. వీరు నిలువ ఉన్నంతసేపు దోమల అభివృద్ధి చెందుతాయని ఈ విషయాలను ప్రజలు గుర్తించి పరిసరాల్లో నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని అన్నారు. మండల పరిధిలో ఉన్న నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న బరకల కాలనీలో డ్రై డే ఫ్రైడే సందరరేగా ఉచిత వైద్య శిబిరాన్ని చేపట్టారు. బ్లడ్ ప్రెషర్, షుగర్ లకు సంబంధించి పరీక్షలు నిర్వహించారు. రక్త పరీక్షలను చేసి అవసరమైన వారికి మలేరియా కిట్లను పంపిణీ చేశారు. సూపర్వైజర్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే హెచ్ పి సువర?, ఏఎన్ఎ అరుణ జ్యోతి అసిస్టెంట్ మోహన్ నాయక్, ఆశ వర్కర్లు లక్ష్మి అనూష తదితరులు పాల్గొని సేవలు అందించారు. దోమలు నిల్వ ఉన్న నీటిలోనే గుడ్లు పెడతాయి కాబట్టి గుడ్లు సుమారు 8 నుండి పది రోజుల్లో పెద్ద దోమలుగా పెరుగుతాయి. పెద్ద దోమలను నాశనం చేయలేము కాబట్టి వారానికి ఒకసారి అంటే ప్రతి శుక్రవారం నిలువ నీటిని పారబోయడం ద్వారా దోమల పెరుగుదలను నీటిలో ఉన్నప్పుడే అరికట్టవచ్చునని వైద్య సిబ్బంది సూచిస్తున్నారు. వారానికి ఒకసారి నిలువ నీటిని పారబోసి శుభ్రపరిచి కాసేపు ఎండలో ఉంచి మరలా నింపుకోవాలి. ఆ నీరు అవసరం అనుకుంటే సుబ్రమైన గుడ్డతో వేరొక పరిశుభ్రమైన పాత్రలోనికి వడపోసుకోవాలని అన్నారు నీటి తొట్టెలను నీటి ట్యాంకులను శుభ్రం చేసుకోవాలని అన్నారు. మురికి నీటి నిలువలు మురికి కాలువలో వారానికి ఒకసారి వేస్తాయి లేదా కిరోసిన్ వేసుకోవాలని అన్నారు. ఇంటి పరచరాలలో పనికిరాని పగిలిపోయిన వాడని వస్తువులను కంటైనర్లను ఆగేసిన కొబ్బరి బోండాలు టీ కప్పులు బాధలు మొదలవి లేకుండా చేయడం ద్వారా వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూడాలని అన్నారు. దీనివల్ల దోమలు గుడ్లు పెట్టే అవకాశం లేకుండా పోతుందని అన్నారు. వేపాకు పొగను వేయడం వల్ల దోమలను నివారించవచ్చునని బంతి తులసి పుదీనా లాంటి మొక్కలను పెంచుకోవడం వలన వాటి నుండి వచ్చే ఘాటైన వాసనకు దోమలు ఇంటిలోనికి ప్రవేశించకుండా అరికట్టవచ్చునని అన్నారు. ప్రజలు ఈ జాగ్రత్తలు తీసుకుంటే దోమల బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకునే వీలుంటుందని వైద్య సిబ్బంది సూచిస్తున్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గ్రీవెన్స్-డే కార్యక్రమం

### పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** పాణ్యం నియోజకవర్గం, మాధవి నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్-డే కార్యక్రమంలో నిర్వహించారు అన్ని మండలాల నలుమూలల నుంచి తరలి వచ్చిన ప్రజల సమస్యలపై అర్జీలు స్వీకరించి, తక్షణమే ఆయా సమస్యలను పరిష్కరించి,మిగిలిన సమస్యలపై ప్రత్యేక దృష్టి సాధించి, నిరీ?త కాలవ్యవధిలో పరిష్కరించేందుకు వివిధ శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించిన పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రీవెన్స్-డే కార్యక్రమాన్ని మండల ప్రజలు ప్రతి ఒక్కరు వినియోగించుకోవచాలని తెలిపారు. గ్రీవెన్స్-డే లో అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలని పేర్కొన్నారు.



# ఆస్పత్రుల్లో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి





## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ఆస్పత్రుల్లో వైద్యులు రోగులకు అందుబాటులో ఉండి వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆదేశించారు.. శుక్రవారం పత్తికొండ మండలంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ.శ్యామ్ బాబు సందర్శించి, ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందరరేగా కలెక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద సర్జరీలు జరుగుతున్నాయా ? అని కలెక్టర్ సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.. ఫార్మసీ లో ఉన్న మెడిసిన్స్ ను పరిశీలిస్తూ మెడిసిన్స్ ఇచ్చే సమయంలో గడువు తేదీ చెక్ చేసుకొని ఇవ్వాలన్నారు..ఈ మధ్య స్పెషల్ గా చికెన్ గునియా, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు కేసులు ఏమైనా వచ్చాయా అని కలెక్టర్ వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు... ప్రతి రోజు ల్యాబ్ లో ఎన్ని పరీక్షలు జరుగుతుంటాయని కలెక్టర్ ల్యాబ్ సిబ్బందిని ఆరా తీశారు...అక్కడే ఉన్న స్కూల్ విద్యార్థి మౌనిక తండ్రితో కలెక్టర్ మాట్లాడుతూ పాప కి ఏమైంది అని అడిగి తెలుసుకొని, సరైన ట్రీట్మెంట్ తీసుకుని వెళ్లాలని కలెక్టర్ సూచించారు. జనరల్ వార్డు ను పరిశీలిస్తూ అక్కడే ఉన్న వైద్య సిబ్బందితో మాట్లాడుతూ ఏ ఏ కేసుల ద్వారా పేషెంట్ లు అడ్మిట్ అయ్యారు?? అని అడిగి తెలుసుకొని అక్కడే ఉన్న పేషెంట్ లతో కలెక్టర్ మాట్లాడి ట్రీట్మెంట్ ఏ విధంగా ఇస్తున్నారు?? ఏమైనా సమస్యలు ఉన్నాయా?? అని అడిగి తెలుసుకున్నారు.. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు. కార్యక్రమంలో పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, తహసిల్దార్ హుస్సేన్ సాహెబ్, ఎంపిడిఓ కవిత, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# పందికోన రిజర్వాయర్ కు సంబంధించి పెండింగ్ పనులు చేపట్టేందుకు రూ.210 కోట్లతో ప్రతిపాదనలను పంపాం





## ఈ ఏడాది కూడా అన్ని చెరువులను నింపి త్రాగునీటి సమస్య లేకుండా చేస్తాం.. జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** పందికోన రిజర్వాయర్ కు సంబంధించి పెండింగ్ పనులు చేపట్టేందుకు రూ.210 కోట్లతో ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు..శుక్రవారం పత్తికొండ మండలం దూదేకొండ సమీపంలో ఉన్న పందికోన రిజర్వాయర్ ను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ.శ్యామ్ బాబు పరిశీలించారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పందికోన రిజర్వాయర్ కు సంబంధించిన పెండింగ్ పనులు పూర్తి అయితే అదనంగా 40 వేల ఎకరాల భూమికి సాగునీరు అందించగలుగుతామన్నారు.. అదే విధంగా చుట్టుపక్కల గ్రామాల్లో తాగునీటి సమస్యను కూడా తీర్చవచ్చునని తెలిపారు. ఈ అంశం గురించి ముఖ్యమంత్రి ద ృష్టికి తీసుకొని వెళ్ళామని కలెక్టర్ తెలిపారు.. జిల్లాలో నిలిచిపోయిన ఆర్డీఎస్, వేదవతి ప్రాజెక్టు పనులను కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసిందని తెలిపారు... జిల్లాలో హెచ్ఎన్ఎస్ఎస్ కెనాల్ వెడల్పు పనులు పూర్తి చేశామని, గతంలో 2100 క్యూసెక్కుల నీటి సామర్థ్యం ఉన్న కాలువను 3500 క్యూసెక్కులు నీటి సామర్థ్యం పెంచేలా వెడల్పు చేయడం జరిగిందని తెలిపారు.. హంద్రీ నీవా నీటితో జిల్లాలోని చెరువులను పూర్తి స్థాయిలో నింపి, త్రాగునీరు సమస్య రాకుండా చేశామన్నారు. గత ఏడాది లాగానే, ఈ ఏడాది కూడా అన్ని చెరువులను నీటి తో నింపి త్రాగునీటి సమస్య లేకుండా చేస్తామని కలెక్టర్ తెలిపారు.. కార్యక్రమంలో పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ పాండురంగయ్య, ఈఈ గుణకర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ఎన్.ప్రసాద్ రావు, తహసిల్దార్ హుస్సేన్ సాహెబ్, ఎంపిడిఓ కవిత, డిఈఈ, ఏఈ లు తదితరులు పాల్గొన్నారు..

# కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల గైనిక్ విభాగంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల గైనిక్ విభాగం నందు ప్రపంచవ్యాప్తంగా ఆగస్టు మొదటి వారంలో వరకు జరుగు తల్లిపాల వారోత్సవాలు సందరరేగా గరవేతులు మరియు వారి బంధువులకు అవగాహన కల్పించడం జరిగినది ఇందులో తల్లిపాలలో మరియు తల్లికి కలిగే ప్రయోజనాలు తల్లిపాల ఆవశ్యకత గురించి వివరించడం జరిగింది అని అన్నారు.

**తల్లిపాల సంస్క ృతిని ప్రోత్సహిద్దాం** – దేశ వ్యాప్తంగా ప్రభుత్వ మరియు ప్రైవేటు ప్రసూతి ఆసుపత్రులలో ప్రసవిస్తున్న తల్లులకు సహకరించి తల్లి పాల సంస్కృతిని ప్రోత్సహిద్దాం అని అన్నారు. తల్లిపాలలో శిశువుకు మరియు తల్లికి కలిగే ప్రయోజనాలు అవశ్యకత గురించి వివరించారు.

**కేఎంసి ప్రిన్సిపల్, డా. చిట్టి నరసమ్మ మాట్లాడుతూ:** బిడ్డపుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలు ప్రారంభించడం, ప్రసూతి ఆసుపత్రులలో ప్రసవించే తల్లులు సంఖ్య, అందులో మొదటి గంటలోపే తల్లుల పాల సంస్క ృతి వలన తల్లులకు మరియు పిల్లలకు కలిగే ప్రయోజనాలను వివరించినట్టు తెలిపారు. తల్లిపాలు రెండు సంవత్సరముల వయస్సు వరకు (లేదా) వీలైనంత ఎక్కువ కాలం ఇప్పించడం ద్వారా పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్, డా.శ్రీరాములు, %×/జ జూ=మీ%, డా.వెంకటరమణ, గైనిక్ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి డా.సావిత్రి, గైనిక్ విభాగపు ప్రొఫెసర్, డా.వరలక్ష్మి, అసోసియేట్ ప్రొఫెసర్, డా.సుధారాణి, అసిస్టెంట్ ప్రొఫెసర్, డా.వెంకటనారాయణ, డా.సోమ శిల్ప, డా.రేవతి, డా.మల్లిక, డా.సుగుణ, మరియు అసోసియేట్ ప్రొఫెసర్, డా.శివబాల అసిస్టెంట్ ప్రొఫెసర్, డా.కిరణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ నగరాన్ని సాధిద్దాం





## నిర్మాణ రంగ వ్యర్థాల సేకరణ ప్రారంభం నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** నగర ప్రజల సహకారంతో స్వఛ్ఛ నగరాన్ని సాధిస్తామని కమిషనర్ పి.విశ్వనాథ్ అన్నారు. శుక్రవారం ఆయన యుకాన్ ప్లాజా వద్ద తొలి నిర్మాణపు వ్యర్థాల సేకరణను ప్రారంభించారు. అదేవిధంగా రాజ్‌విహార్ సమీపంలోని హంద్రీ ఒడ్డున ఎల్లమ్మ గుడి నుండి బుధవారపేట బ్రిడ్జి వరకు నిర్మాణం ఉన్న బండ్ రహదారిని నగరపాలక, జవనరుల శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో నిర్మాణ రంగ వ్యర్థాలను ఎక్కడబడితే అక్కడ పారేయడం కారణంగా పలు ప్రాంతాలు అపరిశుభ్రంగా మారుతున్నాయని, దీన్ని ద ృష్టిలో ఉంచుకుని శుక్రవారం నుండి నూతన విధానాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. నగర పరిధిలో ఎక్కడైనా నిర్మాణ రంగ వ్యర్థాలుంటే యజమానులు o91-9100030250 లేదా 08518-221847 నెంబర్‌లకు కాల్ చేసి తెలియజేయాలని, ప్రత్యేక సిబ్బంది వచ్చి వాటిని సేకరిస్తారని పేర్కొన్నారు. ట్రాక్టర్‌కి రూ.500/- టిప్పర్‌కి రూ.1,000/- చొప్పున రవాణా చార్జీలను చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు. వ్యర్థాలను జొహరపురం సి %డ% డి వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్‌కు తరలించి, పునర్వినియోగం ద్వారా ఇటుకలను తయారు చేయడం జరిగిందన్నారు. ఈ విధానానికి నగర ప్రజలు సహకరించాలని, సి %డ% డి వేస్ట్‌ను నగరపాలక వాహనాలకే అప్పగించాలని కమిషనర్ కోరారు. కార్యక్రమంలో సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇంచార్జీ ఎస్ఈ శేషసాయి, డిఈఈ క్రిష?లత, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, బిల్డింగ్ సూపర్వైజర్ మధుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.



## గుమ్మల లలిత నెట్ సెంటర్ ప్రారంభించిన ఎంఈఓ ఆంజనేయులు



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్ట్ 01** ఎమ్మిగనూరు పట్టణమందు ఖాదర్ బేగ్ కాలనీ, నియర్ ఓల్డ్ శారద కమిటీ స్కూల్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన గుమ్మల లలిత నెట్ సెంటర్ ను స్థానిక ఎంఈఓ ఆంజనేయులు ప్రారంభించారు. యువత టెక్నాలజీనితోపాటు వారి యొక్క నాలెడ్జ్ ని ఇంప్రూవ్ చేసుకుని ప్రజలకు సర్వీసులు ఇవ్వాలని యువతను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెటర్ ప్రసాద్ ,శావల బాలరాజు, గోపి, మహేష్ ,నాసిక్, సుగాన్, పరమేష్, కేశవ్ , మేకల నరసింహులు,విజయ్, శ్రీరామ్ మరియు స్థానిక యువత పాల్గొన్నారు

## బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం”



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 1** ఎమ్మిగనూరు నియోజవర్గం గోనెగండ్ల మండలం చిన్న మరివీడు గ్రామానికి చెందిన కురువ విజయలక్ష్మి (వయస్సు 49) గుండె సంబంధిత వ్యాధితో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్యులు ఆమెకు అత్యవసరంగా నాలుగు యూనిట్లు రక్తం అవసరమని తెలిపారు. కుటుంబ సభ్యులు ఆందోళనకు గురవుతున్న సమయంలో, అదే గ్రామానికి చెందిన బుట్టా రేణుక యూత్ సభ్యులు ఫోటోగ్రాఫర్ రఫీ, రంగా, రవి, నాయుడు తక్షణమే స్పందించి రక్తదానం చేశారు. ఈ సందరరేగా బుట్టా ఫౌండేషన్ సభ్యులు నాగలదిన్నె భాష మాట్లాడుతూ “ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఎవరు ఆపదలో ఉన్నా, మేము బుట్టా ఫౌండేషన్ తరఫున రాజకీయాలకు అతీతంగా స్పందిస్తాం. ప్రాణాపాయంలో ఉన్న వారికి రక్తదానం చేయడం మానవతా ధర్మంగా భావిస్తున్నాం” అని తెలిపారు.

## బనగానపల్లి లో డ్యూటీ లో ఉన్న కానిస్టేబుల్ పై చేయి చేసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి.

### నంద్యాల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు దాసరి చింతలయ్య.



**పల్లె వెలుగు నంద్యాల** బనగానపల్లెలో డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ పై చేయి చేసుకున్న వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని నంద్యాల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు దాసరి చింతలయ్య ఎస్పీని కోరారు . ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ బనగానపల్లిలోని ఒక ఆలయంలో ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి సోదరుడు భూపాల్ రెడ్డి డ్యూటీ లో ఉన్న కానిస్టేబుల్ తో వాగ్వాదం చేసి, అతని చెంపపై కొట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులపై చేయి చేసుకునే సంస్క ృతి ఎక్కువగా అయిపోయిందని దీనిపై పోలీసులు వెంటనే చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా డ్యూటీలో ఉన్న పోలీసులపై చేయి చేసుకోవడం ఒక బాధ్యతాయుతమైన వ్యక్తికి ఇది తగదని, నంద్యాల జిల్లా ఎస్పీ వెంటనే స్పందించి కానిస్టేబుల్ ను కొట్టిన వ్యక్తి ఎంతటి వారైనా చట్టం ముందర సమానమేని ఆయనపై తగిన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.

# పండుగ వాతావరణం లో పెన్షన్ పంపిణీ కార్యక్రమం

### నూతన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం.

### నియోజకవర్గం లో అర్హులైన వారందరికీ పెన్షన్లు అందజేత.



**ఆదోని పల్లె వెలుగు ఆగస్టు1.** రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అర్హులైన వారందరికీ కూడా కొత్త పెన్షన్లు మంజూరు చేయడం జరిగింది. ఆగస్టు ఒకటో తేదీన శుక్రవారం ఉదయం సచివాలయ అధికారులు కొత్తగా మంజూరైన పెన్షన్లను నియోజకవర్గం లో ఉన్న ఆయా మండలంలో గ్రామాలలో, పట్టణంలో తెలుగుదేశం పార్టీ నాయకుల సమక్షంలో లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా మండల పరిధిలోని నెట్టేకల్ గ్రామంలో టిడిపి నాయకులు మహేష్ యాదవ్ మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు ఆదేశాల మేరకు కొత్తగా మంజూరైన పెన్షన్లను లబ్ధిదారులకు అందించడం జరిగింది. అదేవిధంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ అర్హులందరికీ అందించడం జరిగింది. మహేష్ యాదవ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నత కోసమే తెలుగుదేశం ప్రభుత్వం పని చేస్తుందని, ప్రజల ఆర్థికంగా బలపడినప్పుడే ఆ రాష్ట్రం మరింత బలపడుతుందని నమ్మే వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని ఆయన తెలిపారు. రాబోయే కాలంలో కూడా అర్హులందరికీ కూడా పెన్షన్లు మంజూరు చేసేందుకు క ృషి చేస్తామని తెలిపారు. పింఛన్లు గాని, కొత్త ఇల్లు నిర్మాణం కోసం గాని గ్రామంలో ఉన్న అర్హులైన వారు నేరుగా సచివాలయాలకు వెళ్లి వారి పేర్లు నమోదు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం ఎవరు కూడా ఒక్క రూపాయి కూడా ఎవరికి ఇవ్వొద్దని తెలిపారు. సాంబ గల్ సచివాలయం వెలోరే శ్రీనివాసులు పాల్గొన్నారు. అదేవిధంగా కుప్పగల్ గ్రామాలలో కొత్తగా మంజూరైన పెన్షన్లను టిడిపి నాయకులు గోవర్ధన్, రవి, మరియు బిజెపి నాయకులు సూరి, వైస్ సర్పంచ్ తాయప్ప లు లబ్ధిదారులకు అందజేశారు. అదేవిధంగా పట్టణంలోని ఇంద్ర నగర్ లో టిడిపి ఇన్చార్జ్ రామక ృష? ఆధ్వర్యంలో కొత్త పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని కల్లుబావిలో టిడిపి నాయకులు నారాయణ ఆధ్వర్యంలో కొత్తగా మంజూరైన పెన్షన్లను లబ్ధిదారులకు అందజేశారు. పట్టణంలోని నారాయణ గుంతలో కాలనీలో టిడిపి ఇన్చార్జి కురువ మల్లికార్జున ఆధ్వర్యంలో పెన్షన్లను పంపిణీ చేయడం జరిగింది. మండలంలోని బైచిగేరి గ్రామంలో ధన సింగ్ ఆధ్వర్యంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పాడవగల్ గ్రామంలో రైతు సంఘం నాయకులు అయ్యన్న ఆధ్వర్యంలో కొత్త పెన్షన్లను పంపిణీ చేశారు.





# జిల్లా సమగ్రాభివృద్ధికి సీపీఐ ఆధ్వర్యంలో రాజీలేని పోరాటాలు .

## సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి రంగనాయుడు.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. జిల్లా సమగ్రాభివృద్ధికి సీపీఐ ఆధ్వర్యంలో రాజీలేని పోరాటాలు చేస్తామని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి రంగనాయుడులు పేర్కొన్నారు. నంద్యాల సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబాఫక్రుద్దీన్, నంద్యాల పట్టణ కార్యదర్శి ప్రసాద్ లతో కలసి వారు విలేకరుల సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా రామాంజనేయులు, రంగనాయుడులు మాట్లాడుతూ జూలై 30, 31 తేదీల్లో డోన్లో జరిగిన మహాసభల్లో పలు తీర్మానాలు చేశామని వారు వివరించారు. ఈ సందర్భంగా నూతనంగా జిల్లా కార్యదర్శిగా రంగనాయుడు సహాయ కార్యదర్శి లతోపాటు 11 మందితో కార్యవర్గాన్ని, 30 మందితో జిల్లా సమితిని ఏర్పాటు చేసినట్లు వివరించారు. నంద్యాల జిల్లా వ్యవసాయదారి జిల్లా అని కావున నంద్యాలలో వ్యవసాయ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే శ్రీశైలం రిజర్వాయర్ ముంపుకు గురైన వారికి 98 జీవో ప్రకారం ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే జిల్లా సమావేశాల్లో తీర్మానించిన తీర్మానాలను వారు వివరించారు. సిద్దేశ్వర అలుగునిర్మాణం చేపట్టి తీగల వంతెనకి బదులు బ్రిడ్జి బ్యారేజ్ నిర్మించి రాయలసీమ ప్రాజెక్టులకు నికర జలాలు కేటాయించాలని కోరారు. పోతిరెడ్డిపాడు నుండి గోరుకల్లు రిజర్వాయర్ వరకు ఎస్సార్ బీసీ వెంట స్లీవ్స్ ఏర్పాటు చేసి నంద్యాల జిల్లా రైతాంగానికి సాగునీరు అందించాలని అన్నారు. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ కారిడార్ లో స్థానిక యువతకు ఉపాధి 80 శాతం ఉపాధి, ఉద్యోగం కల్పించాలని, జిల్లాలో ప్రతి పేదవాడికి పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీల భాగంగా ఇంటి స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలగనూరు రిజర్వాయర్ మరమ్మత్తులకు నిధులు విడుదల చేసి మరమ్మత్తులు చేసి నందికొట్కూరు ప్రాంతానికి సాగునీరు, త్రాగునీరు అందించాలని, మల్యాల హంద్రీ నివా, సుజల స్రవంతి ద్వారా నందికొట్కూరు, డోన్ ప్రాంతాల్లో ఉన్న అన్ని చెరువులు నీళ్లు నింపాలని కోరారు. బనగానపల్లి నియోజకవర్గం కొలిమిగుండ్ల రాంకో సిమెంట్ ఫ్యాక్టరీలో భూములు కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని , వారి కుటుంబాలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, డోన్ లో మైనింగ్ కళాశాల, హార్టికల్చర్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తెలుగు గంగ మెయిన్ కెనాల కింద రుద్రవరం, ఆళ్లగడ్డ మండలంలో 90 వేల ఎకరాలకు సబ్ కెనల్ లైనింగ్ పంటకాలువలో ఏర్పాటు చేయాలని, ఆత్మకూరు మండల సిద్ధాపురం చెరువు నుండి కాలువల ద్వారా సాగునీరు అందించాలని,పంటల కాలువలు ఏర్పాటు చేయాలని, నంద్యాల ప్రాంతంలో కుందూ నది పరిహారక




ప్రాంతంలో వరద కట్ట నిర్మాణం చేపట్టాలని, నందమూరి నగర్ ఓవర్ బ్రిడ్జి పనులు పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని తెలిపారు. కరోనా సందర్భంగా రద్దయిన ప్యాసింజర్ రైళ్లను పునరుద్ధరించాలని, ఎక్స్ప్రెస్ రైళ్లను బేతంచెర్ల, పాణ్యం చోట్ల ఆపాలి, కర్నూలు నుండి డోన్ మీదుగా విజయవాడ విశాఖపట్నం వరకు ఎక్స్ప్రెస్ రైలు నడపాలని, మహిళలకు రక్షణ కల్పించే విధంగా గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాలను ఏర్పాటు చేయాలని, నంద్యాల పట్టణంలో మహిళలకు స్వయం ఉపాధికి టెక్స్టైల్ పార్క్ ఏర్పాటు చేసి సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ శిక్షణ కల్పించాలని అన్నారు. పాములపాడు మండలం బానకచెర్ల భానుముక్కల గుండాలనట్టు గ్రామ ప్రజలకు ఇల్లపట్టాలు ఇవ్వాలని, మహానంది మండలం అబ్బిపురం గ్రామ గిరిజన కాలనీకి ఐటీడీఏలో చేర్పించి మౌలిక వసతులు కల్పించాలని, ప్యాపిలి మండలంలో అగ్నిమాపకేంద్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నందికొట్కూరు ప్రాంతంలో 30 పడకల హాస్పిటల్ ను 100 పడకల హాస్పిటల్ గా అభివృద్ధి చేయాలని తీర్మానించినట్లు వారు వివరించారు.

# నడిగడ్డ ఐదవ వార్డు నబి నగర్ లో కొత్త పింఛన్ల పంపిణీ .



పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల పట్టణంలోని స్థానిక నడిగడ్డ, నబి నగర్ లో కొత్త పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు, శుక్రవారం న్యాయ, మైనారిటీ శాఖ మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్, ఎన్.ఎం.డి ఫిరోజ్ ఆదేశాల మేరకు 12 కొత్త పెన్షన్లు టిడిపి ఇన్చార్జ్ అజీమ్ ఆధ్వర్యంలో నడిగడ్డ ఐదవ వార్డు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ దారులకు సచివాలయం సిబ్బందులతో కలిసి పింఛన్లు అందజేశారు. వీరితోపాటు నడిగడ్డ టిడిపి ఇంచార్జ్ అజీమ్, బూత్ ఇన్చార్జులు హాజీ సలాం, ఫరూక్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# 21 వ వార్డు బెన్నీ కాంప్లెక్స్ లో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ చేసి వార్డులోని సమస్యలను తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్.



నంద్యాల ప్రతినిధి:: ఆగస్టు:01 (పల్లె వెలుగు) స్థానిక నంద్యాల పట్టణంలోని 21 వ వార్డు బెన్నీ కాంప్లెక్స్ లో ఉదయం 6 మున్సిపల్ కమిషనర్ చేతుల మీదుగా ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ చేయడం జరిగింది. అనంతరం బెన్నీ కాంప్లెక్స్ వార్డు లోని ప్రజలతో మమేకమై స్వయంగా సమస్యలను అడిగి కాలువలు గత 15 సంవత్సరాలుగా కాల్వ నిర్మాణం జరిపించాలని కోరగా అతి త్వరలోనే నూతన కాల్వను నిర్మించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అలాగే, కుళాయిలకు నీళ్లు నిరీ?త సమయానికి వస్తున్నాయా లేదా అంతేకాకుండా వర్షాకాలం ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకొని ముందు జాగ్రత్త చర్యగా, డెంగ్యూ మరియు మలేరియా లాంటి అంటువ్యాధులు ప్రబలకుండా, దోమలను నివారణకు తగిన చర్యలు పెట్టుకొని దోమలకు అలాగే దోమల సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సెంట్రీ విభాగం పట్టణ శానిటేషన్ ఇన్స్పెక్టర్ జె లక్ష్మీనారాయణ, మేస్త్రి భాస్కర్ రెడ్డి అటెండర్ సుబ్బరాయుడు పాల్గొన్నారు.

# సంక్షేమ హాస్టల్లను ప్రజా ప్రతినిధులు ఉన్నతాధికారులు పర్యవేక్షించాలి

## ఆదోని డెమొక్రటిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్.




ఆదోని పల్లె వెలుగు ఆగస్టు1 ఆదోని డివిజన్ లోని ఎస్సీ,బీసీ సాంఘిక సంక్షేమ హాస్టల్ లను సబ్ కలెక్టర్ మరియు ప్రజా ప్రతినిధులు తనిఖీలు చేయాలి,హాస్టల్ లో నెలకొన్న సమస్యలను తెలుసుకోవాలని డీఎస్ఎఫ్ విద్యార్థి సంఘంగా డిమాండ్ చేస్తున్నాము తెలిపారు. అనంతరం ఆర్ట్స్ కళాశాలలో లైబ్రరీ ఆవరణములో ఏర్పాటుచేసిన పత్రికా విలేకరుల సమావేశంలో డి ఎస్ ఎఫ్ డివిజన్ అధ్యక్షుడు చిన్న మండల అధ్యక్షుడు దానిల్ మాట్లాడుతూ ఆదోని డివిజన్ లో ఎస్సీ, బీసీ సాంఘిక సంక్షేమ హాస్టల్ లో అధికారులు తనిఖీలు చేపట్టాలని డి ఎస్ ఎఫ్ విద్యార్థి సంఘంగా డిమాండ్ చేస్తున్నామన్నారు. కొన్ని హాస్టల్ లో మంచినీటి సౌకర్యం గాని మెనూ ప్రకారం అన్నం పెట్టకపోవడం ఇలా కొన్ని హాస్టల్లో జరుగుతున్నాయి. విద్యార్థులు మా దృష్టికి తీసుకురావడం జరిగింది.కావున విద్యార్థులకు నాణ్యత మైన భోజనం అందించాలి అలాగే హాస్టల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి. ఒకసారి అధికారులు ప్రజా ప్రతినిధులు విద్యార్థుల వైపు కన్నెత్తి చూసి హాస్టల్లో ఉన్న విద్యార్థుల సమస్యలు గురించి తెలుసుకోవాలని మరొక్కసారి తెలియజేస్తున్నాము అన్నారు.ఈ కార్యక్రమంలో డి ఎస్ ఎఫ్ నాయకులు వినోద్ కిరణ్ రమేష్ అభిరామ్ జగదీష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# జూనియర్ కళాశాలలో అవగాహన సదస్సు



బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు1: బండి ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్సై జగన్మోహన్ విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. చిన్న వయసులో మత్తు పదార్థాలను తీసుకోవడం వల్ల వాటి వల్ల ఏర్పడే దుష్పరిణామాలను గురించి వివరించారు. ట్రాఫిక్ నియమ నిబంధనల గురించి కూడా వివరించారు. మైనర్ విద్యార్థులు ద్విచక్ర వాహనాలు నడప రాదని అలా నడిపితే పోలీస్ శాఖ పరంగా ఎలాంటి చర్యలు తీసుకుంటామో అన్న విషయాలను గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు.

**11 క్వార్టర్ బాటిళ్లు స్వాధీనం** బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న సింగవరం గ్రామంలో శుక్రవారం సాయంత్రం వెంకట్ నాయుడు అనే వ్యక్తి వద్ద 11 క్వార్టర్ బాటిల్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ జగన్మోహన్ తెలిపారు. ఈ మేరకు వెంకట నాయుడు పై కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

# 14 సంవత్సరాల తర్వాత పోలీసు కొలువులకు దొర్నిపాడు యువకులు





దొర్నిపాడు ఆగస్టు1 పల్లె వెలుగు న్యూస్ పోలీసు ఉద్యోగా లు పొందిప్రజలకు సేవలు చెయ్యాలనే సంకల్పంతో దొర్నిపాడు గ్రామం మండలంలోని యువకులు కంకణం కట్టుకొని ప్రభుత్వం నిర్వహించే ప్రతి అర్హత పరీక్షలకు హాజరైయ్యేవారు 2011 లో నిర్వహించిన అర్హత పోలీస్ పోటీ పరీక్షల్లో దొర్నిపాడు గ్రామం నుండి ఏడు మంది యువకులు పోలీసు ఉద్యోగాలు పొందారు అప్పటినుండి ఇప్పటివరకు ప్రభుత్వం నిర్వహించిన పోలీస్ పోటీ పరీక్షలలో ఎవరు కూడా ఎంపిక కాలేదు, అయితే 14 సంవత్సరాల తర్వాత దొర్నిపాడు నుండి ఐదు మంది సివిల్ పోలీసు కానిస్టేబుల్ గ6 మంది ఏ,పీ,ఎస్పీ కానిస్టేబుల్ గా ఎంపికయ్యారు ఎంపికైన విద్యార్థులు పగడాల సురేష్, రమేష్ ,లింగన్న ,మహేష్ బ్రహ్మనంద రెడ్డి ,అమీర్, సుభాని రూపాస్ ,లుమాట్లాడుతూ పోలీసులు గా ప్రజలకు సేవ చేయాలనే సంకల్పం, మా కల నెరవేరినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు, ఎలాంటి అన్యాయాలు అక్రమాలకు పాల్పడకుండా నీతి నిజాయితీగా విధులు నిర్వహించి ప్రజల ఆదరాభిమానాలను పొందుతామని వారు తెలిపారు

# జర్నలిస్టులకు కొత్త అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలి

**- ఇళ్లస్థలాలు కూడా వెంటనే ఇవ్వాలి**

**- ఆగస్టు 5న జర్నలిస్టుల డిమాండ్స్ డే**

**- జయప్రదం చేయాలని ఏపీయూడబ్ల్యూజే పిలుపు**



కర్నూలు ప్రతినిధి. ఆగస్ట్ 01 . (పల్లె వెలుగు ):కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచినా అర్హులైన జర్నలిస్టులకు నేటికి కొత్త అక్రిడేషన్లు ఇవ్వలేదని, మూడు నెలలకు ఒక్క సారి పొడిగిస్తూ వస్తూనే ఉందని, ఈ సారి పొడిగించకుండా కొత్త అక్రిడేషన్లు ఇవ్వాలని ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోరంట్ల కొండప్ప, జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎన్వీ సుబ్బయ్య, జిల్లా సలహాదారులు వైవీ క్రిషా?రెడ్డి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఈ.ఎన్.రాజు, కే శ్రీనివాస్ గౌడ్, ఐజేయూ జాతీయ సమితి సభ్యులు కే నాగరాజు, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర సమితి సభ్యులు మధుసుధన్ గౌడ్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి సుంకన్న, కోశాధికారి అంజి, జిల్లా ఉపాధ్యక్షుడు దస్తగిరి, జిల్లా సహాయ కార్యదర్శులు అవినాష్, వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు మధు డిమాండ్ చేశారు. శుక్రవారం వారు మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పని చేస్తుందని ఆశించామున్నారు. అయితే ఆశించిన స్థాయిలో లేదన్నారు. ముఖ్యంగా కొత్త అక్రిడేషన్లు ఇవ్వడంలో వాయిదాల మీద వాయిదాలు వేస్తూ పోతుందన్నారు. గత ప్రభుత్వ విధానాల వల్ల ఎంతో మంది అర్హులైన జర్నలిస్టులు అక్రిడేషన్ సౌకర్యం కోల్పోయారని, ఈ ప్రభుత్వం రాకతో అందరికీ కొత్త అక్రిడేషన్లు వస్తాయని ఆశించారన్నారు. అయితే ఏడాది పూర్తి అయినా కొత్త అక్రిడేషన్లు ఇవ్వకుండా పొడిగిస్తూ వస్తోందన్నారు. దీంతో అర్హత ఉండి కూడా చాలా మంది అక్రిడేషన్లకు నోచుకోలేక పోతున్నారన్నారు. ప్రధానంగా హెల్త్ కార్డు కు దరఖాస్తు చేసుకోవాలి అంటే అక్రిడేషన్ కావాల్సి వస్తోందన్నారు. కనుక ప్రభుత్వం వెంటనే స్పందించి ఇంకా పొడిగించకుండా కొత్త అక్రిడేషన్లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే జర్నలిస్టులకు యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ పథకాన్ని తిరిగి పునరుద్ధరించాలని, యాంటీ అటాక్ కమిటీలు వెంటనే వేయాలని కోరారు. అలాగే జర్నలిస్టుల కు ఇళ్ల స్థలాలు అందని ద్రాక్షగా మారాయన్నారు. గతంలోని ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇస్తామని జీవో లు విడుదల చేయడం, తీరా ఎన్నికల కోడ్ రావడం తో ఇళ్ల స్థలాల అంశం మరుగున పడుతూ వస్తోందన్నారు. ఈ సారి అలా కాకుండా కూటమి ప్రభుత్వం మానిఫెస్టో లో పేర్కొన్న విధంగా జర్నలిస్టులకు ఎన్నికల సమయంలో కాకుండా తక్షణమే ఇళ్ల స్థలాలు ఇవ్వడంతో పాటు ఇంటి నిర్మాణానికి కూడా సహకరించాలని డిమాండ్ చేశారు. దీరికాలికంగా ఎదుర్కొంటున్న జర్నలిస్టుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరుతూ.. ఆగస్టు 5న జర్నలిస్టు డిమాండ్స్ డే నిర్వహించాలని రాష్ట్ర కమిటీ ఆదేశించిందన్నారు. కనుక జర్నలిస్టులు అన్ని కేంద్రాల్లో పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# భారతీయులకు 10 లక్షల ఉద్యోగాలు.. మాతో కలవండి: బలూచిస్థాన్ నేత కీలక ప్రతిపాదన

భారతీయులకు 10 లక్షలకు పైగా ఉద్యోగాలు కల్పిస్తామంటూ పాకిస్థాన్ లోని బలూచిస్థాన్ నుంచి ఓ కీలక ప్రతిపాదన వచ్చింది. బలూచిస్థాన్ ను ఓ దేశంగా పేర్కొంటూ, తమ దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరుతూ ప్రముఖ బలూచ్ మానవ హక్కుల పరిరక్షకుడు మీర్ యార్ బలూచ్, భారత ప్రభుత్వ, ప్రైవేట్ రంగ కంపెనీలకు శుక్రవారం ఓ లేఖ రాశారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రజాస్వామ్య దేశంగా, సాంకేతిక శక్తిగా ఉన్న భారత్.. బలూచిస్థాన్ అభివృద్ధికి అత్యంత సహజమైన, నమ్మకమైన భాగస్వామి అని ఆయన తన లేఖలో పేర్కొన్నారు. దక్షిణాసియా, మధ్యప్రాచ్యం, మధ్య ఆసియా కూడలిలో ఉన్న బలూచిస్థాన్.. భౌగోళికంగా, ఆర్థికంగా అత్యంత కీలకమైన ప్రాంతమని మీర్ యార్ తెలిపారు. అరేబియా సముద్రం వెంబడి 1,000 కిలోమీటర్లకు పైగా తీరప్రాంతం, కీలకమైన సముద్ర వాణిజ్య మార్గాలకు దగ్గరగా ఉండటం వల్ల ఇది మధ్య ఆసియా, ఐరోపా, మధ్యప్రాచ్యానికి సహజమైన ముఖద్వారంగా ఉందని వివరించారు. ఈ ప్రాంతంలో ట్రిలియన్ల డాలర్ల విలువైన అరుదైన ఖనిజాలు, బంగారం, రాగి, చమురు, బొగ్గు, లిథియం, సహజ వాయువు నిక్షేపాలు ఉన్నాయని గుర్తుచేశారు.అపారమైన సంపద ఉన్నప్పటికీ, దశాబ్దాల దోపిడీ, ఆక్రమణల కారణంగా తమ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్వేచ్ఛా, సార్వభౌమ బలూచిస్థాన్ గణతంత్రం సమగ్ర అభివృద్ధిని కాంక్షిస్తోందని, వ్యూహాత్మక భాగస్వామ్యాల ద్వారా ఆర్థిక పరివర్తన తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఒక కొత్త దేశాన్ని నిర్మించే ఈ అదుతే అవకాశంలో భారత నిపుణులు పాలుపంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. తమ దీరకాలిక అభివృద్ధి ప్రణాళికలో భాగంగా 30కి పైగా కీలక రంగాల్లో భారత నిపుణులకు 10 లక్షలకు పైగా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని మీర్ యార్ బలూచ్ వెల్లడించారు. ఆటోమొబైల్ రంగంలో 40,000, ఏరోస్పేస్లో 10,000, రైల్వేలు, రైళ్ల తయారీలో 20,500, పునరుత్పాదక ఇంధన రంగంలో 60,000 ఉద్యోగాలు ఉంటాయని ఉదాహరణగా పేర్కొన్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా భారత్కు కేవలం వాణిజ్య ప్రయోజనాలే కాకుండా వ్యూహాత్మక భద్రత, ఇంధన భద్రతతో పాటు శాంతి కూడా లభిస్తుందని ఆయన స్పష్టం చేశారు.

# ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అనుబంధం మూడవ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి.




పల్లె వెలుగు నంద్యాల రూరల్. ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం 3వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ నంద్యాల జిల్లా లో సిపిఐ కార్యాలయం నందు ఆశా కార్య కర్తల సమావేశం నిర్వహిం చడం జరిగినది. ఈసమావేశం ఏఐటియుసి పట్టణ కార్యదర్శి కా శ్రీనివాసు అధ్యక్షతన జరిగినది . ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేదవతి హాజరయ్యారు. ఈసమావేశానంతరం మహాసభల కరపత్రాలను విడుదల చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు, ఆశా యూనియన్ నాయకులు మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షురాలు సుశీలమ్మ, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్పిపిజి హై స్కూల్ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు పంపిణీ





నంద్యాల . ఆగస్ట్ 01 . (పల్లె వెలుగు ):నంద్యాల భాను రూరల్ అండ్ అర్బన్ రీసెర్చ్ డెవలప్ మెంట్ సోసైటీ వ్యవస్థాపకుడు లయన్ దనాల రవికాంత్ బాబు ఆధ్వర్యంలో 10వ తరగతి అత్యున్నత ప్రతిభ కనపరిచిన ఎస్పిపిజి హై స్కూల్ విద్యార్థులకు ప్రశంస పత్రం, 500 రూపాయలు పారితోశకం, భాను సంస్థ షీల్డ్, మేడల్ తో విద్యార్థులను సత్కరించారు.హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు జీవలతమ్మ , భాను సంస్థ అధ్యక్షులు లయన్ రవికాంత్ బాబు , కమిటీ చైర్మన్ మల్లెల జ్యోతి, విద్యార్థులను సత్కరించాడం జరిగింది.భాను రూరల్ అండ్ అర్బన్ రీసెర్చ్ డెవలప్ మెంట్ సోసైటీ వ్యవస్థాపకుడు లయన్ దనాల రవికాంత్ బాబు ను సన్మానించారు.ఈ కార్యక్రమం లో పాల్గొన్న సభ్యులు శెట్టి భాస్కర్, వరప్రసాద్, ప్రసాద్ శర్మ, పాస్టర్ షాలేమ్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# 7734 మంది రైతు కుటుంబాలకు 5.38 కోట్ల లబ్ధి




బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 1: అన్నదాత సుఖీభవ పథకం ద్వారా బండి ఆత్మకూరు మండలంలో 7734 మంది రైతు కుటుంబాలకు 5 కోట్ల 38 లక్షల రూపాయలు లబ్ధి పొందుతాయని మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తెలిపారు. మొదటి విడతలో రాష్ట్ర వాటగా ఒక్కో రైతుకు 5000 చొప్పున నేరుగా రైతులు ఖాతాలో 2000 తో కలిపి మొత్తం 7000 ప్రతి రైతు కుటుంబానికి జమ కానున్నదని తెలిపారు. ఒక్కో రైతు కుటుంబానికి కేంద్రం సాయంతో కలిపి ఏడాదికి 20,000 అనగా కేంద్రం ఇచ్చే 6000 సాయంతో కలిపి రాష్ట్ర ప్రభుత్వం మరో 14 వేల రూపాయలు ఇవ్వనున్నదని తెలిపారు. మొదటి రెండో విడతల్లో ఐదేసి వేలు చొప్పున మూడో విడత 4000 చొప్పున రాష్ట్ర ప్రభుత్వం అందించనున్నదని తెలిపారు. దీంతో ఆగస్టు 2న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఒక్కో రైతుకు 7000 జమ చేస్తాయని అన్నారు. మరోవైపు అన్నదాత సుఖీభవ కు సంబంధించి 38 గ్రీవెన్స్ నమోదు కాగా 38 దరఖాస్తులను పరిష్కరించామని ఏవో పవన్ కుమార్ తెలిపారు. ఈ పథకం పై సందేహాలనువృత్తి కోసం 155251 టోల్ ఫ్రీ నెంబర్ అందుబాటులో ఉన్నదని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారి వివరించారు.

# బ్యాంక్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ.

**దొంగతనాలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలి.**
**మీ బ్యాంకుల సీసీటీవీ కెమెరా డేటాను క్లౌడ్ స్టోరేజ్ లో నిక్షిప్తం చేసేలా చర్యలు తీసుకోవాలి.**
**అత్యవసర కాల్స్ నంబర్లు, మీ బ్యాంకులకు సంబంధించిన టోల్ ఫ్రీ నెంబర్లను స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించాలి.**
**నేర నియంత్రణే లక్ష్యంగా పోలీస్ అధికారులు బ్యాంకులను సందర్శించి భద్రతా ప్రమాణాలు తనిఖీ చేయాలి. జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ .**




పల్లె వెలుగు నంద్యాల. బ్యాంకుల భద్రతా ప్రమాణాల పై జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ జిల్లాలోని అన్ని బ్యాంకుల మేనేజర్లతో నేడు జిల్లా పోలీసు కార్యాలయంలోని మీటింగ్ హాల్ నందు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఆంధ్రప్రదేశ్ లోని పలు జిల్లాలలో మరియు మధ్యప్రదేశ్,హర్యానా, తమిళనాడు పలు రాష్ట్రాలలో జరిగిన బ్యాంక్ దొంగతనాల గురించి తెలియజేస్తూ అలాంటి సంఘటనలు నంద్యాల జిల్లాలో జరగకుండా బ్యాంక్ అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పలు సూచనలు చేశారు. ప్రతి బ్యాంకు అదికారులు మీ బ్యాంకు ప్రవేశ/ నిష్క్రమణ మార్గాలు, చుట్టుపక్కల పరిసరాలు కనిపించేలా సీసీటీవీ కేమరాలను అమర్చడమే కాకుండా ఏటీఎం ల వద్ద 24%శ%7 పనిచేసే డే అండ్ నైట్ రికార్డు అయ్యే ద ృశ్యం స్పష్టంగా కనపడేలా అత్యాధునిక హెచ్ డి కెమెరాలను అమర్చుకోవాలి అన్నారు. వాటి డేటా క్లౌడ్ స్టోరేజ్ లో నిక్షిప్తం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

నగదు రవాణా సమయంలో శిక్షణ పొందిన లైసెన్స్ కలిగిన ఆయుధం ఉన్న గార్డులను నియమించాలన్నారు. బ్యాంకు అనుసంధానంగా పనిచేసే గార్డు నుండి సిబ్బంది వరకు వారి వివరాలు తెలిసి ఉండాలని ఆయన సూచించారు.మీ బ్యాంక్ నందు అత్యవసర కాల్ నెంబర్లు మరియు సైబర్ క్రైమ్ కు సంబందించిన హెల్ప్ లైన్ నెంబర్లను స్పష్టంగా ప్రదర్శించాలని తెలిపారు.ఏదైనా అనుకోని సంఘటన జరిగినప్పుడు నియమించబడిన బ్యాంకు అధికారులకు,సంబందిత పోలీసు స్టేషన్ కు కాల్ చేసే సౌకర్యంతో కూడిన భద్రతా అలారం వ్యవస్థ ను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.సెక్యూరిటీ మరియు ఫైర్ సెక్యూరిటీ పరికరాల పనితీరును క్రమం తప్పకుండా తనిఖీ చేసుకోవాలని తెలిపారు.బ్యాంకు ఉద్యోగులకు మరియు ప్రీమియం కస్టమర్లకు తరచుగా శిక్షణా తరగతులు మరియు మాక్ డ్రిల్స్ ద్వారా భద్రత యొక్క వివిధ అంశాలపై అవగాహన కల్పించాలని అన్నారు.కొందరి ఖాతాదారుల ఖాతాలలో అతి పెద్ద మొత్తాలలో లావాదేవీలు జరిగినప్పుడు బ్యాంకు అధికారులు అప్రమత్తంగా ఉంటూ సైబర్ నేరగాళ్ల గురించి ఖాతా దారులను అప్రమత్తం చేయాలన్నారు.లోన్ యాప్స్ , ఫిషింగ్ ఈమెయిల్స్, ఓటిపి ఫ్రాడ్స్, ఏపీకే ఫైల్స్, డిజిటల్ ఫ్రాడ్స్, ఇన్వెస్టిమెంట్ ఫ్రాడ్స్ గురించి ఖాతాదారులకు బ్యాంకులలో హెచ్చరిస్తూ, సైబర్ మోసాల గురించి తెలియజేస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించాలన్నారు.జిల్లాలోని పోలీసు అధికారులందరూ మీ పోలీస్ స్టేషన్ పరిధిలోని బ్యాంకులను నెలకు ఒక్కసారైనా సందర్శించి సెక్యూరిటీ పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి బ్యాంక్ అధికారులతో మాట్లాడాలని ఆదేశాలు జారీ చేశామన్నారు.

ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే తక్షణ సహాయం కొరకు 1930 టోల్ ఫ్రీ నెంబర్ తో పాటు ఈ క్రింది బ్యాంకుల యొక్క టోల్ ఫ్రీ నంబర్ల ద్వారా కూడా సహాయం పొందవచ్చు అని తెలిపారు.

**బ్యాంకుల టోల్ ఫ్రీ నెంబర్లు.**

1). యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 1800222242
2). ఐ డి బి ఐ బ్యాంక్ 18002094324.
3). ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ 18004252045.
4). కెనరా బ్యాంక్
18001030.
5). హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ 18002600.
6). స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 18001234.
7). ఐ సి ఐ సి బ్యాంక్ 18002662.
8). బ్యాంక్ ఆఫ్ ఇండియా 18001031906. నంబర్లను నమోదు చేసుకొని అవసరం వచ్చినప్పుడు టోల్ ఫ్రీ నెంబర్లను ఖాతాదారులు వాడుకోవాలని ఎస్పీ తెలిపారు.

# శాంతిరాం ఇంజినీరింగ్ కాలేజీలో క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్




నంద్యాల . ఆగస్ట్ 01 . (పల్లె వెలుగు ):శాంతిరాం ఇంజినీరింగ్ కాలేజ్, నంద్యాల లో ప్రముఖ ఐటీ సంస్థ ఇన్స్నిక్ ఇంటిగ్రేటెడ్ సొల్యూషన్స్, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌ను విజయవంతంగా నిర్వహించారు.ఈ సందరరేగా సంస్థ సీఈఓ మరియు ఎండీ చెన్నా రాయుడు ప్రీ–ప్లేస్‌మెంట్ టాక్ లో మాట్లాడుతూ, "ఇన్స్నిక్ సంస్థను 2018లో స్థాపించాం. ప్రస్తుతం సంస్థలో 100 మందికిపైగా ఉద్యోగులు పనిచేస్తున్నారు. భవిష్యత్తులో ఈ సంఖ్యను 250కి పెంచే ఉద్దేశ్యంతో మేము విస్తరణ పనుల్లో ఉన్నాము" అని తెలిపారు.ఈ క్యాంపస్ డ్రైవ్‌లో మొత్తం 7 మంది విద్యార్థులు ఎంపిక చేయబడ్డారు. ఎంపికైన విద్యార్థులు మొదటగా 3 నుండి 6 నెలలపాటు ఇంటర్న్‌షిప్ చేస్తారు. ఈ ఇంటర్న్‌షిప్ సమయంలో వారికి నెలకు రూ.15,000 స్టైఫండ్ ఇవ్వబడుతుంది. ఇంటర్న్‌షిప్ పూర్తి చేసిన తరువాత వారికి రూ.3.6 లక్షల వార్షిక ప్యాకేజీతో రెగ్యులర్ ఉద్యోగ అవకాశం కల్పించబడుతుంది. ఈ సంస్థ ఒక సర్వీస్ మరియు ప్రొడక్ట్ డెవలప్‌మెంట్ కంపెనీగా సేవలు అందిస్తుంది.ఈ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌కు ఇన్స్నిక్ సంస్థ తరఫున హాజరైనవారు:కె. లోకేశ్ %--% డెలివరీ మేనేజర్కె. ఫణి %--% టాలెంట్ ఆక్విజిషన్ధీరజ్ %--% ప్రొడక్ట్ ఓనర్.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో క ృషి చేసిన శాంతిరాం ఇంజినీరింగ్ కాలేజ్ అధికారులు: డేవిడ్ %--% డీన్, కెరీర్ డెవలప్‌మెంట్ సెల్ కిషోర్ %--% ప్లేస్‌మెంట్ ఆఫీసర్, రాజేష్ %--% డైరెక్టర్, ప్లేస్‌మెంట్స్,సురేంద్ర, శ్రీ సాయి ఫణి, శ్రీ సీతారాం %--% ప్లేస్‌మెంట్ కోఆర్డినేటర్లు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ, సంస్థ ప్రతినిధులకు మరియు ప్లేస్‌మెంట్ టీమ్‌కు హ ృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

# నూతన కంప్యూటర్ ఇన్స్టిట్యూట్ ప్రారంభోత్సవం

**ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసిన బిజెపి కర్నూలు జిల్లా అధ్యక్షులు అక్కమ్మ తోట రామకృష్ణ**



ఆదోని పల్లె వెలుగు ఆగస్టు 1 ఈరోజు కౌతాళం మండల కేంద్రంలోని శంకబేరి రాజు నూతనంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ షాపు ఓపెనింగ్ కు ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి కర్నూలు జిల్లా అధ్యక్షులు అక్కమ్మ తోట రామక ృష? ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు విజయ్ మరియు రమేష్,లింగన్న,దుర్గ,టిడిపి నాయకులు రాజబాబు, జనసేన నాయకులు చిన్న, రాంబాబు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆదోని నియోజకవర్గం లో 500 కొత్త పెన్షన్లు మంజూరు

**ఆదోని నియోజకవర్గం మండగిరి గ్రామ పంచాయతీలో 15 కొత్త పింఛన్ పంపిణీ.**



ఆదోని పల్లె వెలుగు ఆగస్టు 1 రాష్ట్ర ప్రభుత్వం ఆదరణ పథకంలోని భాగంగా పేద మరియు అర్హతులైన వ ృద్ధులు వికలాంగులు తదితరులకు కొత్త పెన్షన్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నైపద్యంలో తాజాగా అర్హత సాధించిన లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ ఈరోజు నుండి ప్రారంభమైంది.ఈ కార్యక్రమంలో నాగమ్మ అనే మహిళ కు కొత్త పింఛన్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర టిడిపి కార్యనిర్వక కార్యదర్శి మరి ఆదోని మాజీ టిడిపి ఇంఛార్జి శ్రీమతి గుడిసె ఆది క ృష?మ్మ పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో బిజెపి నాయకులు విట్టా రమేష్, మధుసూదన్ శర్మ, టిడిపి సీనియర్ నాయకులు బుద్ధారెడ్డి, మాజీ ఎక్స్ ఎంపీపీ మురళి,మండగిరి బాబురావు , శ్రీనివాస్ చౌదరి మైనార్టీ నాయకులు శాదిక్ వలి, నాగేంద్ర,దేవేంద్ర, నాయక్ ప్రకాష్ నగేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.గ్రామ పంచాయతీ పరిధిలో బామ్మ నూతన పెన్షన్ 6,000 రూపాయలు అమలు కావడంతో పంచాయతీ సెక్రటరీ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మరియు పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ శీన మరియు సచివాలయ సిబ్బంది ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఆదెప్ప టిడిపి జనసేన బిజెపి కూటమి నాయకులు కలిసి ఈరోజు బామ్మకు నూతన పెన్షన్ అందజేశారు.

# కూడు గూడు లేక గిరిజనుల అవస్థలు.




**గిరిజనులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలి.**
**జిపిఎస్ జాతీయ అధ్యక్షుడు, మాజీ రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్.**
**తిరుపతి ప్రెస్ క్లబ్ లో గిరిజన ప్రజా చైతన్య యాత్ర వాల్ పోస్టర్ల ఆవిష్కరణ.**
**గిరిజన హక్కుల పరిరక్షణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలి.**

పల్లె వెలుగు నంద్యాల. స్వతంత్రం వచ్చి నేటికీ 78 సంవత్సరాలు కావస్తున్న కూడు గూడు లేక గిరిజనులు నానా అవస్థలు పడుతున్నారని,రాష్ట్రంలోని మైదాన ప్రాంత గిరిజనులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించి, గిరిజన హక్కుల పరిరక్షణకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు క ృషి చేయాలని ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు మాజీ ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ అన్నారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్లో గిరిజన ప్రజా చైతన్య యాత్ర వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ.దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు కావస్తున్న నేటికీ రాష్ట్రంలోని లక్షలాదిమంది గిరిజనులకు కనీసం కూడు గూడు నీడ లేక పరితపిస్తున్నారని, ఇప్పటికీ రేషన్ కార్డు, ఆధార్ కార్డు లేక దుఠరేమైన జీవితాలు జీవిస్తున్నారని అన్నారు. ఆధార్ కార్డు లేకపోవడం వల్ల ప్రభుత్వ సంక్షేమ ఫలాలకు దూరం అవుతున్నారని అన్నారు. అంతేకాకుండా గిరిజన జాతీ అభివ ృద్ధికి ప్రతి ఏటా ప్రభుత్వాలు కేటాయించే కోట్లాది రూపాయలు నిధులను దారి మళ్లించకుండా వినియోగించబడాలంటే చట్టసభలలో గిరిజనుల తరఫున ప్రాతినిత్యం వహించే వ్యక్తి ఉండాలన్నారు. అందుకొరకై మన హక్కుల సంరక్షణ కొరకై సంకటితంగా మనమంతా కలిసికట్టుగా ఐక్యమత్యంతో ఉద్యమించాలన్నారు. రాష్ట్రంలోని గిరిజనులకు రాజకీయంగా మన్యం ప్రాంతాలకు పరిమితం చేయటం వలన మైదాన ప్రాంత గిరిజనులకు గత 58 సంవత్సరాలుగా జరగవలసిన అన్యాయం భారీగా జరిగిపోయిందన్నారు. ఇకనైనా మేలుకొని మన హక్కులను కాపాడుకునేందుకు కృషి చేయాలన్నారు. ఏ ప్రభుత్వం వచ్చినా ఎస్టీ జాబితాలోకి ఇతర కులాలను చేర్చే ప్రతిపాదనను తీసుకోరాటం చాలా బాధాకరంగా ఉందన్నారు. అభివ ృద్ధికి నోచుకోక ఇప్పటికీ దిక్కులేని స్థితిలో గిరిజన ప్రజానీకం జీవిస్తున్నారనే విషయాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రహించాలన్నారు. 1962 నుండి 67 వరకు చట్టసభలకు నిర్వహించిన ఎన్నికల్లో జిల్లాలను ఒక యూనిట్గా తీసుకొని రిజర్వేషన్ అందించడం వలన మైదాన ప్రాంతాల్లో అప్పటి ఎన్నికల్లో పాల్గొనే అవకాశం ఉండేది. మైదాన ప్రాంతాల్లో కదిరి, కావలి, మాచర్ల, జగ్గయ్యపేట నాలుగు అసెంబ్లీ స్థానాలకు రిజర్వేషన్ కల్పించి చట్టసభలో ప్రాతినిత్యం వహించారు కానీ 1967లో ప్రభుత్వ పాలన విధానాల్లో జరిగిన మార్పుల వలన జిల్లా యూనిట్ తీసుకోకుండా రాష్ట్ర యూనిట్ గా తీసుకోవడం వలన ఏజెన్సీ ప్రాంతాలకే మాత్రమే గిరిజన రిజర్వేషన్ నియోజకవర్గం పరిమితమయ్యాయి. అలా చేయడంతో గిరిజనులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. 2026 సంవత్సరంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వంలో శాసనసభ స్థానాలు 175 నుంచి 225 పెంపునకు కొత్తగా ఏర్పాటు కానున్న ఆ నియోజకవర్గాలలో రాష్ట్ర జనాభాలో సగ భాగంగా ఉన్న మైదాన ప్రాంత గిరిజనులకు సామాజికంగా, ఆర్థిక, రాజకీయ ఉద్యోగ రంగాలలో ప్రాతినిత్యం లభించేలా మనమందరం పోరాడవలసిన సమయం ఆసన్నమైందన్నారు. జాతి భవిష్యత్తు కోసం, అభ్యున్నతి కోసం, జాతీ వెలుగు కోసం, ఉద్యమ బాట మొదలుపెట్టి ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమాన్ని ప్రతి గిరిజన ప్రాంతాల్లో చేరేలా పోరాడాలన్నారు. అనంతరం రౌండ్ టేబుల్ సమావేశంలో సంఘీభావం తెలిపి ప్రజా చైతన్య యాత్ర వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, జిపిఎస్ యువజన అధ్యక్షుడు హనుమంతు నాయక్, చిత్తూరు జిల్లా అధ్యక్షుడు ఎండి మంజు కుమార్ నాయక్, తిరుపతి జిల్లా అధ్యక్షులు తేజ నాయక్, పి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆగష్టు 1 న మాదిగ మరియు ఎస్సీ ఉప కులాలకు న్యాయం జరిగిన రోజు



ఆదోని పల్లె వెలుగు ఆగస్టు 1 పద్మశ్రీ మందక ృష? మాదిగ ఆదేశాల మేరకు స్థానిక ఆదోని కౌడల్ పేటలో ఎమ్మార్పీఎస్ టౌన్ కన్వీనర్ వి మణికంఠ మాదిగ, కో కన్వీనర్ జి ఎస్ దత్తు మాదిగ,వార్డు నాయకులు సురేంద్ర మాదిగ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగ,ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి బండారి హనుమంతు మాదిగ, పాల్గొని నూతన వార్డు కమిటీ నిర్మాణం మరియు ఎమ్మార్పీఎస్ జెండా దిమ్మకు శంకుస్థాపన చేస్తూ వారు మాట్లాడుతూ మనం 30 ఏళ్ల ఎస్సి వర్గీకరణ పోరాటం కల ఫలితం నేటికి ఏడాది అయింది భారత జాతి యావత్తు ఒకటి అనే సమపాళ్లలో అందరు పంచుకోవాలి. ఆ ప్రకారమే గుండె జబ్బులు పిల్లలు వికలాంగులకు ముసలి, వితంతువులు,ముస్లిం, బ్రాహ్మణులు వైశ్యలు దాదాపు అన్ని వర్గాల వారి బాధలు విని రాజ్యాంగం కల్పించిన హక్కులు సాధించిన మంద కృష? మాదిగ అనే సంతోషం మాదిగలది ఆయన ద ృష్టిలో మనము అందరం కర్త కర్మ క్రియ అనే ధోరణి ఉంది.ఎవరు అజేయులం కాదు అని పదే పదే చెబుతున్నరు మనం అందరు ఒక్కటీగా పనిచేద్దాం నాకు వాడు పడదు తప్పు చేస్తున్నాడు నాకు గిట్టని వారిని పిలిచారు అలాంటివి వదిలేయ్.పద్మశ్రీ మంద కృష? మాదిగ ఆశయలు నెరవేరాలనే దిశ గా పనిచేయడం మన కర్తవ్యం అని అన్నారు, ఈ కార్యక్రమంలో, ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి పి మనోజ్ మాదిగ, భీమప్ప మాదిగ, నియోజకవర్గ కో ఇన్చార్జ్ బండారి గిడ్డయ్య మాదిగ, ఆదోని ఎమ్మార్పీఎస్ పట్టణ ఇంచార్జ్ లు మాదాసు జగన్ మాదిగ,గుమ్మల బాలస్వామి మాదిగ,మరియు కౌడల్పేట్ విది ప్రజలు పాల్గొన్నారు.

# సివిల్ కానిస్టేబుల్ గా ఉద్యోగం సాధించిన యువతి...

**- ఈ కుటుంబంలో నలుగురు ప్రభుత్వ ఉద్యోగంలో ఉండడం విశేషం...**



పల్లె వెలుగు ప్రతినిధి షబ్బీర్ షా / పెద్దకడుబూరు మండలం ఆగస్టు 01 :- మండల కేంద్రమైన పెద్దకడుబూరు గ్రామానికి చెందిన కటిక ఉస్మాన్, దౌలత్ బి ల కుమార్తె కటిక సుభాన్ బి సివిల్ కానిస్టేబుల్ గా ఉద్యోగం సంపాదించింది... కానిస్టేబుల్ ప్రవేశ పరీక్ష రాసి ఫలితాల్లో 121 మార్కులతో సత్తాచాటి ఈ యువతి ఉద్యోగం సాధించింది. కూతురికి 22సంవత్సరాల చిన్న వయసులోనే ఉద్యోగం రావడంతో తల్లిదండ్రులు మరియు కుటుంబ సభ్యులు ఆనందంతో ఉప్పొంగి పోయారు... కష్టపడి చదవి, చదువుకు తగ్గ ఉద్యోగం సాధించుటకు అహర్నిశలు కష్టపడినందుకే తమ కూతురికి ఇంతటి అద ృష్టం వరించ్చిందని తల్లిదండ్రులు చెప్పుకొచ్చారు. ముఖ్యంగా ఈ కుటుంబంలో నలుగురు వ్యక్తులు కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగం సాధించడం ప్రత్యేక విశేషం...

# పెద్దకడుబూరు మండలం నూతన ఎంఇఓ గా ఉస్మాన్ బాషా...



పల్లె వెలుగు ప్రతినిధి షబ్బీర్ షా / పెద్దకడుబూరు మండలం ఆగస్టు 01 :- పెద్దకడుబూరు మండలం నూతన ఎంఇఓ-01 గా ఉస్మాన్ బాషా గురువారం తన భాద్యతలు స్వీకరించారు. రిటైర్డ్ అయినా ఎంఇఓ-01 సువర?ల సునియం స్థానంలో నూతన ఎంఇఓ గా ఉస్మాన్ బాషా మండలానికి రావడం జరిగింది...ఈయన గతంలో పత్తికొండ మండలం ఎంఇఓ గా పనిచేసి అక్కడి నుండి బదిలీ పై ఈ మండలానికి వచ్చారు... అనంతరం ఆయన మాట్లాడుతూ తనపై ఉన్న ఉద్యోగ భాద్యతను సక్రమంగా నిర్వర్తించి, మండలానికి తన వంతు క ృషి చేస్తానన్నారు. విద్యాశాఖ మండల అధికారిగా మండలాన్ని విద్యశాఖ పరంగా ముందుకు సాగిస్తామన్నారు...

# రుద్రవరం మండలంలో పోలీస్ కానిస్టేబుల్ ఫలితాలు: ఇద్దరు యువకులు ఎంపిక





రుద్రవరం. పల్లె వెలుగు : ఇటీవల విడుదలైన పోలీస్ కానిస్టేబుల్ తుది ఫలితాల్లో రుద్రవరం మండలానికి చెందిన ఇద్దరు యువకులు ఎంపికవడంపై మండలంలో ని ఆ గ్రామాల్లోహర్షం వ్యక్తమవుతోంది. రుద్రవరం గ్రామానికి చెందిన మధు, శ్రీరంగాపురం గ్రామానికి చెందిన నవీన్ ఈ పోస్టులకు అర్హత సాధించారు. వీరి విజయంతో గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన మధు, నవీన్‌లు మాట్లాడుతూ తమ విజయం వెనుక తల్లిదండ్రుల ప్రోత్సాహం, గురువుల మార్గదర్శనం, స్నేహితుల సహకారం ఎంతగానో ఉందని చెప్పారు. సమాజ సేవకు అంకితమవుతామని, ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని పేర్కొన్నారు. వీరి విజయం రుద్రవరం మండలానికి గర్వకారణమని, మరిన్ని విజయాలు సాధించాలని గ్రామస్థులు ఆకాంక్షించారు.

# ఏపీ డీఎస్సీ ఫైనల్ కీ విడుదల

–

ఆంధ్రప్రదేశ్ మెగా డీఎస్సీ ఫైనల్ కీ విడుదలైంది. అధికారిక వెబ్‌సైట్‌లో కీ అందుబాటులో ఉంచినట్లు డీఎస్సీ కన్వీనర్ ఎంవీ క ృషా?రెడ్డి వెల్లడించారు. ఈ పరీక్షకు సంబంధించి ప్రాథమిక కీ విడుదల చేసిన అనంతరం అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ ద్వారా అభ్యంతరాలను స్వీకరించారు.

ఈ అభ్యంతరాలను విషయ నిపుణుల బ ృందం క్షుణ?ంగా పరిశీలించి తుది కీ రూపొందించినట్లు డీఎస్సీ కన్వీనర్ తెలిపారు. ఫైనల్ కీపై ఎలాంటి అభ్యంతరాలు స్వీకరించబడవని ఆయన స్పష్టం చేశారు. కీ కోసం అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో తమ వివరాలు నమోదు చేసి లాగిన్ అవ్వాలని సూచించారు.

# పెద్దకడుబూరులో ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పంపిణీ కార్యక్రమం





**- రాష్టంలో 1,9,000 మందికి , మంత్రాలయం నియోజకవర్గంలో 382 మంది లబ్దిదారులకు స్పౌజ్ పెన్షన్ల విడుదల.**

**- మేకడోనా, ముచ్చిగిరి గ్రామస్తులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ...**

**- అర్హులైన లబ్ధిదారులకు ఇంటి వద్దకే వెళ్లి స్థానిక కూటమి నాయకులతో కలిసి పెన్షన్లు పంపిణీ చేసిన టీడీపీ ఇంచార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి.**

పల్లె వెలుగు ప్రతినిధి షబ్బీర్ షా / పెద్దకడుబూరు మండలం ఆగస్టు 01 :- ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వానికి ఎంతో ఆర్థిక భారం ఉన్నప్పటికీ కూడా రాష్ట్ర పేద ప్రజల కోసం నూతన పెన్షన్లు విడుదల చేయడం జరిగిందని, పూర్తి స్థాయిలో పేద ప్రజల మేలుకోరే ప్రభుత్వం ఈ కూటమి ప్రభుత్వమని టిడిపి ఇంచార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి అన్నారు... ఆగస్టు 01తేదీ శుక్రవారం ఇంటింటికి పెన్షన్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రాలయం నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి మరియు రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి నరవ రామకాంత్ రెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు బసలదొడ్డి ఈరన్న, టౌన్ ప్రెసిడెంట్ మల్లికార్జున, సొసైటీ డైరెక్టర్లు మీసేవ ఆంజనేయులు, నరసప్ప, టీడీపీ సీనియర్ నాయకులు హనుమంతు రెడ్డి, విజయకుమార్, ఏసేపు మరియు బీజేపీ నియోజకవర్గం ఇంచార్జి ఎన్.విష?వర్ధన్ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు పురుషోత్తం గౌడ్ మరియు జనసేన మండల అధ్యక్షుడు గణేష్ లు పాల్గొన్నారు... అనంతరం పెన్షన్లు విడుదలయినా నూతన లబ్ధిదారులకు ఇంటింటికి వెళ్లి పెన్షన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పెన్షన్ల పంపిణి అయితేనేమి, పేద ప్రజల సంక్షేమం అయితేనేమి ప్రతి ఒక్క పేదవారి ఇంటి దగ్గరకే అన్ని పథకాలను చేరవేస్తుందని అన్నారు. రాష్ట్ర అభివ ృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ ఎన్.విష?వర్ధన్ రెడ్డి అన్నారు. పింఛన్ పంపిణీ అనేది కేవలం సంక్షేమం మాత్రమే కాదని, ఇది కూటమి ప్రభుత్వానికి పేద బడుగు బలహీన వర్గాల ప్రజల పట్ల ఉన్న బాధ్యత, చిత్తశుద్ధి ఈ కూటమి ప్రభుత్వం పై ఉంటుందని అన్నారు. అలాగే కార్యక్రమంలో బిజెపి మండల నాయకుడు గౌడు, టీడీపీ నాయకులు తలారీ అంజి, మొట్రూ ఈరన్న, మొట్రూ నరసింహులు, మొట్రూ రామాంనేయులు, వెంకటేష్, నరసన్న, రాము మరియు తదితర మండల నాయకులు కార్యకర్తలు, ఐ టీడీపీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు...

**- సీఎం సహాయనిది చెక్కులు పంపిణీ.** లబ్దిదారులైన మేకడోనా గ్రామానికి చెందిన ఇబ్రహీం కు 1,64,323 రూపాయలు మరియు ముచ్చిగిరి గ్రామానికి చెందిన బోయ పెద్ద ఈరన్న కు 82,163 రూపాయలు మండలంలోని కూటమి నాయకులతో కలిసి చెక్కులను టిడిపి ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి పంపిణి చేసారు. పేద ప్రజలకు సిఎం సహాయ నిది ఒక వరం లాంటిదని అని అన్నారు...

# సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పిలుపు పత్రాలు విడుదల...

**- 9,10,11 తేదీలలో కర్నూలు జిల్లాలో సిపిఐ మహాసభ...**

**- ఈ సభకు పెద్ద సంఖ్యలో మండల ప్రజలు తరలి రావాలని సిపిఐ నేతలు పిలుపు...**



పల్లె వెలుగు ప్రతినిధి షబ్బీర్ షా / పెద్దకడుబూరు మండలం ఆగస్టు 01 :- భారత కమ్యూనిస్టు పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో సిపిఐ కార్యాలయం దగ్గర శుక్రవారం గోడపత్రాలను విడుదల చేయడం జరిగింది. అనంతరం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, సిపిఐ మండల కార్యదర్శి వీరేష్ మరియు సిపిఐ సహాయ కార్యదర్శి కుమ్మరి చంద్ర మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 1925 డిసెంబర్ 26న ఆవిరవేంచిందని, పొత్తులలోనే పోరాటాన్ని పునికి ఉంచుకొని అనేక కుట్ర, కేసులను నిర్బంధాలను, నిషేధాలను సైతం అన్నింటిని ఎదుర్కొని స్వాతంత్ర సంగ్రామంలో అగ్ర భాగాన నిలిచింది సిపిఐ పార్టీ అని అన్నారు. స్వతంత్ర్యం అనంతరం రాజభారణాల బ్యాంకుల జాతీయ కర? భూసంస్కరణ చట్టాల అమలు కోసం పోరాడి సాధించిందని గుర్తు చేశారు. కావున కర్నూల్ జిల్లాలో 9,10,11తేదీలలో జరిగే సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని మండల ప్రజలకు పిలుపునిచ్చారు. అలాగే కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలని, అలాగే పెండింగ్లో ఉన్న ఉపాధి కూలీలను వేతనాలు వెంటనే ఇవ్వాలని, అలాగే అన్నదాత సుఖీభవ పతకం ద్వారా రైతులకు ఇవ్వాల్సిన 25 వేల రూపాయలు రైతు ఖాతాలకు జమ చేయాలనీ భారత కమ్యూనిస్టు పార్టీ తరుపున ప్రత్యేకంగా వారు డిమాండ్ చేస్తూ జిల్లా మహాసభలో భలంగా గళం విప్పుతామన్నారు. ఈ కార్యక్రమంలో జయరాం, రంగన్న, లక్ష్మన్న, ఎర్రన్న, మునిస్వామి,సుభాన్, చాంద్బి నరసమ్మ తదితరులు పాల్గొన్నారు...

# భక్తులతో మర్యాదపూర్వకంగా మెలగాలి..





## డిప్యూటీ కమిషనర్ గురు ప్రసాద్..

మహానంది, పల్లె వెలుగు మహానంది పుణ్యక్షేత్రానికి దైవదర్శనార్థం వచ్చే భక్తులతో మర్యాదపూర్వకంగా మెలగాలని జిల్లా దేవదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ గురు ప్రసాద్ పేర్కొన్నారు.శుక్రవారం క్షేత్రంలోని టికెట్ల కౌంటర్లను తనిఖీ చేసి, ఆలయ పరిసరాల్లో శానిటేషన్, క్యూ లైన్లను పరిశీలించారు. అనంతరం ఆలయ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేవదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు మహానంది ఆలయంలోని క్షేత్ర పరిసరాల్లో శానిటేషన్, దర్శనం క్యూలైన్లు,భక్తులతో ప్రవర్తన, క్షేత్ర పరిసరాలు, నిత్యాన్నదాన వసతి, ఆలయ పరిసరాల్లో దుకాణదారులు భక్తులకు అమ్మే వస్తువుల విక్రయాల ధరలు పరిశీలించామన్నారు. క్షేత్ర పవిత్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ పరిశీలనలో భాగంగా సలహాలు సూచనలను ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఎన్. శ్రీనివాసరెడ్డి, ఏఈఓ మధు, సూపరిండెంట్ నీలకంఠం రాజు, టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



# పేదింటి కుటుంబంలో మెరిసిన ఆణిముత్యం.

## పోలీసు ఉద్యోగం సాధించిన పేదింటి కుసుమం సి ఆర్ విజయలక్ష్మి.



ఆదోని పల్లె వెలుగు ఆగస్టు 01 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పోలీస్ రిక్రూట్మెంట్ ఫలితాలలో ఆదోని మండలం డణాపురం గ్రామానికి చెందిన పేదింటి కుసుమ సి ఆర్ జయలక్ష్మి పరీక్ష ఫలితాలలో పోలీస్ కానిస్టేబుల్గా ఎంపికై విజయం సాధించి గ్రామానికి గౌరవం తీసుకొచ్చింది.శుక్రవారం మంగళగిరిలోని పోలీస్ హెడ్క్వార్టర్స్లో రాష్ట్ర హెూంమంత్రి తానేటి వనిత, డీజీపీ హరీష్ గుప్తా విడుదల చేసిన ఫలితాలలో జయలక్ష్మి 130 మార్కులు సాధించి సివిల్ కానిస్టేబుల్ కు ఎంపికైంది గ్రామంలో వారి తల్లిదండ్రులు సాధారణ కూలీ కుటుంబానికి చచెందినవారు.తండ్రి సి.ఆర్. షణ్ముఖ,తల్లి సి.ఆర్. మంగమ్మ. కుటుంబంలో ఇద్దరు కుమారులు, ఇద్దరు కూతుళ్లలో జయలక్ష్మి చిన్నదైనప్పటికీ పట్టుదలతో కష్టపడి చదివి ఈ ఘనత సాధించింది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన జయలక్ష్మి,రాష్ట్ర ప్రభుత్వ నోటిఫికేషన్కు అనుగుణంగా నిర్వహించిన నియామక పరీక్షల్లో మెరిసింది.ఎంపికపై కుటుంబ సభ్యులు, బంధువులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు ముఖ్యంగా ధనాపురం గ్రామ టిడిపి సీనియర్ నాయకులు ఎస్ఎంసి చైర్మన్ సి ఆర్ రాఘవేంద్ర ఆనందం వ్యక్తం చేశారు.కుటుంబ సభ్యులు స్వీట్లు తినిపిస్తూ హర్షం వ్యక్తం చేశారు. విజయం సాధించిన జయలక్ష్మి గ్రామంలోని పలువురు యువతకు ఆమె ఆదర్శంగా నిలిచింది.

# తల్లిపాలు బిడ్డకు అమృతం తో సమానం....డాక్టర్ బాబు



రుద్రవరం. పల్లె వెలుగు : తల్లిపాలు బిడ్డకు అమ ృతంతో సమానము అని నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ బాబు తెలిపారు. శుక్రవారం నరసాపురం అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గర్భవతులను, బాలింతల సమావేశం ఏర్పాటు చేసి జన్మించిన శిశువుకు తల్లిపాలు ఎంత శ్రేష్టమో ఈ కార్యక్రమంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డ ఎదుగుదలకు ఎంతగానో దోహదపడతాయి. రోగ నిరోధక శక్తి పెంపొందించడానికి ఉపయోగపడతాయన్నారు. పుట్టిన గంటలోపు బిడ్డకు ముర్రుపాలు ఎంతగానో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం వలన రొమ్ము క్యాన్సర్ రాదని అన్నారు. అలాగే మరొక గర్భధారణ రాకుండా అరికడుతుందన్నారు. బిడ్డ రెండు సంవత్సరాల వరకు తల్లి పాలు బిడ్డకు పట్టడం వలన మానసిక ఎదుగుదలకు దోహదపడుతుందన్నారు. అలాగే పోషక ఆహార లోపం రాకుండా మరియు ఒబిసిటీ కి తావివ్వక అదేవిధంగా వయసు మీరిన తర్వాత చక్కెర వ్యాధి, క్యాన్సర్ వంటి వ్యాధుల నుండి రక్షణ కలిగిస్తుందన్నారు. ఇందులో భాగంగా వర్షాకాలంలో వచ్చే జ్వరాల గురించి దోమల నివారణ మరియు ఫ్రైడే డ్రై డే గా ప్రతి ఒక్కరూ ఆచరించాలని డాక్టర్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం పి హెచ్ ఈ ఓ నాగ ప్రసాదు, ఎం ఎల్ హెచ్ పి నిరీక్షణ, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ఆధ్వర్యంలో 5వ తేదీన స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని కరెంట్ ఆఫీస్ వద్ద నిరసన ధర్నా




పోరుమామిళ్ల ఆగస్టు 1 పల్లె వెలుగు చంద్రబాబు, లోకేష్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి సిపిఐ డిమాండ్ఈ నెల 5 న విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని కరెంట్ ఆఫీస్ ల వద్ద సిపిఐ ధర్నా విద్యుత్ ఛార్జీల పెంచడం, స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్, సహాయ కార్యదర్శి కేశవులు పట్టణంలోని ప్రతి షాపు యజమానులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న మోసాలను వ్యతిరేకించాలని కరపత్రాలు చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని స్థానిక పోరుమామిళ్ల గ్రామపంచాయతీ నుండి ప్రతి షాపు యజమాని మంగళవారం జరిగే ధర్నాకు సంఘీభావం తెలియజేయాలని అలాగే ఈ నిరసన ధర్నాకు మండలంలోని ప్రతి ఒక్కరూ కూడా హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు అలాగే రాష్ట్రంలో సంవత్సరానికి స్మార్ట్ మీటర్ల వలన వచ్చే ఆదాయం, ఆదాని ఆస్తులు పెంచేందుకు బిజెపి ప్రభుత్వం గతంలో పని చేస్తున్నది గతంలో వైసీపీ పార్టీ,, ప్రస్తుతం పని చేసిన టిడిపి పార్టీ కూడా రెండు పార్టీలు ప్రజలకు తీవ్ర అన్యాయం చేయడంలో ముందు వరుసలో ఉన్నాయని వారన్నారు అలాగే గత ప్రభుత్వం తొమ్మిది సార్లు పెంచడం, ఈ ప్రభుత్వం ఒకేసారి విద్యుత్ స్మార్ట్ మీటర్ల కోసం సర్ఛ్ చార్జీల పేరుతో ప్రజలను నిలువు దోపిడీ ఆపాలని వారు కోరారు స్మార్ట్ మీటర్లు బిగిస్తే పగలగొట్టండి వాటి వల్ల నష్టం జరుగుతుందని ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు చెప్పిన మాటలు నీటి మాటలేనా అని వారన్నారు రాష్ట్ర ప్రజలకు మండల ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేని ప్రమాదకరమైన స్మార్ట్ మీటర్లు రద్దు పరచకపోతే భవిష్యత్తులో పార్టీలకు పుట్ట గతులు ఉండవని వారు అన్నారు ఐదో తేదీ మంగళవారం జరిగే నిరసన ధర్నాకు దళిత సంఘాలు, ప్రజా సంఘాలు, కుల సంఘాలు, కార్మిక సంఘాలు, మండల ప్రజలు ప్రతి ఒక్కరు కూడా పాల్గొని విజయవంతం చేయాలని వారు మండల ప్రజానీకానికి కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ, ఏఐటీయూసీ, ఇన్సాబ్, మహిళా సంఘాలు తదితర రంగాల కార్మికులు పాల్గొన్నారు సనమాల చెన్నయ్య, ఏఐటియుసి మండల కార్యదర్శి సఫా, చాంద్ భాష , విష?, శ్రీనివాసులు, రామసుబ్బయ్య, వెంకటసుబ్బయ్య, వెంగయ్య, విశ్వాసమ్మ, షాహిదా, ఆదెమ్మ, గురమ్మ బాలమ్మ, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు

# శ్రీశైలం మల్లన్న హుండీ దొంగతనాన్ని పాల్పడిన విద్యార్థుల అరెస్టు

## నిందితుడు నుంచి 1,24,200 నగదు,రాయల్ ఎన్ఫీల్డ్ బైక్ స్వాధీనం



పల్లె వెలుగు శ్రీశైలం.... నంద్యాల జిల్లా శ్రీశైలం శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి అమ్మవారి దేవస్థానంలో పరిచారిక చేసిన దొంగతనం జూలై నెల 16వ తేదీ తెల్లవారుజా మున 2 గంటల 20 నిమిషాల సమయంలో స్వామి వారికి గరాలేయం ముందు ఉన్న క్లాత్ హుండీ నుంచి 24 వేలు దొంగతనం చేసి పరారీలో ఉన్న కాంట్రాక్టు పరిచారక సిబ్బంది విద్యాధర్ ను శ్రీశైలం ఒకటో పట్టణ పోలీస్ అధికారులు అరెస్ట్ చేశారు.అనంతరం పోలీసుల విచారణలో ముక్కంటినే మోసం చేసి దోచుకెళ్లిన సొమ్ము విలువను తెలిపాడు అంతేకాకుండా మల్లికార్జున స్వామి వారి హుండీని అవసరానికి డబ్బించే అడ్డాగా మార్చుకున్న ఆ ఘనుడు సుమారు 12సార్లు స్వామివారి హుండీలో దొంగతనం చేసినట్లు పోలీసుల ముందు ఒప్పుకున్నాడు అంతేకాకుండా జల్సాలకు అలవాటు పడిన నిందితుడు స్వామివారి హుండీ నుంచి తీసిన సొమ్ముతో ఒక బుల్లెట్ బైక్, లక్ష రూపాయలు పెట్టి నివాస గ ృహానికి మరమ్మత్తులు తదితర కార్యక్రమాలకు వాడినట్లు పోలీసులు వెల్లడించారు సదరు నిందితుడు రెండు సంవత్సరాల కాల వ్యవధిలో మల్లికార్జున స్వామి వారి హుండీలోని డబ్బు 3,79,200 లను దొంగిలించినట్లు నిందితుడు ఖర్చు చేయగా మిగిలిన 1,24,200 రూపాయలను రికవరీ చేయడంతో పాటు రాయల్ ఎన్ఫీల్డ్ బుల్లెట్ బండిని స్వాధీనం చేసుకొని నిందితుడిని ఆత్మకూరు కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీశైలం ఒకటో పట్టణ సీఐ ప్రసాద్ రావు మరియు సిబ్బంది పాల్గొన్నారు

# అభివృద్ధికి నోచుకోని గూడూరు నగర పంచాయతీ ,(సిపిఎం)

గూడూరు పల్లెవెలుగు ఆగస్టు 1 గూడూరు నగర పంచాయతీని అభివ ృద్ధి అయినా చేయండి లేదా నగర పంచాయతీని రద్దయినా చేయండని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేవీ నారాయణ అన్నారు,గూడూరులో సిపిఎం ప్రాంతీయ కమిటీ సమావేశం రాజశేఖర్ అధ్యక్షతన జరిగింది, ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేవి నారాయణ, మాట్లాడుతూ.గూడూరు మేజర్ పంచాయతీ నుండి నగర పంచాయతీగా ఏర్పడి 14 సంవత్సరాలు అయిందని, నగర పంచాయతీగా అయ్యిందే గాని ప్రజలపై పన్నుల భారాలే తప్ప అభివ ృద్ధికి మాత్రం నోచుకోవడం లేదని, గూడూరును నగర పంచాయతీ చేయడంతో గూడూరు పట్టణానికి ఉపాధి హామీ పథకం రద్దయిందని, గూడూరులో 80 శాతం ప్రజలు వ్యవసాయ పనులపై ఆధారపడి జీవిస్తున్నారని ఉపాధి హామీ పథకం రద్దు కావడంతో వ్యవసాయ పనులు లేని సమయంలో సుదూర ప్రాంతాలకు వలస వెళుతున్నారని, ఉపాధి హామీ పథకం ఉండి ఉంటే గూడూరు పట్టణ ప్రజలు సుదూర ప్రాంతాలకు వలసలు వెళ్లేవారు కాదని, గూడూరులో గత ప్రభుత్వం 54 కోట్ల నిధులతో నాలుగు ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మాణం ప్రారంభించి మధ్యలో నిలిచిపోయాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం పూర్తయిన కూడా ఆ ట్యాంకుల నిర్మాణం గురించి పట్టించుకోవడంలేదని, పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న సామెతగా గూడూరు పట్టణ పరిస్థితి ఉన్నదని,సూపర్ సిక్స్ పథకాలు అమలు చేశామని సుపరిపాలన పేరుతో కూటమి ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటూ ప్రచారం చేస్తుందే తప్ప ఇప్పటిదాకా ఎన్ని సిక్స్ లు కొట్టిందో చెప్పాలని, కూటమి ప్రభుత్వానికి గూడూరు పై చిత్తశుద్ధి ఉంటే గూడూరు పట్టణాన్ని అభివ ృద్ధి చేసి చూపించాలని, లేదా నగర పంచాయతీగా రద్దుచేసి ప్రజలపై పన్నుల భారాలు తగ్గించాలని లేనిపక్షంలో గూడూరు పట్టణంలోని ప్రజలందరినీ ఏకం చేసి నగర పంచాయతీ అభివ ృద్ధి కొరకు పోరాటాలు కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు

ప్రాంతీయ కార్యదర్శి జే మోహన్ మాట్లాడుతూ.గూడూరుపట్టణాన్ని అభివ ృద్ధి చేయడంలో పాలకులు అధికారులు పూర్తిగా విఫలమయ్యారని, పట్టణంలో డ్రైనేజీ సమస్యలు అధికంగా ఉన్నాయని,రోడ్డు విస్తరణ కాకపోవడంతో వాహనాల రద్దీతో నిత్యం ట్రాఫిక్ సమస్య తలెత్తుతుందని, గూడూరు పట్టణంలో అనేక ప్రజా సమస్యలు నెలకొన్నాయని, ప్రజలపై ఇంటి పన్ను కొళాయి, స్థలాల పన్నుల బారాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రజలు పన్నులు కడుతున్న గూడూరు పట్టణం మాత్రం అభివ ృద్ధికి ఆమడ దూరంలో ఉన్నదని ఇప్పటికైనా పాలకులు అధికారులు గూడూరు పట్టణంలో అభివృద్ధి పనులు చేపట్టాలని లేదా నగర పంచాయతీ అభివ ృద్ధిపై పట్టణంలోని ప్రజలను చైతన్యపరచి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు, కార్యక్రమంలో సిపిఎం ప్రాంతీయ కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, కోటయ్య, రవి, బెలగల్ ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు



# అన్నదాత సుఖీభవ

## రాష్ట్ర ప్రభుత్వం 5000-కేంద్ర ప్రభుత్వం 2000 రూపాయల చొప్పున నగదు జమ. నియోజకవర్గంలో 18722 మంది రైతు కుటుంబాలకు 2.32 కోట్ల రూపాయలు లబ్ధిదారుల ఖాతాల్లోకి జమ.

**ఆదోని పల్లె వెలుగు ఆగస్టు1** 2025- 26 సంవత్సరానికి సంబంధించి మొదటి విడతగా ఆగస్టు 2వ తేదీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తూర్పు వీరాయపాలెం గ్రామం, దర్శి మండలం, దర్శి నియోజకవర్గం, ప్రకాశం జిల్లా నుండి రైతుల ఖాతాల్లోకి నిధులను విడుదల చేయడం జరుగును. అన్నదాత సుఖీభవ -పిఎం కిసాన్ విడుదల కార్యక్రమం ఆదోని నియోజకవర్గంలోని నాగనాథన హళ్లి గ్రామములో జరుగును. ఈ పథకం మొదటి విడత కింద నియోజకవర్గంలోని 18722 మంది రైతు కుటుంబాలకు అన్నదాత సుఖీభవ పథకం కింద ఐదు వేల రూపాయలు ,పిఎం కిసాన్ నిధులు 2000 కలుపుకొని 12.32 కోట్ల రూపాయలను లబ్ధిదారుల ఖాతాల్లోకి జమ చేయడం జరుగుతుందని వ్యవసాయ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆదోని శాసనసభ్యులు పార్థసారథి హాజరవుతారని తెలిపారు. ఈ పథకంపై సందేహాలను నివృత్తి చేసుకోవడానికి 155251 టోల్ ఫ్రీ నంబర్ కు సందేహాలను నివృత్తి చేసుకోవాలని వ్యవసాయ అధికారి సురేష్ తెలిపారు.

## కామేశ్వరి అమ్మవారికి గాజుల అలంకారం






**మహానంది, పల్లె వెలుగు** మహానంది పుణ్యక్షేత్రంలో కొలువైన శ్రీ కామేశ్వరి అమ్మవారికి శ్రావణమాస రెండవ శుక్రవారాన్ని పురస్కరించుకొని గాజులతో అలంకారాలు చేశారు. తెల్లవారుజామున అమ్మవారికి పంచామృత అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు వేద పండితులు రవిశంకర అవధాని వేదమంత్రాలతో నిర్వహించారు. అనంతరం అర్చకులు రాజమణిక్య శర్మ ఆధ్వర్యంలో తదితర అర్చక బృందం అమ్మవారిని ప్రత్యేక గాజులతో అలంకరించారు. వేలాది మంది భక్తులు తరలివచ్చి శ్రీ కామేశ్వరి అమ్మవారిని దర్శించుకున్నారు. హైదరాబాద్ వాస్తవ్యులు వారణాసి రామ్మోహన్ రావు,విజయలక్ష్మి దంపతులు, పలువురు దాతల సహకారంతో ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఆలయ ఈవో ఎన్.శ్రీనివాసరెడ్డి తెలిపారు.

## లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ కార్యక్రమం

### కె ,పేట గ్రామ అధ్యక్షులు సామెల్ ఆధ్వర్యంలో పెన్షన్ పంపిణీ



**నందవరం పల్లె వెలుగు ఆగస్టు 1** ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆగస్టు 1 తేదీ కె, పేట గ్రామానికి 7 కొత్త పింఛన్లు మంజూరు అయినవి ఎమ్మిగనూరు నియోజకవర్గంలో నందవరం మండలంలో కె పేట గ్రామంలో కొత్త పింఛన్లు పంపిణీ చేశారు పేట గ్రామ అధ్యక్షులు సామెల్ ఆధ్వరంలో ఏడు కొత్త పెన్షన్లు అందజేశారు బోయ శంకరమ్మ లక్ష్మి ముస్తమ్మ మునెమ్మ రాములమ్మ సరస్వతి బోయ ఈరమ్మ లబ్ధిదారులకు గ్రామ అధ్యక్షులు సామేలు, శాంతప్ప, రాము, ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ సోమశేఖర్ సర్వేలు వీఆర్వోలు మహిళ పోలీస్ తదితరులు పాల్గొన్నారు

## ఏపీఎస్పీ పోలీసు ఉద్యోగం సాధించిన పేదింటి కుసుమం జి.రమేష్ బాబు..



**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పోలీస్ రిక్రూట్మెంట్ ఫలితాలలో గడివేముల మండలం పెసర వాయి గ్రామానికి చెందిన పేదింటి కుసుమం గరటి గళ్ళ వెంకటరమణ, శ్రీదేవి విరి ఏకైక కుమారుడు రమేష్ బాబు( రిజిస్టర్ నెంబర్ .4228084) పరీక్ష ఫలితాలలో ఏపీ ఎస్పీ కానిస్టేబుల్గా ఎంపికై విజయం సాధించి గ్రామానికి గౌరవం దక్కించాడు. శుక్రవారం మంగళగిరిలోని పోలీస్ హెడ్క్వార్టర్స్‌లో రాష్ట్ర హెూంమంత్రి తానేటి వనిత, డీజీపీ హరీష్ గుప్తా విడుదల చేసిన ఫలితాలలో 118 మార్కులు సాధించి ఏపీ ఎస్పీ కానిస్టేబుల్ కు ఎంపికైనాడు గ్రామంలో వారి తల్లిదండ్రులు సాధారణ కూలీ కుటుంబానికి చచెందినవారు. రమేష్ బాబు చిన్న వయసు నుండి పట్టుదలతో కష్టపడి చదివి ఈ ఘనత సాధించాడు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన రాష్ట్ర ప్రభుత్వ నోటిఫికేషన్‌కు అనుగుణంగా నిర్వహించిన నియామక పరీక్షల్లో ఎంపికయ్యాడు .ఎంపికపై కుటుంబ సభ్యులు, బంధువులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు గ్రామంలోని పలువురు యువతకు అ విద్యార్థి ఆదర్శంగా నిలిచాడు

## పోలీస్ కొలువుకు గురు హరినాథ్ ఎంపిక ...



**రుద్రవరం, పల్లె వెలుగు** రుద్రవరం మండలం బి. నాగిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన యంబాడి బాలరాజు వెంకటలక్ష్మమ్మ దంపతుల కుమారుడు గురు హరినాథ్ పోలీస్ కొలువుకు ఎంపికయ్యారు. శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా విడుదలైన కానిస్టేబుల్ పరీక్ష ఫలితాల్లో ఐఆర్ చిత్తూరు రేంజ్ ఏపిఎస్పి కానిస్టేబుల్ గా అర్హత సాధించారు. వీరి తల్లిదండ్రులు వ్యవసాయం కూలీలుగా జీవనం సాగిస్తున్నారన్నారు. హైదరాబాద్ లో సాధన చేసి ఈ ఉద్యోగం సంపాదించగలిగారు. ఎస్ఐ కావాలని తన లక్ష్యమని తెలిపారు. ఉద్యోగం చేస్తూనే ఎస్ఐ కావడానికి ప్రయత్నం చేస్తానన్నాడు. కానిస్టేబుల్ కి ఎంపికైన యంబాడి గురు హరినాథ్ కు తల్లిదండ్రులు, బంధువులు, గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.

## పండగ వాతావరణంలో పింఛన్ల పంపిణీ

### వార్డు మెంబర్ సికందర్, నేత రౌఫ్



**శిరివెళ్ళ : పల్లె వెలుగు** రాష్ట్రంలో గత ప్రభుత్వం దుర్మార్గమైన పాలన కారణంగా అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయని , ఐదేళ్ల పాటు రాష్ట్రంలో ఒక్క అభివృద్ధి కూడా జరగలేదని శిరి వెళ్ళ మేజర్ పంచాయితీలోని 1 వ వార్డు మెంబర్ సికందర్ , స్థానిక నాయకులు రౌఫ్ లు అన్నారు. ఆళ్ళగడ్డ శాసనసభ్యురాలు భూమా అఖిల ప్రియ ఆదేశాల మేరకు శిరివెళ్ళ మేజర్ పంచాయితీ లోని కుమ్మరి పేట , ముబారక్ పేట లలో శుక్రవారం ఎన్టీఆర్ భరోసా ఫించన్ల ను పంపిణీ కార్యక్రమంలో వార్డు మెంబర్ సికందర్, స్థానిక టీడీపీ నేత రౌఫ్ లు సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటి ఇంటికీ వెళ్లి వృద్ధులకు , వితంతువులకు , వికలాంగులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సికందర్ , రౌఫ్ లు మాట్లాడుతూ.... దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. రూ. 35 నుంచి ప్రారంభమైన పింఛను నేడు రూ. 4 వేలు ఇస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదని , ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలు అమలు చేస్తున్నారని వారు తెలిపారు. 64 లక్షల మందికి రూ. 34 వేల కోట్ల రూపాయలను పింఛన్ల కోసం కూటమి ప్రభుత్వం ఖర్చు చేస్తుందని అన్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధిని సమాంతరంగా తీసుకు వెలుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు , సచివాలయ అధికారులు , ప్రజలు పాల్గొన్నారు.

## పారా సైక్లింగ్ లో అంతర్జాతీయ పతకాలు సాధించిన నంద్యాల దివ్యాంగ క్రీడాకారుడు ఆర్షద్

### అభినందించి సత్కరించిన మంత్రి ఫరూక్

### థాయిలాండ్ లో జరిగిన అంతర్జాతీయ పారా సైక్లింగ్ లో 12 స్వర్ణ పతకాలు సాధించిన ఆర్షద్

### ప్రపంచ పారా సైక్లింగ్ ర్యాంకింగ్ లో ప్రథమ స్థానానికి చేరుకున్న అర్షద్.

### చిత్రంలో జిల్లా పారాస్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రవి కృష?, తెలుగుదేశం పార్టీ నంద్యాల అధ్యక్షులు ఖలీల్ తదితరులు.



**నంద్యాల ప్రతినిధి :: ఆగస్టు 01 (పల్లె వెలుగు )** థాయిలాండ్ లో చియాంగ్ మయి నగరంలో జూలై నెలలో యూనియన్ సైక్లింగ్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో థాయిలాండ్ పారా సైక్లింగ్ అసోసియేషన్ నిర్వహణలో జరిగిన రెండవ లానా పారా సైక్లింగ్ కప్ ఛాంపియన్ షిప్ లో ఆదిత్య మెహతా ఫౌండేషన్ తరపున పాల్గొన్న నంద్యాల దివ్యాంగ పారా సైక్లింగ్ క్రీడాకారుడు వివిధ కేటగిరీలలో ట్రాక్ మరియు రోడ్డు సైక్లింగ్ పోటీలలో 12 బంగారు పతకాలు సాధించాడు. అర్షద్ ఈ విజయాలతో ప్రపంచ పారా సైక్లింగ్ ర్యాంకింగ్ లో ప్రథమ స్థానానికి చేరుకున్నాడు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా పారా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రవి కృష? నిర్వహణలో రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ క్యాంప్ ఆఫీసులో జరిగిన అభినందన కార్యక్రమంలో మంత్రి ఫరూక్ అర్షద్ ను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ అర్షద్ చిన్నతనంలో ప్రమాదంలో కాలు కోల్పోయినప్పటికీ క్రీడల పట్ల మక్కువతో వివిధ క్రీడల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించడం నంద్యాలకు, రాష్ట్రానికి గర్వకారణం అన్నారు. అర్షద్ సాధించిన విజయాలు దివ్యాంగులకు స్ఫూర్తిదాయకమన్నారు. చిన్నప్పటి నుండి అర్షద్ ను డాక్టర్ రవి కృష? ప్రోత్సహించాడని అభినందించారు. రాష్ట్ర నూతన క్రీడా విధానంలో అంతర్జాతీయ పతకాలు సాధించిన క్రీడాకారులు, దివ్యాంగ క్రీడాకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించబడ్డాయని, అర్షద్ ను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దగ్గరికి తీసుకువెళ్లి మంచి ఉద్యోగం రావడానికి సహకరిస్తానన్నారు. డాక్టర్ రవి కృష? మాట్లాడుతూ అర్షద్ పారా సైక్లింగ్ లోనే కాకుండా, పర్వతారోహణలో మౌంట్ భగీరథి అధిరోహించాడని, అదేవిధంగా స్విమ్మింగ్, బాడీ బిల్డింగ్, వీల్ చైర్ ఫెన్సింగ్ , ఆర్చరీ వంటి క్రీడలలో కూడా రాష్ట్ర జాతీయ స్థాయిలో పతకాలు సాధించి ఆత్మవిశ్వాసానికి ప్రతీకగా నిలిచాడని అన్నారు. అర్షద్ మాట్లాడుతూ ఈనెల బెల్జియంలో జరగనున్న ప్రపంచ రోడ్డు సైక్లింగ్ ఛాంపియన్ షిప్ లో పాల్గొనడానికి వెళు_న్నానని తెలిపాడు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నంద్యాల అధ్యక్షుడు ఖలీల్ మనియార్, తెలుగుదేశం పార్టీ నాయకుడు జిలాని, అర్షద్ తండ్రి ఇస్మాయిల్ పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కోడుమూరు శాసనసభ్యులు దస్తగిరి



**సి బెళగల్ పల్లె వెలుగు ఆగస్టు 1** పేదలకు ఇచ్చిన మాట ప్రకారం పింఛను సొమ్ము ఒకేసారి పెంచి అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పేర్కొన్నారు శుక్రవారం సి బెళగల్ మండలంలో ని బ్రాహ్మణ దొడ్డి బురాన్ దొడ్డి బెళగల్ ఇనగండ్ల కంబదహాల్ కొండాపురం కొత్తకోట ముడుమల పోలకల్ గ్రామాలవారికి స్పౌస్ పింఛన్లను స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేశారు ఎమ్మెల్యే దస్తగిరి మాట్లాడుతూ ఇంటి వద్దకే ఒకటవ తేదీ తెల్లవారుజామునే అందిస్తూ ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కూటమి నాయకులు పాల్గొన్నారు

## ప్రభుత్వం ఏదైనా, నాయకులు ఏ పార్టీ వారైనా ప్రజా సేవ ఆగకూడదు

### - ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా





**ప్రొద్దుటూరు ఆగస్టు 1 పల్లె వెలుగు** ఈ రోజు పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్దిదారుల ఇళ్ల దగ్గరికి వెళ్ళి పెన్షన్లు అందించారు 13వ వార్డు కౌన్సిలర్ ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇరాఫాన్ బాషా. ఈ సందర్భంగా ఇరాఫాన్ బాషా మాట్లాడుతూ ప్రభుత్వాలు మారచ్చు కానీ నాయకులనే వారు ఏ పార్టీల్లో ఉన్న ప్రజా సేవ చేయాలి. ప్రజా సేవ చేయాలనుకున్నప్పుడు పార్టీలతో అధికారంతో సంభందం లేకుండా ప్రజాక్షేత్రంలో ఉండాలి. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని తెలియచేసారు. పెన్షన్ అర్హత ఉన్న వారి దరఖాస్తులు స్వీకరించి నూతన పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వానికి కోరారు.

## పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే, కమిషనర్



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** నగరంలోని 39వ వార్డు కొండారెడ్డి నగర్ నందు శుక్రవారం ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ నూతనంగా మంజూరైన పింఛన్లను లబ్దిదారులకు నగదును అందజేశారు. కోడుమూరు నియోజకవర్గ పరిధిలో మూడు వార్డుల్లో కొత్తగా 15 పింఛన్లు మంజూరు అయినట్లు ఎమ్మెల్యే, కమిషనర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈ నరేష్, స్పెషల్ ఆఫీసర్ మన్సూర్ బాష, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కొలువుకు దుర్గాప్రసాద్ ఎంపిక



**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలం అబ్బీపురం గ్రామానికి చెందిన చాకలి వెంకటరమణయ్య,రమణమ్మ దంపతుల కుమారుడు చాకలి దుర్గాప్రసాద్ పోలీస్ కొలువుకు ఎంపికయ్యారు. శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా విడుదలైన కానిస్టేబుల్ పరీక్ష ఫలితాల్లో ఉమ్మడి కర్నూలు జిల్లాలో 147 మార్కులు సాధించి కానిస్టేబుల్ కు అర్హత సాధించారు. వీరి తల్లిదండ్రులు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. హైదరాబాద్లో మూడేళ్ల పాటు సాధన చేసి ఈ ఉద్యోగం సంపాదించగలిగారు. దుర్గాప్రసాద్ ఎస్ఐ పరీక్షలు కూడా రాసి ఒక్క మార్కులో తప్పిపోయినాడు. ఎస్ఐ కావాలని తన లక్ష్యమని, ఉద్యోగం చేస్తూనే ఎస్ఐ కావడానికి ప్రయత్నం చేస్తానన్నాడు. కానిస్టేబుల్ కి ఎంపికైన దుర్గాప్రసాద్ ను తల్లిదండ్రులు, బంధువులు, పలువురు అభినందనలు తెలిపారు.

## పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు దేశాయ్ గురురాజ్



**నందవరం పల్లె వెలుగు ఆగస్టు** భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు రామకృష? ఆదేశాలమేరకు నందవరం మండల కేంద్రములో పిన్షన్ లబ్దిదారులకు బిజెపి మండల నాయకులు దేశాయ్ గురురాజ్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా గురురాజ్ దేశాయ్ మాట్లాడుచు ప్రతి నెల 1 వ తేదీ లబ్ధిదారులకు పెన్షన్ పంపిణి చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వనికి దక్కిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు రామన్న గౌడు , వాల్మీకి నాయకులు తోట పాండు, బిజెపి నాయకులు గువ్వల నారాయణ, %ంఎ% కాలనీ నాయకులు కె శివ, ముస్లిం మైనారిటీ నాయకులు సుభాన్ మరియు అబ్దుల్, షబ్బిర్, చాకలి హనుమంతు, చాకలి వీరేశ, తలమారి నాగరాజు, ఆదాము, విక్టర్, సాతర్ల దుబ్బన్న పాల్గొన్నారు.



## రాహుల్ గాంధీ చిన్న పిల్లవాడేమీ కాదు: కిరణ్ రిజిజు ఫైర్

భారత ఆర్థిక వ్యవస్థపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన 'డెడ్ ఎకానమీ' (నిర్జీవ ఆర్థిక వ్యవస్థ) వ్యాఖ్యలను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సమర్థించడం రాజకీయ దుమారానికి దారితీసింది. ఈ వ్యాఖ్యలపై అధికార బీజేపీ తీవ్రస్థాయిలో విరుచుకుపడుతుండగా, మరోవైపు సొంత పార్టీ సీనియర్ నేతల నుంచే భిన్నాభిప్రాయాలు వ్యక్తమవడం కాంగ్రెస్ పార్టీని ఇరకాటంలో పడేసింది. ఈ పరిణామం జాతీయ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ వివాదంపై కాంగ్రెస్ సీనియర్ నేతలు శశి థరూర్, రాజీవ్ శుక్లా స్పందిస్తూ.. రాహుల్ గాంధీ అభిప్రాయంతో తాము ఏకీభవించడం లేదని స్పష్టం చేశారు. భారత ఆర్థిక వ్యవస్థ బలహీనంగా లేదని, ట్రంప్ చేసిన వ్యాఖ్యలు వాస్తవదూరమని వారు పేర్కొన్నారు. సొంత పార్టీ నేతలే రాహుల్ వైఖరిని బహిరంగంగా తప్పుపట్టడం ఈ వివాదానికి కొత్త కోణాన్ని ఇచ్చింది. ఈ అవకాశాన్ని బీజేపీ బలంగా వాడుకుంటోంది. కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, రాహుల్ గాంధీపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "రాహుల్ గాంధీ చిన్నపిల్లవాడేమీ కాదు. ప్రతిపక్ష నేతగా దేశ గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ఆయనపై ఉంది. కానీ ఆయన దేశానికి వ్యతిరేకంగా ప్రమాదకరమైన ఆట ఆడుతున్నారు" అని రిజిజు విమర్శించారు. రాహుల్ చేస్తున్న వ్యాఖ్యలను ఆయన పార్టీలోని సీనియర్లే వ్యతిరేకిస్తున్నారని గుర్తుచేశారు.

మరోవైపు, బీజేపీ ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాలవీయ మరింత ఘాటుగా స్పందించారు. "దేశ ఆర్థిక వ్యవస్థ చచ్చిపోలేదు, రాహుల్ గాంధీ విశ్వసనీయత మాత్రమే చచ్చిపోయింది" అంటూ ఎద్దేవా చేశారు. రాహుల్ వ్యాఖ్యలు నిరాధారమైనవని ఆయన కొట్టిపారేశారు.

# ఎమ్మార్పిఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**పల్లెవెలుగు / జహీరాబాద్** మైకేల్ మాదిగ ఝరాసంగం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో రాయికోటి నర్సింములు విహెచ్పిఎస్ జిల్లా నాయకులు సమన్వయంతో ఝరాసంగం మండలం కేంద్రంగా ఏర్పాటు చేసిన ఆత్మ గౌరవ పతాక ఆవిరావే వేడుకలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన అబ్రహం మాదిగ ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు, ఉల్లాస మాదిగ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ లు మాట్లాడుతూ సామాజిక న్యాయం పునాదిగా ముప్పై ఏళ్ల పాటు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటం చేసి విజయం సాధించి మాదిగ జాతి ఆత్మ గౌరవ ప్రతీకగా భారతీయ సమాజంలో పద్మశ్రీ మందక ృష? మాదిగ గారు నిలిచిపోయారని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆంధ్ర రాయలసీమ ప్రాంతాల్లో సైతం ఉద్యమం నడిపిన చరిత్ర ఎమ్మార్పీఎస్ కు మాత్రమే దక్కిందని అన్నారు. ప్రమోషన్లలో రిజర్వేషన్లు సాధించిన ఘనత ఒక్క ఎమ్మార్పీఎస్ దేనని అన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం పరిరక్షణ ఉద్యమం చేసి చట్టాన్ని కాపాడిందన్నారు. ఎమ్మార్పీఎస్ నడిపిన గుండె జబ్బు పిల్లల ఉద్యమం చేసి దేశవ్యాప్త ఆరోగ్యశ్రీ పథకం రావడానికి సూర్తి నిచ్చిందని అన్నారు. వ ృద్ధులు వికలాంగులు వితంతువులు పెన్షన్లు పెరగడానికి ఎమ్మార్పీఎస్ చేసిన ఉద్యమ ఫలితం అన్నారు. ఆకలి కేకల ఉద్యమ యాత్రతో రేషన్ బియ్యం పెంపు జరిగిందన్నారు. అమరవీరుల తల్లుల కడుపుకోత ఉద్యమంతో అమరుల కుటుంబాలకు న్యాయం జరిగేలా చేసిందని అన్నారు. ఇలాంటి ఎన్నో సామాజిక ఉద్యమాలు నిరంతరం చేసి సమాజంలోని అన్ని వర్గాలకు అండగా ఎమ్మార్పీఎస్ నిలిచిందని అన్నారు. వెంకటేశం బిఆర్ఎస్ పార్టీ ఝరాసంగం మండల అధ్యక్షులు, రబ్బానీ యంఐయం ఝరాసంగం మండల అధ్యక్షులు, నరసింహ గౌడ్ కేతకి సంగమేశ్వర ఆలయ కమిటీ మాజీ చైర్మన్, ఎజాజ్ బాబా టిఆర్ఎస్ పార్టీ ఝరాసంగం పట్టణ అధ్యక్షులు, శివరాజ్ బహుజన సంఘర్షణ సమితి అధ్యక్షులను సన్మానీచడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు... జైరాజ్ మాదిగ జిల్లా ఉపాధ్యక్షులు,నిర్మల్,ధనరాజ్,హానోక్ తరుణ్, నాగేష్, ప్రశాంత్, రాజు,దినాకర్,ప్రశాంత్, నరేష్, ఇమ్మానుయేల్, అభిషేక్, బన్నీ, డాన్నీ, శ్రీను, రమేష్,నర్సి%శీ%ములు,శ్రీకాంత్,ప్రవీణ్, చిరంజీవి, బాలరాజ్, రహీం, అరుణ్,భాను మాదిగలు పాల్గొన్నారు

## నాన్న లేడని బాధపడలో... ఉద్యోగం వచ్చిందని సంతోష పడాలో...

### సివిల్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన యువకుడు ...

### - 15రోజుల క్రితం యువకుడి తండ్రి అనారోగ్యంతో మృతి...

### - తండ్రి వున్నింటే బాగుండు - గ్రామస్తుల నోటి మాట...



**పల్లె వెలుగు ప్రతినిధి షబ్బీర్ షా / పెద్దకడుబూరు మండలం ఆగస్టు 01 :-** మంత్రాలయం నియోజకవర్గం మండల కేంద్రమైన పెద్దకడుబూరు గ్రామానికి చెందిన లేట్ కురువ మంచాల పక్కిరప్ప కుమారుడు మంచాల రామాంజినేయులు సివిల్ కానిస్టేబుల్ గా ఉద్యోగం సంపాదించాడు... కానిస్టేబుల్ ప్రవేశ పరీక్ష రాసి నేడు వెలువడిన ఫలితాల్లో 138 మార్కులతో సత్తాచాటి ఈ యువకుడు ఉద్యోగం సాధించాడు. ఈ యువకుడికి పోలీస్ ఉద్యోగం వచ్చిందని కొందరు వ్యక్తులు సంతోష పడుతుంటే, ఉద్యోగం వచ్చింది నాన్న అని కొడుకు తండ్రితో చెప్పడం వినకుండానే తండ్రి చనిపోయాడే అని మరికొందరు బాధ పడ్డారు... కష్టపడి చదవి, చదువుకు తగ్గ ఉద్యోగం సాధించుటకు అహర్నిశలు కష్టపడినందుకే ఈ యువకుడు మంచాల రామాంజినేయులు కి ఇంతటి అద ృష్టం వరించ్చిందని పలువురు గ్రామస్తులు చెప్పుకొచ్చారు. ముఖ్యంగా ఈ యువకుని కుటుంబంలోని అందరు కూడా వ్యవసాయం పై ఆధారపడి జీవిస్తున్నారు. కొన్ని నెలలుగా పేరాలసిస్ తో అనారోగ్యం బారిన పడిన ఈ యువకుడి తండ్రి 15 రోజుల క్రితమే మరణించడం జరిగింది. రెక్కలు ముక్కలయ్యేలా కష్టపడి కుమారున్నీ చదివించి, చివరికి అదే కుమారునికి ఉద్యోగం వచ్చింది అన్న మాటను కూడా వినకుండా తండ్రి మరణించడం పై కుటుంబ సభ్యులను మరియు గ్రామ ప్రజలను కలిచివేసింది... నాన్న లేడని బాధపడలో..... ఉద్యోగం వచ్చిందని సంతోష పడాలో....అంటూ గ్రామ ప్రజలలో చిన్న ఆవేదన వ్యక్తం... ఏదేమైనప్పటికి చదువులో కష్టపడి నాన్న మాటను, కోరికను నేరవేర్చి ఉద్యోగం సంపాదించినా ఈ యువకునికి గ్రామ ప్రజలందరూ ప్రశంశించారు...

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి



### కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి



**పల్లె వెలుగు దినపత్రిక** వర్షకాలం ద ృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రజలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను మేడ్చల్ జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మున్సిపల్, రెవెన్యూ, వైద్య, విద్యాశాఖ, ఇతర జిల్లా అధికారులతో ప్రభుత్వ భూములు పరిరక్షణ, వర్షాకాలంలో వ్యాప్తిచెందే వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్ రెడ్డిలతో కలిసి ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో అద్దె భవనాలలో నిర్వహిస్తున్న ఆరోగ్య కేంద్రాలు, విద్యాసంస్థలు, అంగన్వాడీ కేంద్రాలకు శాశ్వత భవనాలు నిర్మించేందుకు, తమ పరిధిలో ఖాళీగా వున్న ప్రభుత్వ భూములను గుర్తించి నివేధికలను సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. 15వ ఆర్థిక కమీషన్ ద్వారా కేటాయింబడిన నిధులను వినియోగించుకొని జిల్లాలో ఆరోగ్య కేంద్రాలను నిర్మాణాలు చేపట్టాలన్నారు. వర్షాకాలాన్ని ద ృష్టిలో పెట్టుకుని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మురుగునీరు నిల్వకుండా, దోమల నివారణ నిమిత్తం, ఎప్పటి కప్పుడు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉండేందుకు పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించాలని, డెంగ్యూ, మలేరియా జ్వరాలు ప్రబలకుండా క్రమంతప్పకుండా ఫీవర్ సర్వేలు నిర్వహిస్తూ, ర్యాపిడ్ కిట్ల ద్వారా పరీక్షలు నిర్వహించాలని సంబంధిత అధికారులకు స్పష్టం చేశారు. జిల్లాలో నూతనంగా నడుపబడుతున్న పాఠశాలల్లో అన్ని మౌళిక సదుపాయాలు సత్వరమే కల్పించేదుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. రైతులకు సబ్సిడీ పై అందిస్తున్న ఎరువులను పక్కదారి పట్టకుండా, కొరత లేకుండా అందించడానికి మండలస్థాయిలో అధికారులు ఫెర్టిలైజర్స్ షాపులను ప్రతి వారము తనిఖీలు చేయాలని, ఎరువుల నిల్వలు, స్టాక్ రిజిష్టర్ ను పరిశీలించాలని తెలిపారు. నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్స్ పథకం కింద అర్హులై ఉండి, 60 సంవత్సరాల లోపు మ ృతి చెందిన ప్రతి ఒక్కరికి రూ. 20 వేల ఆర్థిక సహాయం అందించాలని ఆదేశించారు. వనమహోత్సవం ద్వారా జిల్లాలో మొక్కలను నాటే నిర్ధేశించిన లక్ష్యాన్ని నిర్ధేశించిన సమయంలో పూర్తి చేయాలని, అందుకు తగిన విధరంగా ప్రణాళికలు సిద్దం చేయాలని కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని, పెండింగ్ ఉన్న ధరఖాస్తును క్షేత్రస్ధాయిలో త్వరితగతిని పరిశీలించి. నిర్ధేశించిన వ్యవధిలో పూర్తి చేయాలన్నారు. రెవెన్యూ సదస్సులలో భూ- భారతి ద్వారా స్వీకరించిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. స్లమ్స్ ఏరియాలను గుర్తించి అక్కడ చిన్న చిన్న ఇళ్లలో ఉండే వారికి ప్రభుత్వ జి ప్లస్ 3,4 అంతస్తులలో పక్కా ఇళ్లు నిర్మించేందుకు తగిన స్ధలాలను గుర్తించి నివేదికలను సమర్పించాలని సంబంధిత అదికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ ఓ హరిప్రియ, ఆర్డిఓలు ఉపేందర్ రెడ్డి, శ్యామ్ప్రకాష్, తహాశీల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరలు పాల్గొన్నారు.

# నేటి మొక్కలే రేపటి వృక్షాలు.

### శ్రీ జి టి ఆర్ ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాటిన మొక్కలు.

### కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు.



**శిరివెళ్ళ:- పల్లె వెలుగు** మండల పరిధిలోని శ్రీ జి టి ఆర్ ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ప్రిన్సిపల్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో సుమారుగా 50 మొక్కలు నాటారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ నేటి మొక్కలే రేపటి వ ృక్షాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు మరియు అధ్యాపక అధ్యాపకేత సిబ్బంది, లెక్చరర్స్ అంజయ్య చౌదరి బాలచంద్రుడు గోవిందస్వామి నాయక్ బాలరాజు చంద్రశేఖర్ రెడ్డి, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సీఐ ని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**ఆగస్టు 1 పల్లె వెలుగు దినపత్రిక** కీసర నూతన సీఐ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఆంజనేయులు ను మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఇక్కడ పని చేసిన సీఐ శ్రీనివాస్ బదిలీ పై వెళ్లగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐ ఆంజనేయులును కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోళ్ల క ృష? యాదవ్, నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్ రెడ్డి .ప్రవీణ్ కుమార్ సీఐ ని శాలువాతో సత్కరించి, పుష్పగుఛరే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సీఐ ని కలిసిన. ఎమ్మార్పీఎస్ మండల.పార్టీ నాయకులు..



**పల్లె వెలుగు దినపత్రిక** కీసర మండల్ కీసర పోలీస్ స్టేషన్ %జ.×%.అర్వపల్లి ఆంజనేయులు గారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన కీసర మండల నాయకులు. %జ.×% గారిని కలిసిన వారిలో కీసర మండల మాజీ %వీ్రా% శ్రీమతి. సుజాత రామారాం, కీసర మండల అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు కీసర మండల %వీ్రా% మాజీ అధ్యక్షులు శ్రీ. బక్కని కుమార్ (%జీఖ%) . కీసర మండల అంబేద్కర్ సంఘం మాజీ ఉపాధ్యక్షులు, %వీ్రా% అధికార ప్రతినిధి శ్రీ. గంగి ఆంజనేయులు. మేడ్చల్ నియోజక వర్గం జర్నలిస్ట్ యూనియన్ ప్రధాన కార్యదర్శి, సూర్య రిపోర్టర్ శ్రీ. కర్రె గణేష్ మరియు కీసర మండల %వీ్రా% అధికార ప్రతినిధి శ్రీ తాళ్ళ కిరణ్ మరియు కీసర మండల అంబేద్కర్ సంఘం సంయుక్త కార్యదర్శి శ్రీ. గంగి సుధాకర్. చిర్యాల్ గ్రామ %వీ్రా% అధ్యక్షులు శ్రీ. బండారి నర్సింగరావు , గరుగుల శివ కుమార్, కరుణాకర్, వంశీ తదితరులు పాల్గొన్నారు

## భారత్ లో ఒక చిన్న వ్యాపారి కూడా ట్రంప్ కు ఆర్థిక పాఠాలు నేర్పించగలడు: దేవెగౌడ

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలపై మాజీ ప్రధాని, జేడీ(ఎస్) నేత హెచ్డీ దేవెగౌడ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. భారత ఆర్థిక వ్యవస్థపై ట్రంప్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించిన ఆయన, ఈ విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం అనుసరించిన వైఖరిని మనసూర్తిగా అభినందించారు. ట్రంప్ బెదిరింపులకు మోదీ సర్కార్ లొంగకుండా దేశ ప్రయోజనాలను కాపాడిందని ప్రశంసించారు. దేవెగౌడ రాజకీయ విభేదాలను పక్కనపెట్టి, జాతీయ ప్రయోజనాల విషయంలో ప్రభుత్వానికి మద్దతుగా నిలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో దేవెగౌడ తన అభిప్రాయాలను వెల్లడించారు. "భారత ఆర్థిక వ్యవస్థ నిర్వీర్యమైపోయిందంటూ డొనాల్డ్ ట్రంప్ చేసిన ఆధారరహిత, దురుసు వ్యాఖ్యలు నన్ను ఆశ్చర్యపరిచాయి.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగంగా పూర్తయ్యేల చర్యలు తీసుకోవాలి :జిల్లా కలెక్టర్







### గణపురం మండలంలో విస్తృత పర్యటన

**భూపాలపల్లి ఆగస్టు 01 పల్లె వెలుగు ప్రతినిధి:** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు శరవేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.శుక్రవారం గణపురం మండలంలో ఎస్సి కాలనీ,బుర్రకాయలగూడెంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతిని ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు.అనంతరం ప్రాథమిక సహకార సంఘం ఎరువుల దుకాణం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశువుల ఆరోగ్య కేంద్రాలను, తహసీల్దార్ కార్యాలయంలో భూ భారతి దరఖాస్తులు, స్టోర్ రూము తనిఖీ చేశారు.ఈ సందరరేగా కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులతో ముకాముఖి మాట్లాడారు. నిర్మాణ పనులలో జాప్యం జరుగకుండా నాణ్యత పాటిస్తూ వేగంగా పనులు పూర్తి చేయాలని సూచించారు.లబ్ధిదారులకు నిర్మాణ పద్ధతులపై అవగాహన కల్పించి, అవసరమైన మౌలిక సదుపాయాలు సమకూర్చే దిశగా సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలన్నారు.ప్రతి ఇంటి నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులు వీలైనంత తొందరగా గ ృహ ప్రవేశం చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అధికారులు, క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేస్తూ సత్వరం పనులు పూర్తి అయ్యేలా పని చేస్తేనే లక్ష్యాన్ని సాధించగలమన్నారు. గణపురం మండలంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రగతిని గ ృహ నిర్మాణ శాఖ పిడిని అడిగి తెలుసుకున్నారు.ఇసుక ఎక్కడి నుండి తెస్తున్నారని అడిగి తెలుసుకుని ఇసుక ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కాల్వపల్లి నుండి ఇసుక తెస్తున్నట్లు పిడి తెలిపారు.అనంతరం ప్రాథమిక పశు వైద్య కేంద్రాన్ని తనిఖీ చేశారు.పశువుల చికిత్స కు వచ్చిన రైతులతో వైద్యసేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మందులు స్టాకు ఉంచాలని, పశువులు వ్యాధులకు గురికాకుండా టీకాలు వేయాలని సూచించారు.పశు సంపదను కాపాడుకోవాలని తెలిపారు.అవసరమైన మందుల కొరకు ప్రతిపాదనలు ఇవ్వాలని పశు సంవర్ధక శాఖ డిడిని సూచించారు.ఈ సందరరేగా గొర్రెల వైద్య సేవలకు వచ్చిన రైతు జిల్లా కాలెక్టర్ కు గొర్రె పిల్లను బహుకరించారు.వ్యాధులతో బాధ పడే ప్రజలు వైద్యుల సలహాలు, సూచనలతో మేరకు క్రమం తప్పక మందులు వాడాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.శుక్రవారం గణపురం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందరరేగా వైద్య సేవలకు వచ్చిన ప్రజలతో సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందరరేగా మీ పేరేంటి అని గట్టయ్యను అడిగి తెలుసుకుని ఏమి సమస్య ఉంది, వైద్యులు మంచిగా చూశారా లేదా మందులు ఇచ్చారా అని అడిగి తెలుసుకున్నారు.అనంతరం లక్ష్మీ అనే మహిళతో మాట్లాడారు. ఈ సందరరేగా లక్ష్మీ మాట్లాడుతూ తేలు కుట్టినందున వైద్య సేవలకు వచ్చానని తెలుపగా మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.ఆసుపత్రికి వచ్చే ప్రజలకు హెల్త్ ప్రొఫైల్ తయారు చేయాలని సూచించారు. ఓపి రిజిస్టర్, స్టోర్ రూము ను పరిశీలించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని స్పష్టం చేశారు.

ప్రాథమిక సహకార సంఘం ఎరువుల విక్రయ కేంద్రాన్ని తనిఖీ చేసి ఎరువుల నిల్వలు పరిశీలినజిల్లాలో ఎరువుల కొరత లేదని, రైతులు అవసరం మేర తీసుకోవాలని సూచించారు. ధరల పట్టిక, స్టాకు రిజిస్టర్ పరిశీలించారు.ఈ రోజు ఇప్పటి వరకు ఎంత మంది రైతులు యూరియా తీసుకున్నారని వివరాలు అడుగగా 13 మంది రైతులకు 30 బస్తాలు యూరియా ఇచ్చామని తెలిపారు.ఎరువులు,విత్తన దుకాణాలను నిత్యం పర్యవేక్షణ చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు.

**తహసీల్దార్ కార్యాలయంలో భూ భారతి దరఖాస్తులు, స్టోర్ రూములను పరిశీలిన** ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు భూ భారతి దరఖాస్తులు.పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ను ఆదేశించారు. నోటీసు లు జారీ, విచారణ ప్రక్రియ, దరఖాస్తులు తిరస్కరణ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. తిరస్కరించిన దరఖాస్తు దారులకు కారణాలు తెలియచేయాలని తెలిపారు.తహసీల్దార్ కార్యాలయ సందర్శనలో కార్యాలయానికి వచ్చిన వయోవ ృద్ధునితో ఏ సమస్య కొరకు వచ్చారని అడిగి తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, గ ృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, జిల్లా వ్యవసాయ అధికారి బాబూరావు, తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపిడిఓ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.





# చెట్లతోనే మానవాళి మనుగడ







**వీచే గాలి స్వచ్ఛంగా ఉంటే ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరంగా ఉంటారు.**

**ములుగు జిల్లాను అడవి జిల్లాగా తీర్చిదిద్దుదాం.**

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క**

**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 1 (పల్లె వెలుగు న్యూస్):** నేటి బాలలే రేపటి భావితరాల పౌరుల తరహాలోనే ఈనాటి మొక్కలే రేపటి భారీ వృక్షాలుగా తయారవుతాయని, ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం ములుగు మండలం ఇంచర్ల గ్రామంలో ని ఏకో పార్కులో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, ఆర్ పి ఎఫ్ 39 బెటాలియన్ కమాండెంట్ ప్రశాంత్ కుమార్, టి జి ఎస్ పి 5 వ బెటాలియన్ కమాండెంట్ సుబ్రమణ్యం, డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలిసి వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ 25 వేల మొక్కలు నాటాలని లక్ష్యంతో సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం ఆశించదగ్గ విషయమని అన్నారు. ములుగు జిల్లా పర్యటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతుందని పర్యటక ప్రాంతం తో పాటు దట్టమైన అడవులు ఉండటం పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని అన్నారు. ఈకో ప్రాంతంలో వాచ్ టవర్,వాక్ ఫాల్స్ ఏర్పాటు చేయడం చెప్పుకోదగ్గ విషయమని, అడవులను రక్షిస్తూనే పచ్చదనాన్ని కాపాడుకోవాలని సూచించారు. స్వచ్ఛమైన గాలి ద్వారా వారి ఆయుష్ పెరుగుతుందని, అడువులను కాపాడే విషయం లో తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ములుగు జిల్లాను అడవి జిల్లాగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు కృషి చేస్తూ పర్యావరణాన్ని కాపాడుకోవాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మా చిన్నతనంలో వన మహోత్సవం గురించి పుస్తకాలలో ప్రత్యేకంగా చదువుకున్నామని కానీ నేడు ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న వనమోత్సవం కార్యక్రమంలో భాగస్వాములు అవడం చాలా సంతోషంగా ఉందని కలెక్టర్ తెలిపారు. ములుగు జిల్లా ఎక్కువ అటవీ విస్తీర?ం కలిగి ఉందని, జిల్లాలో వనదేవతలు కొలువై ఉన్నారని పేర్కొన్నారు. జిల్లా లో అన్ని వసతులతో కూడిన అదుతేమైన పార్కు ఏర్పాటుకు అటవీ శాఖ అధికారులు కృషి చేశారన్నారు. ముఖ్యంగా విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే సామాజిక విలువలు, అడవుల వల్ల కలిగే లాభాలు, ఉపయోగాలు గురించి తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఏపీఓ వసంతరావు, ఏ పి డి వెంకటనారాయణ, ఎఫ్ ఆర్ ఓ లు, ఎఫ్ డి ఓ లు, రేంజర్లు, ప్రజా ప్రతినిధులు, తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు మరియు సంబంధిత అధికారులు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సిటీ స్కాన్ పరికరం

### యంత్రం ఏర్పాటు పనులను వేగవంతం చేయాలి :జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి ఆగస్టు 01 పల్లె వెలుగు ప్రతినిధి:** సిటీ స్కాన్ యంత్రం ఏర్పాటు పనులను వేగవంతం చేయండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.జిల్లా కేంద్రంలోని ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిలో సిటీ స్కాన్ పరికరం ఏర్పాటుకు చేపట్టిన పనులను శుక్రవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు సమయానుకూలంగా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సిటీ స్కాన్ పరికరం ఏర్పాటును త్వరితగతిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు పనుల్లో ఆలస్యం లేకుండా, సంబంధిత ఇంజినీరింగ్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సిటీ స్కాన్ యంత్రం ఏర్పాటుతో ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆసుపత్రి పర్యవేక్షకులు డా నవీన్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రెవెన్యూ,అటవీ భూ సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలి :జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి ఆగస్ట్ 01 పల్లె వెలుగు ప్రతినిధి:** రెవెన్యూ,అటవీ భూ సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో కాటారం, మల్హర్,మహా ముత్తారాం,మహాదేవపూర్ మండలాలలో నెలకొన్న

రెవెన్యూ, అటవీ శాఖల భూ సమస్యలపై రెవెన్యూ, అటవీశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు.జిల్లాలో అటవీ, రెవెన్యూ భూముల సమస్యల పరిష్కారానికి సంయుక్త సర్వే నిర్వహించి హద్దులు కేటాయించాలని తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..రెవెన్యూ, అటవీ శాఖల మధ్య సమన్వయం వల్ల భూముల వివాదాలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యను పరిష్కరించేందుకు ఇరువురు శాఖల అధికారులు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.ప్రతి మండలానికి చెందిన వివాదాస్పద భూముల వివరాలను సమగ్రంగా విశ్లేషించి, తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అవసరమైతే స్థలాన్ని సందర్శించి భౌగోళిక పరంగా పరిశీలించాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్,ఎఫ్డిఓ సందీప్ రెడ్డి, ఆయా మండలాల తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జి.ఎస్.ఆర్ పై అనవసర రాద్ధాంతం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు



**భూపాలపల్లి ఆగస్ట 01 పల్లె వెలుగు ప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అంబాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూరాకుల ఓదెలు లలిత అనే రైతుకు ఉండబడిన భూమిలో బర్ల షెడ్డు వేసుకోవడం జరిగింది.రోడ్డుపై వేసిన బర్ల రేకుల షెడ్డును తొలగించాలని సీసీ రోడ్డు నిర్మాణం కోసం వారికి నోటీసులు ఇచ్చిన మున్సిపల్ అధికారులు కానీ నెల రోజులైనా స్పందించని రైతులు మునిసిపల్ అధికారులు బర్ల షెడ్డును కూల్చారు.కానీ దానికి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కు ఎలాంటి సంబంధం లేదు. వారు ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో తమకు ఉండబడిన బర్లను తోలి నిరసన వ్యక్త చేయడం ఏమైన చర్య ఈ కుట్ర వెనుక బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఉన్నాడని మాకు అనుమానం వ్యక్తం చేస్తున్నాం.మా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే జి.ఎస్.ఆర్ చేసే అభివృద్ధిని చూసి ఓర్వలేక ఎమ్మెల్యే పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు.ఇలాంటి చిల్లర రాజకీయాలు చేస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఊరుకునే ప్రసక్తే లేదు మీరు స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవడానికి ఇలాంటి పనులను ప్రోత్సహిస్తూ వెనక ఉండి నడిపిస్తున్నారు.అని మాజీ ఎమ్మెల్యే గండ్రను విమర్శించారు.

## లక్నవరంలో పంట కాలువలకు నీటిని విడుదల చేసిన సీతక్క

**- లక్నవరం చెరువు కింద ఉన్న ప్రతి ఒక్క ఎకరాకు సాగునీరు అందిస్తాం**

**- త్వరలో రామప్ప చెరువు నుండి కెనాయిల్ ద్వారా లక్నవరం చెరువును పూర్తిగా నింపుతాం**



**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 1 (పల్లె వెలుగు న్యూస్)::** గోవిందరావుపేట లక్నవరం వద్ద పంట కాలువలకు రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క నేడు శుక్రవారం రోజున నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గత కొంతకాలంగా రైతులకు నాట్లు వేసుకోవడానికి నీటి కొరత ఉందని తెలుసుకొని, ఇటీవల లక్నవరం సరస్సు తూముల మరమ్మతు పనుల అనంతరం నీటిని విడుదల చేశామన్నారు. ప్రస్తుతం లక్నవరం సరస్సు 28 ఫీట్ల నీటి మట్టం కలిగి ఉందని, మొత్తం 33 ఫీట్లు సామర్థ్యాన్ని సరస్సు కలిగి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు రైతుకు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు



## నూతన సిఐ ని కలిసిన బిజెపి పార్టీ మండల నాయకులు..



**కీసర ఆగస్టు 1 పల్లె వెలుగు దినపత్రిక** కీసర. మండల బిజెపి పార్టీ అధ్యక్షులు కోల బాలరాజ్ యాదవ్ గారి ఆధ్వర్యంలో కీసర మండల పోలీస్ స్టేషన్ నూతనంగా బదిలీపై వచ్చిన సిఐ ఎ.ఆంజనేయులు గారిని మర్యాదపూర్వకంగా కలిశారు శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సింగిరెడ్డి వెంకటరెడ్డి, రాగుల అశోక్ ముదిరాజ్, బోడ శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శిలు నల్ల వెంకటరెడ్డి, అబ్ర బోయిన నాగరాజ్, ముదిరాజ్ అన్నోజిగూడ మల్లారెడ్డి, అబ్రబోయిన జగన్ ము దిరాజ్ గోసుల శ్రీనివాస్, కోల మల్లేష్ యాదవ్, దొంకెని రమేష్ గౌడ్, పండుగ మురళి,ముదిరాజ్ దుర్గం వేణు యాదవ్, రవీందర్ యాదవ్, లక్ష్మణ్, కోల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## రామాలయం అభివృద్ధికి నగదు అందజేత

### అంగరంగ వైభవంగా శ్రావణ మాస ఉత్సవం లో ప్రత్యేక పూజలు



**భూపాలపల్లి ఆగస్టు 01 పల్లె వెలుగు ప్రతినిధి:** గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతా రామచంద్రస్వామి ఆలయంలో శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆలయ అర్చకులు ముసునూరి నరేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు అదేవిధంగా గణపురం మండల కేంద్రానికి చెందిన సిరంగి ధనుజ పటేల్ వెంకటేశ్వర పటేల్ దంపతులు శుక్రవారం శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అదేవిధంగా పూజ అనంతరం ఆలయ అభివృద్ధిలో పాల్గొంటానని చెప్పి అభివృద్ధి కొరకు రూ”10. 116 లను ఆలయ అధ్యక్షుడు తాళ్లపల్లి గోవర్ధన గౌడ్ కి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండారు శంకర్,మూలా శ్రీనివాస్ గౌడ్,బటిక స్వామి,మాదాసు అర్జున్,బూర రాజగోపాల్,దైవాల భద్రయ్య,మాదాసు మొగిలి,ఉయ్యాల బిక్షపతి,పాండవుల భద్రయ్య భక్తులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

**భూపాలపల్లి ఆగస్ట్ 01 పల్లె వెలుగు ప్రతినిధి:** జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.మధుసూదన్ గత నెల రోజుల క్రితం హఠాత్తుగా అనారోగ్యానికి గురయ్యారు. ఆయన ప్రస్తుతం హైదరాబాద్‌లో వైద్య సేవలు పొందుతున్నారు.శుక్రవారం గణపురం తహసీల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ తనిఖీ చేస్తున్న సందర్భంగా డా.మధుసూదన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ మధుసూదన్ ఆరోగ్య పరిస్థితి, వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు.అసలు ఏమైంది, అంత సీరియస్ అయింది, ఇపుడు చాలా నీరసంగా ఉన్నారు, ప్రస్తుతం ఆరోగ్యం ఎలా ఉంది అంటూ త్వరగా కోలుకోవాలని “టేక్ కేర్ ఆఫ్ యువర్ హెల్త్” అంటూ పరామర్శించారు.డాక్టర్ మధుసూదన్ పూర్తిగా కోలుకుని సంపూర? ఆరోగ్యంతో తిరిగి విధుల్లో చేరాలని జిల్లా కలెక్టర్ సూచించారు.



## జిహెచ్ఎంసి అలౌట్ వర్షాకాలంలో మాన్సూన్ ఎమర్జెన్సీ టీంలో అందుబాటులో ఉండాలి

### బి జె ఎం సి కమిషనర్ బి. శరత్ చంద్ర

**రాజేంద్రనగర్ ప్రతినిధి, ఆగస్టు ( పల్లె వెలుగు )** వర్షాకాలంలో 24 గంటల పాటు ప్రజలకు సేవలందించేందుకు మాన్సూన్ ఎమర్జెన్సీ టీమ్ లు సిద్ధంగా ఉండాలని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి. శరత్ చంద్ర మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు.బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ కార్యాలయ కౌన్సిల్ హాల్ యందు బి. శరత్ చంద్ర, కమిషనర్ అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ డి. చంద్రశేఖర్ రెడ్డి, డీప్యూటీ ఈఈ. యాదయ్య,హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై అండ్ సేవరేజ్ బోర్డ్ మణికొండ డివిజన్ డిప్యూటీ జనరల్ మేనేజర్ పి.మహేశ్వర్ రావు లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. 100 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా జరిగిన ఈ సమీక్ష సమావేశంలో శరత్ చంద్ర మాట్లాడుతూ......ఇందిరమ్మ ఇండ్లు రీవెరైఫికేషన్, నూతన రేషన్ కార్డుల ఎంక్వరీ, చెయుత పెన్షన్ ఫేస్ రికగ్నైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. వార్డులలో పారిశుద్ధ్య పనులు నిర్వాహణ, ట్రేడ్ లైసెన్స్, జనన మరియు మరణ ద్రువీకరణ పాత్రల జారీ, భవన నిర్మాణ అనుమతులపైన దృష్టి సారించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు విడుదల, వివిద లక్ష్యాల సాదన, భువన్ జీయో ట్యాగ్గింగ్, ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్స్, ఆన్-అస్సెస్డ్ మరియు అండర్ అస్సెస్డ్ పన్ను విధింపు, ఇంజినీరింగ్ విభాగంలో వివిధ వార్డులలో అభివృద్ధి పనుల పురోగతి, నూతన పనులు చేపట్టుట, వీధి దీపాల నిర్వాహణ, నూతన లైట్లు ఏర్పాటు మరియు రిపైర్స్, వన మహోత్సవం నందు టార్గెట్ ప్రకారము మొక్కలు నాటుట మరియు సంరక్షణ పై దృష్టి సారించాలని సంబంధిత అధికారులకు సమీక్ష సమావేశంలో శరత్ చంద్ర తెలియజేశారు.కార్యక్రమంలో ఎఈఈ వి. రాజ్ కుమార్, మేనేజర్ టి. పర్వతాలు, ఆర్ఓ కె.శివకుమార్, వివిధ సెక్షన్ల అధికారులు, సూపర్ వైజర్ అధికారులు, సెక్షన్ అసిస్టెంట్లు, వార్డ్ అధికారులు,డీఈఓలు, బీసీ లు, డబ్ల్యూ ఐ లు, ఆర్ పిలు మరియు శానిటరీ జవాన్లు పాల్గొన్నారు.



# పండగ వాతావరణంలో పింఛన్ల పంపిణీ

## వార్డు మెంబర్ సికందర్, నేత రౌఫ్

**శిరివెళ్ళ : పల్లె వెలుగు** రాష్ట్రంలో గత ప్రభుత్వం దుర్మార్గమైన పాలన కారణంగా అన్ని వ్యవస్థలు నీర్వీర్యం అయ్యాయని , ఐదేళ్ల పాటు రాష్ట్రంలో ఒక్క అభివృద్ధి కూడా జరగలేదని శిరివెళ్ళ మేజర్ పంచాయితీలోని 1 వ వార్డు మెంబర్ సికందర్ , స్థానిక నాయకులు రౌఫ్ లు అన్నారు. ఆళ్ళగడ్డ శాసనసభ్యురాలు భూమా అఖిల ప్రియ ఆదేశాల మేరకు శిరివెళ్ళ మేజర్ పంచాయితీ లోని కుమ్మరి పేట , ముబారక్ పేట లలో శుక్రవారం ఎన్టీఆర్ భరోసా ఫింఛన్ల ను పంపిణీ కార్యక్రమంలో వార్డు మెంబర్ సికందర్, స్థానిక టీడీపీ నేత రౌఫ్ లు సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటి ఇంటికీ వెళ్లి వృద్ధులకు , వితంతువులకు , వికలాంగులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ ను పంపిణీ చేశారు. ఈ సందరరేగా సికందర్ , రౌఫ్ లు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు.బి రూ. 35 నుంచి ప్రారంభమైన పింఛను నేడు రూ 4 వేలు ఇస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదని , ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలు అమలుచేస్తున్నారని వారు తెలిపారు.64 లక్షల మందికి రూ. 34 వేల కోట్ల రూపాయలను పింఛన్ల కోసం కూటమి ప్రభుత్వం ఖర్చు చేస్తుం దని అన్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధిని సమాంతరంగా తీసు కు వెలుతు న్నామని అన్నారు. ఈ కార్యక్ర మంలో స్థానిక కూటమినాయకులు , సచివాలయ అధికారులు ,ప్రజలు పాల్గొన్నారు.



# బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం విజయవంతం చేయండి



**అమరాపురం పల్లె వెలుగు ఆగస్టు 01:** మండల పరిధిలోని ఈ నెల 3న ఆదివారం ఉదయం 11 గంటలకు వి అగ్రహారం మరియు హలుకూరు గ్రామం నందు మధ్యాహ్నం మూడు గంటలకు హలుకూరు స్థానిక వీరాంజనేయ స్వామి దేవస్థానం ఆవరణం నందు బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైకాపా సీనియర్ నాయకుడు రాష్ట్ర బీసీ విభాగం ఉపాధ్యక్షుడు హలుకూరు కాంతరాజు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా వైకాపా అధ్యక్షురాలు మాజీమంత్రి ఉషశ్రీ చరణ్, నియోజకవర్గ వైకాపా సమానాయకర్త ఎస్సిఎల్ ఈరల కప్ప, రాష్ట్ర నాయకులు వజ్ర భాస్కర్ రెడ్డి, గంగుల సుధీర్ రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాగేష్ హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. వి అగ్రహారం మరియు హలుకూరు గ్రామపంచాయతీ వైకాపా ముఖ్య నాయకులు అందరూ హాజరై కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ప్రధాన మంత్రి స్వాస్థ సురక్షణ యోజన పథకం కింద 75 ప్రాజెక్టులకు ఆమోదం.

## కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలతో పెరిగిన ఎంబిబిఎస్ సీట్లు. ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చిన కేంద్ర మంత్రి.

**దిల్లీ/ఏలూరు,చీఫ్ బ్యూరో ఆగస్టు 01పల్లె వెలుగు** వైద్య విద్య మరియు వైద్య కళాశాలల విస్తరణపై ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి స్మాత్ అనుప్రియా పటేల్ శుక్రవారం లిఖిత పూర్వకంగా సమాధానమిచ్చారు. గత ఐదేళ్లలో దేశవ్యాప్తంగా, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల వారీగా మరియు స్ట్రీమ్ వారీగా వైద్య విద్యకు అందుబాటులో ఉన్న సీట్ల సంఖ్య పెరిగిందని, 2020-21లో 83,275గా ఉన్న ఎంబిబిఎస్ సీట్లు 2024-25 నాటికి 39 శాతం పెరిగి 1,15,900కు చేరాయని కేంద్ర మంత్రి వెల్లడించారు. జాతీయ వైద్య కమిషన్ ఇచ్చిన సమాచారం ప్రకారం ఎయిమ్స్, జెఐపీఎంఈఆర్ మినహాయించి గత నాలుగు విద్యా సంవత్సరాలలో యూజీ సీట్లు 2021-22లో 2,012, 2022-23లో 4,146, 2023-24లో 2,959, 2024-25లో 2,849 సీట్లు ఖాళీగా ఉన్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. దేశవ్యాప్తంగా వైద్య కళాశాలల మౌలిక సదుపాయాలపై ప్రభుత్వం "కనీస ప్రమాణాల అవసరాల నిబంధనలు-2023" పేరిట మార్గదర్శకాలను రూపొందించిందని కేంద్ర మంత్రి బదులిచ్చారు. 50 మంది విద్యార్థుల కోసం కనీసం 220 ఫంక్షనల్ పడకలతో ఆసుపత్రి అవసరమని, బోధన, పరిశోధన, శిక్షణ కోసం ప్రత్యేక విభాగాల ఏర్పాటు తప్పనిసరిగా ఉండాలని, పూర్తి సమయం బోధనా సిబ్బంది అందుబాటులో ఉండాలని, ప్రైవేట్ ప్రాక్టీస్ నిషేధించినట్లు, ప్రతి స్పెషాలిటీకి రోజువారీ కనీసం 8 మంది రోగులతో ఔట్ పేషెంట్ హాజరు తప్పనిసరి అని, గ్రామీణ, పట్టణ శిక్షణ కేంద్రాలలో ప్రాక్టికల్ క్లినికల్ శిక్షణ తప్పనిసరి చేస్తూ మార్గదర్శకాల్లో పొందుపరిచినట్లు కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. కేంద్ర ప్రాయోజిత పథకం కింద 157 కొత్త వైద్య కళాశాలలు ఆమోదించబడ్డాయి, వాటిలో 131 ఇప్పటికే ప్రారంభమయ్యాయని, ప్రస్తుత ప్రభుత్వ వైద్య కళాశాలల అప్‌గ్రేడ్‌కు కేంద్ర బడ్జెట్ మద్దతుతో ప్రత్యేక పథకాలు అమలు చేస్తున్నామని, పీ.ఎం.ఎస్ఎ.స్.వై కింద 75 సూపర్ స్పెషాలిటీ ప్రాజెక్టులు ఆమోదించగా వాటిలో అందులో 71 పూర్తయ్యాయని, కొత్తగా ఏర్పాటు చేస్తున్న 22 ఎయిమ్స్‌లలో 19లో యూజీ కోర్సులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని, ఇవి కేంద్ర ప్రభుత్వం వైద్య విద్యా రంగాన్ని మరింత విస్తృతం చేయడానికి తీసుకుంటున్న కీలక చర్యలుగా కేంద్ర మంత్రి వివరించారు.

# అభాగ్యులకు అభయహస్తం పెన్షన్ ల పండుగ వాతావరణం

**శిరివెళ్ల ఆగష్టు 1(పల్లె వెలుగు)** జీవిత చరమాంకంలో అవ్వ తాతాలకు అభాగ్యులకు ఒంటరి మహిళలకు ధివ్యాంగులకు ఒకటవ తేది వచ్చింది అంటే వారి పండుగ వాతావరణం ఉంటుందని యూనిట్ ఇన్చార్జ్ ఉల్లి వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు.చంద్రన్న పెన్షన్ కానుక అభాగ్యుల జీవితాలకు ఆసరాగా భరోసగా ఉన్నదని అన్నారు. శిరివెళ్ల గ్రామంలో 97, 98 బూతులలో భూమా అఖిలప్రియ గారి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మరియు 98వ బూతు కన్వీనర్ సి. మద్దిలేటి యు.వి. సుబ్బయ్యపింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్రాష్ట్ర మైనారిటీ వైస్ ప్రెసిడెంట్ గా షేక్ కతీబ్ అబ్దుల్ మజీద్ ఆరిఫ్



**ఆళ్లగడ్డ ప్రతినిధిఆగస్టు 1 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ సమన్వయ కర్త బరగోడ్ల హుస్సేన్ బాష అధ్యక్షన నంద్యాల పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు,ఏఐసీసీ మెంబర్, కర్నూల్ జిల్లా ఇంచార్జ్ జెంగిటి లక్ష్మినరసింహ యాదవ్ చేతుల మీదగా రాష్ట్ర మైనారిటీ వైస్ ప్రసిడెంట్ గా షేక్ ఖతీబ్ అబ్దుల్ మజీద్ ఆరిఫ్ కు నియామక పత్రం అందజేత. ఈ సందరరేగా షేక్ ఖతీఫ్ అబ్దుల్ మజీద్ ఆరిఫ్ మాట్లాడుతూ రాష్ట్ర మైనారిటీ వైస్ ప్రసిడెంట్ పదవికి ఎంతో కృషి చేసిన నంద్యాల పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు లక్ష్మినరసింహ యాదవ్ కి పూలమాల, షాలువా తో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు .అలాగే ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైస్ షర్మిలా రెడ్డి కి అలాగే రాష్ట్ర మైనారిటీ చైర్మన్ శాలి దాదాగాంధీ కి మరియు పీసీసీ మెంబర్స్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తూ 2029 లో దేశం లో మరియు రాష్టం కాంగ్రెస్ పార్టీ రావడం రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమన్నారు.అలాగే కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధి ఉంటే రాష్ట్ర ప్రజలకు సూపర్ 6 హామీలను అమలు చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర మైనారిటీ సెక్రటరీ శంసుల్ హాక్ నంద్యాల పార్లమెంట్ జిల్లా ఉపాధ్యక్షులు మహబూబ్ బాషా, నంద్యాల పార్లమెంట్ జిల్లా అధికార ప్రతినిధి వై.సంజీవ కుమార్, చాగలమర్రి మండల అధ్యక్షులు గౌస్, కాంగ్రెస్ మహిళా నాయకురాలు రజియ, జిలాన్ భాషా, ఎస్.కె రజాక్, శాషావలి, ఎస్ ఎం షరీఫ్, రంసుద్దీన్, జాకీర్, నిజాం తదితర నాయకులు పాల్గొన్నారు.

# 25 కోట్లతో అహోబిలం అభివృద్ధి సీఎం చంద్రబాబు నాయుడు



**జమ్మలమడుగు చీఫ్ బ్యూరో ఆగస్టు 1పల్లె వెలుగు** 25 కోట్ల రూపాయలతో అహోబిలం డెవలప్మెంట్ కోసం స్వదేశీ దర్శన్ స్కీం కింద గండికోటలో సీఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా శిలాఫలకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. అహోబిల క్షేత్రాన్ని స్వదేశీ దర్శన్ స్కీం కింద శిలా పలకాని ప్రారంభించినట్లు సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమ అఖిలప్రియ తో పాటు మంత్రులు ఎమ్మెల్యేలు అధికారులు పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డ హక్కు.. సూపర్వైజర్ సుశీల



**చాగలమర్రి ప్రతినిధిఆగస్టు 1 పల్లె వెలుగు** తల్లిపాలు బిడ్డ హక్కు, బిడ్డ జీవితానికి కవచం లాంటిదని ఆళ్లగడ్డ ప్రాజెక్ట్ ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీల అన్నారు. శుక్రవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందరరేగా సూపర్వైజర్ సుశీల మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఆగస్టు 1 నుంచి 7 వరకు జరుగుతాయన్నారు. ఈ సందరరేగా తల్లులకు అవగాహన కలిగించడం జరిగింది. పిల్లలు ఆరోగ్యంగా బలంగా ఉండాలంటే తల్లిపాలు శ్రేష్టమన్నారు. పాలు ఇవ్వడం ద్వారా బిడ్డకు, తల్లికి కూడా శారీరకంగా మానసికంగా రక్షణ దొరుకుతుందన్నారు. తల్లిపాలకు మద్దతుగా స్థిరమైన వ్యవస్థను ఏర్పాటు చేసి తల్లిపాల సంస్కృతి ప్రోత్సహించాలన్నారు. పోతా పాలు వలన బిడ్డ సంపూర? ఆరోగ్యంగా ఎదగలేరన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు చంద్రకళ, హసీనా, వహీదా, మై మూన్, రహమత్, వివిధ వార్డుల అంగన్వాడి టీచర్లు , వార్డులోని పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# అహోబిలంలో ఘనంగా నరసింహా స్వామి ప్రత్యేక పూజలు





**ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 1 పల్లె వెలుగు**ప్రముఖ పుణ్యక్షేత్రమైన దిగువ అహోబిలంలో శుక్రవారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం సందరరేగా వేదపండితులు శ్రీ లక్ష్మీనరసింహస్వామి, శ్రీ అమృతవల్లి అమ్మవార్లకు విశేష పూజలు నిర్వహించారు. ఉత్సవ మూర్తులు ప్రహ్లాద వరద స్వామి, శ్రీదేవి భూదేవి అమ్మవార్లకు విశేష తిరుమంజనం అభిషేకం నిర్వహించారు. అనంతరం దేవస్థానం ప్రధానార్చకులు కీడాంబి వేణుగోపాల్ స్వామి ఆధ్వర్యంలో సుదర్శన హెూమం, పూరా?హుతి కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.



# ప్రభుత్వ భూములను ఎక్కడ రాజీ పడకుండా సర్వే నిర్వహించాలి ఇన్చార్జి జిల్లా కలెక్టర్టీ రాహుల్ కుమార్ రెడ్డి

**భీమవరం:చీఫ్ బ్యూరో ఆగస్టు 01 పల్లె వెలుగు**ప్రభుత్వ భూములకు సంబంధించి ఒక్క సెంటు కూడా తగ్గకుండా సర్వే నిర్వహించాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో ఇన్చార్జి జిల్లా కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ భూములు రీ సర్వే సంబంధించి రెవిన్యూ, సర్వే, పంచాయితీ, ఆర్ అండ్ బి,ఇరిగేషన్,దేవస్థానం, విద్యుత్ శాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 293 గ్రామాలకు సంబంధించి 194 గ్రామాలు రీ సర్వే పనులను ఆగస్టు నెలాఖరు నాటికి పూర్తి చేయడం జరుగుతుందన్నారు. మిగిలిన 72 గ్రామాలలో మొత్తం రీ సర్వే కాకుండా, ప్రభుత్వ భూములను సర్వే చేసి నిర్ధారణ చేయాలన్నారు. ప్రభుత్వ భూములలో ఆర్ అండ్ బి, పంచాయితీ, ఇరిగేషన్, దేవస్థానం, వక్ోబోర్డ్, అసైన్మెంట్ భూములకు సంబంధించి సరిహద్దులు నిర్ధారణ చేయాలన్నారు. ప్రభుత్వ భూములకు సంబంధించి ఒక్క సెంటు కూడా తగ్గకుండా సంబంధిత శాఖల అధికారులందరూ సమన్వయంతో పనిచేసి సర్వే నిర్వహించాలని ఆదేశించారు. 72 గ్రామాలకు మొత్తం విస్తీరణ 2,లక్షల 89 వేలఎకరాలకు గాను ఇందులో ప్రభుత్వ భూములకు సంబంధించి 24 వేల 474 వందల ఎకరాలు ఉన్నాయని అన్నారు. ఈ భూములు అన్నిటికీ సంబంధించి నవంబరు నెలాఖరు నాటికి సర్వే పూర్తి చేయాలని ఇన్చార్జ్ జిల్లా కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా సర్వే అధికారి కె .జాషువా, జిల్లా పంచాయతీ అధికారి ఎం రామ్ నాద్ రెడ్డి, జిల్లా విద్యుత్ శాఖ అధికారి రఘునాథ బాబు, సిపిఓ కంటిపూడి శ్రీనివాసరావు,డ్రైన్స్ అండ్ ఇరిగేషన్ ఇ ఇ సి హెచ్ సత్యనారాయణ, ఆర్ అండ్ బి ఇ ఇ శ్రీనివాస్, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు.



# 'ఆపరేషన్ సిందూర్' తర్వాత పాక్ కొత్త వ్యూహం... నిఘా వర్గాల సంచలన నివేదిక!

జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాద కార్యకలాపాలను పునరుద్ధరించేందుకు పాకిస్థాన్ మరోసారి భారీ కుట్రకు తెరలేపింది. భారత బలగాల దాడుల్లో దెబ్బతిన్న ఉగ్రవాద శిబిరాలను తిరిగి నిర్మిస్తోందని, ఇందుకోసం పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)ను వేదికగా చేసుకుందని భారత ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబీ) సంచలన నివేదిక వెల్లడించింది. పీవోకేలో దాదాపు 15 కొత్త ఉగ్ర శిబిరాలు, చొరబాట్లకు ఉపయోగించే ల్యాంచ్ ప్యాడ్‌లను నిర్మిస్తున్నట్టు స్పష్టం చేసింది. గత ఏప్రిల్‌లో పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' పాకిస్థాన్‌లోని ఉగ్రవాద నెట్‌వర్క్‌ను తీవ్రంగా దెబ్బతీసింది. ఈ ఆపరేషన్‌లో భాగంగా బహవల్‌పూర్‌లోని జైషే మహ్మద్ ప్రధాన కార్యాలయం, మురిద్కేలోని లష్కరే తోయిబా శిక్షణా కేంద్రం వంటి కీలక స్థావరాలను భారత బలగాలు ధ్వంసం చేశాయి. ఈ నష్టం నుంచి తేరుకునేందుకు పాక్ ఆర్మీ, నిఘా సంస్థ ఐఎస్ఐ ఇప్పుడు కొత్త వ్యూహంతో ముందుకు సాగుతున్నాయని ఐబీ నివేదిక పేర్కొంది. ఈసారి ఉగ్ర శిబిరాలను పాత ప్రదేశాల్లో కాకుండా పాకిస్థాన్ సైనిక స్థావరాలకు సమీపంలో నిర్మిస్తున్నారు. భారత బలగాలు సులభంగా దాడి చేయలేని ప్రాంతాలను ఎంచుకుంటున్నారని నిఘా వర్గాలు తెలిపాయి. అంతేకాకుండా, భారత నిఘా ఏజెన్సీల రాడార్లకు చిక్కకుండా ఉండేందుకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడుతున్నారు. శిబిరాల్లో ఉగ్రవాదుల సంఖ్యను కూడా పరిమితం చేస్తున్నారు. ప్రతి క్యాంపు లేదా ల్యాంచ్ ప్యాడ్‌లో 20 నుంచి 25 మందికి మించి ఉగ్రవాదులు ఉండకుండా జాగ్రత్త పడుతున్నారు. ఈ కుట్రలో భాగంగా లష్కరే తోయిబా, జైషే మహ్మద్, హిజ్బుల్ ముజాహిదీన్ వంటి ఉగ్ర సంస్థలన్నీ కలిసికట్టుగా పనిచేస్తున్నాయని, పాక్ అధికారులు వీటికి పూర్తి సహకారం అందిస్తున్నారని తెలిసింది. పాకిస్థాన్‌లో కొత్తగా ఉగ్రవాదుల రిక్రూట్‌మెంట్‌ను భారీగా చేపట్టినప్పటికీ, జమ్మూకశ్మీర్‌లో స్థానికులను నియమించుకోవడం మాత్రం వారికి కష్టంగా మారింది. భారత ఏజెన్సీలు అప్రమత్తంగా ఉండటంతో స్థానిక నియామకాలు పూర్తిగా నిలిచిపోయాయి. 'ఆపరేషన్ సిందూర్' ఇంకా కొనసాగుతోందని, పాకిస్థాన్ ఎలాంటి దుస్సాహసానికి పాల్పడినా తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ప్రధాని నరేంద్ర మోదీ గతంలోనే హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పీవోకేలో పెరుగుతున్న ఉగ్ర కదలికలపై భారత భద్రతా దళాలు పూర్తి అప్రమత్తతతో ఉన్నాయి.




printed and published
by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162